సోమవారం
6.10.2025
సంపుటి : 22
సంచిక : 16
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-

Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## ముగిసిన దసరా సెలవులు.. కిటకిటలాడుతున్న రైళ్లు



**విశాఖపట్నం,** దసరా సెలవులు ముగియడంతో సికింద్రాబాద్ వెళ్లే రైళ్లు అన్నీ రద్దీగా మారాయి. విశాఖ నుంచి సికింద్రాబాద్‌కు ప్రత్యేక రైళ్లు లేకపోవడంతో ఉన్న రైళ్లకు విపరీతంగా రద్దీ పెరిగింది. జనరల్ బోగీల్లో అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొంది. విశాఖ నుంచి సికింద్రాబాద్ వెళ్లాల్సిన గోదావరి, విశాఖ రైళ్లు కిక్కిరిసి పోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## తిరుమల తరహాలో
# శ్రీశైలం అభివృద్ధి

**శ్రీశైలం భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థానం అభివృద్ధిపై దేవాదాయ, అటవీశాఖల అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. జ్యోతిర్లింగం, శక్తిపీఠం కలిగిన దివ్యక్షేత్రంగా వెలుగొందుతోన్న ఆలయ సమగ్రాభివృద్ధిపై చర్చించారు.ఏటా లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నందున వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే ప్రణాళికలపై సమీక్షించారు. తిరుమల తరహాలోనే శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేలా కార్యాచరణకు ముఖ్యమంత్రి ఆదేశించారు.**



**అమరావతి,** ఆధ్యాత్మికంగా,పర్యాటక ప్రాంతంగా, పర్యావరణ పరంగా శ్రీశైలం ప్రాంతాన్ని అభివృద్ధి చేసేలాప్రణాళికలు రూపొందించాలని అధికారులకు స్పష్టంచేశారు. దేవాలయ అభివృద్ధికోసం 2 వేల హెక్టార్ల భూమిని దేవాదాయశాఖకు కేటాయించేలా కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. శ్రీశైల క్షేత్రానికి జాతీయ రహదారులను అనుసంధానించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. శ్రీశైలంలోని పులుల అభయారణ్యం అభివృద్ధికి సూచనలు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తున్న సందర్భంగా సౌకర్యాలు విస్తరించాలని సూచించారు. శబరిమల సహా ఇతర దేవాలయాల్లో సౌకర్యాలను పరిశీలించి శ్రీశైలాన్ని అభివృద్ధి చేద్దామని పేర్కొన్నారు.

### కురుపాం, అనంతపురం ఘటనలపై నివేదిక కోరిన సీఎం చంద్రబాబు



**అమరావతి,**కురుపాం, అనంతపురంఘటనలపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు.మంత్రి సంధ్యారాణి, అధికారులతో ఆయన మాట్లాడారు. కురుపాం బాలికల గురుకులంలోవిద్యార్థులకు అస్వస్థతపై మంత్రితో మాట్లాడివివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనపై అధికారులు తీసుకున్న చర్యల గురించి ఆరా తీశారు.సీఎం ఆదేశాలతో మంత్రి సంధ్యారాణి

## రైతుకూ అన్యాయం
# జరగనివ్వం
### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**పలాస,** శ్రీకాకుళం జిల్లా పలాసలోనిర్మించ తలపెట్టిన ఎయిర్‌పోర్ట్ వల్ల ఏ ఒక్కరైతుకూ అన్యాయం జరగదని పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. పరిసర గ్రామాల రైతులతో ఆదివారం పలాస రైల్వేగ్రౌండ్స్‌లో ఈమేరకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు.. ప్రతీ గ్రామంలో సభలు పెట్టి, అందరి ఆమోదంతోనే పనులు మొదలు పెడతామని చెప్పారు. తొలుత విమానాశ్రయ నిర్మాణ ప్రాంతవాసులతో మాట్లాడి.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మందస మండలం బిడిమి, మెట్టూరు, చీపురుపల్లి, భేతాళపురం, లక్ష్మీపురం తదితర గ్రామాల ప్రజలు తమ వాదనలను వినిపించారు. సదస్సుకు హాజరైన వారంతా ముక్తకంఠంతో సమ్మతి తెలిపారు. తమ భూములకు ➤ 2వ పేజీలో..

# తీవ్రమైన ఫ్రస్ట్రేషన్లో జగన్
### సర్వేపల్లి ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**అమరావతి,** ప్రజలు అధికారం అప్పగిస్తే కల్తీ మద్యంతో హెూల్ సేల్ వ్యాపారం చేసిన పెద్దమనిషి వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు సర్వేపల్లి ఎమ్మెల్యే, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. ప్రమాదకర మద్యంతో అమాయకుల ప్రాణాలు తీసిన వారిని పదవులిచ్చి ప్రోత్సహించిన చరిత్ర ఆయనదని జగన్ ను విమర్శించారు. వారి అక్రమాలను కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని సోమిరెడ్డి తేల్చిచెప్పారు. సమర్థంగా పని చేసి మద్యం డంప్ ను పట్టుకున్న వారిని అభినందించాల్సిదిపోయి.. విమర్శలా? అంటూ పులివెందుల ఎమ్మెల్యే జగన్‌ను ప్రశ్నించారు సోమిరెడ్డి. 'మద్యం గురించి జగన్ రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. ➤ 2వ పేజీలో..

# ఏపీ ప్రజలకు అలర్ట్!
### రాబోయే 3 గంటల్లో పలుచోట్ల పిడుగులు పడే అవకాశం



**అమరావతి, (నినాదం):**ఏపీలోని పలు జిల్లాల్లో రానున్న మూడు గంటల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించింది. విజయనగరం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి, కోనసీమ, గుంటూరు, పల్నాడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన అధికారులు.. ఆయా జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ➤ 2వ పేజీలో..

## హెచ్చరికలు బేఖాతరు విశాఖ బీచ్‌లో విదేశీయుడు మృతి




**విశాఖపట్నం,(నినాదం):** ఇటలీకి చెందిన 16 మంది విదేశీయులు విశాఖలోని యారాడ బీచ్ సందర్శనకు వచ్చారు. స్నానం చేస్తుండగా వారిలో ఒకరు మృతి చెందారు. ఆ ప్రదేశంలో లోతు ఎక్కువగా ఉందని, ఈతకు అనుకూలం కాదని.. మెరైన్ పోలీసులు, జీవీఎంసీ లైఫ్ గార్డులు ముందుగానే హెచ్చరించినప్పటికీ వారు పట్టించుకోకుండా సముద్రంలోకి వెళ్లారు. ఇద్దరు ఇటాలియన్లు అలల ఉద్ధృతికి కొట్టుకుపోగా.. పోర్టు మెరైన్ పోలీస్ అప్పారావు, జీవీఎంసీ లైఫ్ గార్డులు వెంటనే అప్రమత్తమై మునిగిపోతున్న వారిని ఒడ్డుకు తీసుకొచ్చారు. వారిలో ఒకరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సీపీఆర్ చేసినా స్పందించకపోవడంతో ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. ఈ ఘటనపై న్యూ పోర్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అక్రమ కట్టడాలు, లేఔట్‌లు
# నిర్మిస్తే కూల్చివేస్తాం
### రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ



**నెల్లూరు**గూడూరు మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్లరామకృష్ణ, సూళూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీతో రాష్ట్రపురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు ఆయన ఎమ్మెల్యేలకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమృత్ పథకం ద్వారా రూ.10వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా తాగునీరు అందించాలన్నదే ➤ 2వ పేజీలో..

## కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లారా జాగ్రత్త : హరీశ్



**హైదరాబాద్,** ఎవరెవరు అధికారులు పోలీసోళ్లు [illegible]హరీశ్‌రావు హెచ్చరించారు. పోలీసులు, అధికారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పోయిన పదేళ్లు ఊకున్నాం.. ఈసారి అట్లుండదని అన్నారు. ఈసారి అభివృద్ధి చేస్తాం.. ఎక్స్‌ట్రాలు చేసిన అధికారులకు వడ్డీతో సహా చెల్లిస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన వాళ్లను అరెస్టు చేస్తున్నారని.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లారా జాగ్రత్త అని వార్నింగ్ ఇచ్చారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి స్థాయి సమావేశానికి మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు సమక్షంలో బీజేపీ నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత పన్నులేసుడు తప్ప కొత్తవి ఇచ్చిందేమీ లేదని హరీశ్‌రావు అన్నారు. మళ్లీ భూముల ➤ 2వ పేజీలో..

# బీఆర్ఎస్ దోచుకుంటే
## మిగిలింది కాంగ్రెస్ దోచుకుంటోంది
### రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు



**సంగారెడ్డి,** జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీపాటిల్ నేతృత్వంలో ఆందోల్ మండలం సంగుపేటవద్ద ఓ ఫంక్షన్ హాల్లో అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రబీజేపీ అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేత చంటి ప్రభుతోపాటు చంటి దేవిక బీజేపీలో చేరారు. వారికి పార్టీకండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానం పలికారు. ఈసందర్భంగా రామచందర్ రావు మాట్లాడారు.. రాష్ట్రంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలనిరామచందర్ రావు కోరారు. వర్షాలతో పంట నష్టంవాటిల్లితే రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టాన్ని అంచనావెయ్యలేదని ఆరోపించారు. రైతులను ఆదుకోలేదనివిమర్శించారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగావ్యవహరిస్తోందని మండిపడ్డారు. అమలు కానీహామీలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసంచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధికేంద్ర ప్రభుత్వంతోనే సాధ్యమైందని తెలిపారు. ➤ 2వ పేజీలో..

### ఈవీఎంలో ఇక అభ్యర్థుల కలర్ ఫొటోలు : ఈసీ




**న్యూఢిల్లీ, (నినాదం) :** బిహార్‌లో నవంబర్ 22 లోగా అసెంబ్లీ ఎన్నికలను పూర్తి చేస్తామని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేశామని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది. ➤ 2వ పేజీలో..

## మావోల కంచుకోట...
### బస్తర్ ప్రజలకు 10వేల రేడియో సెట్‌లు



## కురుపాం విద్యార్థినిలకు
# మంత్రి పరామర్శ



**విశాఖపట్నం,** అస్వస్థత గురై కేజీహెచ్‌లోచికిత్స పొందుతున్న కురుపాం బాలికల పాఠశాల విద్యార్థులను మంత్రి గుమ్మడి సంధ్యారాణి పరామర్శించారు.వైద్యులతో మాట్లాడి బాలికల ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు..కురుపాం గిరిజన బాలికల పాఠశాలలో 129 మందివిద్యార్థులు అస్వస్థత గురయ్యారని తెలిపారు. అస్వస్థతకుగురైన వారిలో 37 మంది బాలికలను మెరుగైన వైద్యంకోసం కేజీహెచ్‌లో చేర్పించినట్లు స్పష్టం చేశారు. కేజీహెచ్‌లో 37 మంది బాలికలకు మెరుగైన వైద్యం అందుతుందని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు. బాలికలుజాండీస్, జ్వరంతో బాధపడుతున్నారని తెలిపారు. మిగిలిన బాలికలు పార్వతీపురం ప్రభుత్వ ➤ 2వ పేజీలో..

## 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీంలో రేపు విచారణ
### సిద్ధమైన ప్రభుత్వం



**న్యూఢిల్లీ,** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై భారత అత్యున్నత న్యాయ స్థానంసుప్రీంకోర్టులో రేపు(సోమవారం) విచారణజరగనుంది. సుప్రీంకోర్టులో తమ వాదనలుబలంగా వినిపించడానికి ప్రభుత్వం సిద్ధమైంది.తెలంగాణ ప్రభుత్వం తరపున సింఘ్వి, దవే వాదనలు వినిపించనున్నారు. ఇద్దరు న్యాయ వాదులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఇప్పటికే మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ ఢిల్లీ ప్రయాణం అయ్యారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం తెలిపింది.

ది క్రైమ్ న్యూస్ (Crime News)
తెలుగు దినపత్రిక

సోమవారం
6.10.2025
ninadam.in

### అక్రమ కట్టడాలు, లేఔట్‌లు

# నిర్మిస్తే కూల్చివేస్తాం

సీఎం చంద్రబాబు లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా గూడూరుకు రూ.73 కోట్ల నిధులు మంజూరయ్యాయని మంత్రి నారాయణ తెలిపారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలకు అమృత్ పథకం కింద నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. రాష్టంలో ఉన్న పనికిరాని డ్రైనేజీలను పూడ్చడానికి రూ.28 వేల కోట్ల ఖర్చు అవుతుందని వివరించారు. మొదటి విడతగా రూ.4 వేల కోట్ల నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు, లేఔట్‌లు నిర్మిస్తే కూల్చివేస్తామని మంత్రి నారాయణ హెచ్చరించారు.

# మావోల కంచుకోట...

## బస్తర్ ప్రజలకు 10వేల రేడియో సెట్‌లు

**బస్తర్ :** మావోయిస్టు రహిత దేశంగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. ప్రభావిత ప్రాంతాల్లో అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో మావోల ప్రభావం ఎక్కువగా ఉండే ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రజల్లో మావోయిస్టు భావజాలాన్ని తొలగించి.. వారికి చేరువయ్యేందుకు ప్రయత్నాలు చేస్తోంది. వారిలో జాతీయ భావనను పెంచేందుకు గాను భద్రతా దళాలు రేడియో సెట్‌లను అందించే కార్యక్రమాన్ని చేపట్టాయి. ఇందులో భాగంగా నాలుగు నెలల్లో దాదాపు 10వేలకు పైగా రేడియో సెట్‌లను అక్కడి స్థానికులకు పంపిణీ చేశాయి. మావోయిస్టుల నిర్మూలనకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న కేంద్ర హోంశాఖ.. బస్తర్ ప్రాంతంలోని ఏడు జిల్లాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగా అనేక ప్రాంతాల్లో సీఆర్‌పీఎఫ్ సాయంతో వందలాది అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. తాజాగా రేడియో సెట్‌లను పంపిణీ చేసి.. ప్రధాని మోదీ ప్రతినెల సామాన్యులతో సంభాషించే మన్‌-కీ-బాత్‌తోపాటు వివిధ ప్రభుత్వ పథకాలు, వినోద కార్యక్రమాలను వినేలా ఏర్పాట్లు చేసింది. మొత్తంగా అక్కడ మోహరించిన 180 కంపెనీల సీఆర్‌పీఎఫ్ బలగాలకు 60 రేడియోల చొప్పున కేటాయించగా.. వాటిని మారుమూల ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 54వేల మందిని ప్రధాన స్రవంతికి చేరువ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కో రేడియో సెట్ ఖరీదు రూ.1500గా అంచనా. బ్యాటరీలు లేదా కరెంటుతో పనిచేసేలా ఈ రేడియోలను రూపొందించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

## ఈవీఎంలో ఇక అభ్యర్థుల కలర్ ఫొటోలు : ఈసీ

తొలిసారిగా ఈవీఎంలలో పొందుపరిచే బ్యాలెట్ పేపర్లలో అభ్యర్థుల కలర్ ఫొటోలను ఉంచనున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రెండు రోజుల పాటు పర్యటించి, సమీక్షించిన ఎన్నికల సంఘం.. వీటికి సంబంధించిన వివరాలను పట్నాలో జరిగిన మీడియా సమావేశంలో వెల్లడించింది. ఈ సందర్భంగా పుట్టిన తేదీ, పౌరసత్వానికి ఆధార్ ధ్రువీకరణ కాదని మరోసారి స్పష్టం చేసింది. చట్టానికి లోబడే ఆధార్‌ను ఉపయోగిస్తున్నామని ఈసీ తెలిపింది. "అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేశాం. గరిష్ఠంగా 1200 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఉండనుంది. ఇప్పటికే బూత్ స్థాయి అధికారులకు శిక్షణ పూర్తిచేశాం. ఎన్ని దశల్లో పోలింగ్ నిర్వహించాలనే దానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటాం. ఈవీఎంలలో పొందుపరిచే బ్యాలెట్ పేపర్లలో అభ్యర్థుల కలర్ ఫొటోలను ఉంచనున్నాం. తద్వారా అభ్యర్థులను ఓటర్లు తేలికగా గుర్తు పట్టేందుకు వీలుంటుంది. సీరియల్ నంబర్ కూడా పెద్దగా కనిపించేలా ఏర్పాట్లు చేస్తున్నాం" అని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెల్లడించారు. ఎస్ఐఆర్ ద్వారా అనర్హులను జాబితా నుంచి తొలగించామని, దీన్ని బిహార్ ఓటర్లు కూడా స్వాగతించారని చెప్పారు. వీటిపై ఏమైనా అభ్యంతరాలు తెలిపేందుకు రాజకీయ పార్టీలకు ఇంకా అవకాశం ఉందన్నారు. 243 స్థానాలు కలిగిన బిహార్ అసెంబ్లీకి గడువు 2025 నవంబర్ 22తో ముగియనుంది. ఆ గడువులోగా కొత్త ప్రభుత్వం కొలువుదీరాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించిన ఈసీ.. గడువులోగా పూర్తి చేస్తామని చెప్పింది. అయితే, ఒకటి, రెండు దశల్లోనే వీటిని పూర్తి చేయాలనే అభ్యర్థనలు వచ్చాయని, దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. 2020లో మూడు విడతల్లో పోలింగ్ జరగ్గా.. అంతకుముందు (2015లో) ఐదు విడతల్లో పోలింగ్ జరిగింది. ఇదిలాఉంటే, రాష్ట్రంలో 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ఈసీ ఇటీవల వెల్లడించింది.

## గంగారంతండాలో యువ శాస్త్రవేత్త అశ్విని విగ్రహం ఏర్పాటు



**కారేపల్లి:** తెలంగాణ రాష్ట్రానికి చెందిన దివంగత వ్యవసాయ శాస్త్రవేత్త నునావత్ అశ్విని విగ్రహాన్ని ఆమె స్వగ్రామమైన ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గంగారంతండాలో ఏర్పాటు చేశారు. అశ్వినితో పాటు ఆయన తండ్రి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారు. వీటిని అశ్విని తల్లి నేజి, సోదరుడు అశోక్ కుమార్‌లు ఆదివారం నాడు ఆవిష్కరించారు. గత ఏడాది సెప్టెంబర్‌లో వచ్చిన భారీ వరదలకు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి దగ్గర వ్యవసాయ శాస్త్రవేత్త అశ్విని, ఆమె తండ్రి మోతీలాల్ కారుతో సహా ఆకేరు వాగులో కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయారు. చత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లోని ఐసీఏఆర్- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బయోటిక్ మేనేజ్‌మెంట్‌లో జరగనున్న సదస్సులో పాల్గొనేందుకు హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ క్రమంలోనే ఆ తండ్రీకూతుళ్ల స్మారకార్థం గ్రామస్తులు, కుటుంబసభ్యులు కలిసి వారి విగ్రహాలను ఏర్పాటు చేశారు. కాగా, అనతి కాలంలోనే వ్యవసాయ శాస్త్రవేత్తగా గుర్తింపు తెచ్చుకున్న అశ్విని పేరు చిరస్థాయిగా గుర్తుండేలా గతంలో ఆమె పరిశోధన చేసిన పూస శనగ 4037 రకం వంగడానికి భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐసీఏఆర్) ఆమె పేరునే పెట్టింది. ఈ మేరకు ఈ ఏడాది ఏప్రిల్‌లో ఐసీఏఆర్ ఒక ప్రకటన చేసింది. ఈ రకం హెక్టార్‌కు 26.73 క్వింటాళ్ల నుంచి 36.46 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని పేర్కొంది.

### అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులకు దరఖాస్తుల గడువు పెంపు

**హైదరాబాద్ :** 118 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యుటర్ పోస్టులకు తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు(టీఎస్ఎల్‌పీఆర్బీ) దరఖాస్తులు ఆహ్వానించిన సంగతి తెలిసిందే. అక్టోబర్ 5వ తేదీన సాయంత్రం 5 గంటలతో దరఖాస్తుల గడువు ముగియనుంది. కానీ వరుసగా సెలవులు రావడం, అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ఈ నెల 11వ తేదీ వరకు దరఖాస్తుల గడువు పొడిగించారు. అయితే ఈ పోస్టులకు 7183 మంది రిజిస్టర్ చేసుకోగా, ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు 2193 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. అంటే కేవలం 30 శాతం మంది తమ దరఖాస్తులను సమర్పించారు. ఈ మేరకు టీఎస్-ఎల్‌పీఆర్బీ అధికారిక ప్రకటన విడుదల చేశారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లారా జాగ్రత్త : హరీశ్



ధరలు పడిపోయాయని తెలిపారు. బీర్ల ధరలు, విస్కీ ధరలు పెంచిండని తెలిపారు. ఆడోళ్లకి ఫ్రీ బస్సు అన్నాడు.. మొగోళ్లకు డబల్ టికెట్ కొడుతున్నారని తెలిపారు. కేసీఆర్ తెచ్చిన పథకాలను బందు పెట్టిండు.. న్యూట్రిషన్ కిట్టు బందు.. కేసీఆర్ కిట్టు బందు.. బతుకమ్మ చీరలు బంద్ అయినాయన్నారు. కేసీఆర్ ఉండంగా ఎట్ల ఇచ్చిండు.. రేవంత్ రెడ్డి ఎందుకు బంద్ చేసిండు అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిది కేవలం దోచుకునే ప్రభుత్వమని విమర్శించారు. మల్ల ఎటు చూసినా కేసీఆర్ రావాలనే గాలి మొదలైందని హరీశ్‌రావు తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ప్యాకేజి తెస్తా ప్యాకేజీ తెస్తా అన్నాడు.. రేవంత్ రెడ్డి వచ్చి ప్యాకేజ్ ఇస్తా అన్నాడు అని తెలిపారు. వరదలు వచ్చి రోజులు దాటినా ఒక్క రూపాయి అయినా రేవంత్ రెడ్డి ఇచ్చాడా అని ప్రశ్నించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10,000 ఇస్తామన్నారని.. ఒక రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. తొందర్లో కాంగ్రెస్ బాకీ కార్డులు కూడా నియోజకవర్గానికి వస్తాయన్నారు. ప్రతి ఇంటికి బాకీ కార్డులను చేర్చాలని సూచించారు. ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద నెలకు 2500 ఇస్తానన్నాడని హరీశ్‌రావు తెలిపారు. 22 నెలలు నిండినై.. ఒక్కొక్క మహిళకు 55 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ బాకీ పడిందని అన్నారు. ఎవరైనా కాంగ్రెస్ వాడు ఊర్లకు వస్తే 55 వేల రూపాయలు ఇచ్చి మాట్లాడండి అని గల్ల పట్టి నిలదీయాలన్నారు. 200 పెన్షన్ 2000 చేసింది కేసీఆర్ అని తెలిపారు. కేసీఆర్ ఇస్తున్న రెండు వేల పెన్షన్‌ను నాలుగు వేలు చేస్తానని రేవంత్ రెడ్డి అన్నాడని గుర్తుచేశారు. అవ్వకిస్తా, తాతకిస్తా, కోడలికిస్తా అన్నాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో వృద్ధులకు 44వేల రూపాయలు బాకీ పడిందని అన్నారు. రైతుబంధు 15వేలు ఇస్తా అన్నారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 15 వేలు ఇచ్చిందా అని ప్రశ్నించారు. పోయిన యాసంగికి 3 ఎకరాలకు ఇచ్చి మిగితా ఎగ్గొట్టిండని విమర్శించారు. కౌలు రైతుకి ఇస్తా, రైతుకి ఇస్తా అన్నాడని తెలిపారు. రైతుకు లేదు.. కౌలు రైతుకు లేదని అన్నారు. ఒక సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నాడని.. కానీ 5 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి అంటే చీఫ్ మినిస్టర్ కాదు.. కటింగ్ మాస్టర్ అని ఎద్దేవా చేశారు. పథకాలు కటింగ్ పెడుతాడు. కేసీఆర్ కట్టిన బిల్డింగ్ లకు రిబ్బన్ కత్తిరిస్తారని అన్నారు. ప్రజలకు పాలేందో నీలేవో తెలిసిపోయిందన్నారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా 100 సీట్లు బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# తీవ్రమైన ఫ్రస్ట్రేషన్లో జగన్

అన్నమయ్య జిల్లాలో కల్తీ మద్యం కేంద్రంపై ఎక్సైజ్ శాఖ అధికారులు రైడ్ చేసి పట్టుకున్నారు. కల్తీ మద్యం రాష్ట్రమంతా జరుగుతోందని, సీఎం చంద్రబాబు నాయుడే ప్రోత్సహిస్తున్నారని జగన్ రెడ్డి అర్థం లేకుండా మాట్లాడుతున్నారు. అక్రమాలను మా కూటమి ప్రభుత్వం సహించే పరిస్థితే లేదు. రాష్ట్రంలోని ఒక ప్రాంతంలో జరుగుతున్న కల్తీ మద్యం కేంద్రాన్ని సీజ్ చేయడంతోపాటు నిందితులను అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ప్రభుత్వం, అధికారులు సమర్థవంతంగా పనిచేసినందుకు అభినందించాల్సిందిపోయి నిందలు వేస్తారా?'

అంటూ జగన్ ను సోమిరెడ్డి నిలదీశారు. 'వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రవ్యాప్తంగా జగన్ రెడ్డి సారథ్యంలోనే హెూల్ సేల్‌గా కల్తీ మద్యం వ్యాపారం జరిగింది. బలవం తంగా గుంజుకున్న డిస్టలరీల్లో కల్తీ మద్యం తయారు చేసి ప్రభుత్వ డిపోలు, మద్యం దుకాణాల ద్వారా జనం నెత్తిన పోశారు. ఆ కల్తీ మద్యం తాగి వేలాది మంది అమా యకులు ప్రాణాలు కోల్పోయారు. లక్షలాది మంది అనారోగ్యం పాలయ్యారు. డిస్టల రీలను జగన్ రెడ్డి లెఫ్ట్, రైట్లు బలవంతంగా సొంతం చేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన రూ.3,500 కోట్ల కుంభకోణం దేశంలోనే ఒక సంచలనం. ఓట్లు వేసి అధికారం ఇచ్చిన ప్రజలకు కల్తీ మద్యం పోసి చంపిన పార్టీగా వైసీపీ చరిత్రలో నిలిచిపోతుంది. ఇన్ని పాపాలు చేసిన జగన్ రెడ్డి ఈ రోజు నీతులు వల్లించడం విచిత్రంగా ఉంది. చర్యలు చేపడితే విమర్శిస్తారు.. చర్యలు చేపట్టకపోయినా విమ ర్శలు చేస్తారు.. ఇదీ జగన్ రెడ్డి నైజం. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభు త్వం ఎట్టి పరిస్థితుల్లో చర్యలు తీసుకోకుండా ఉండదు. తీవ్రమైన ఫ్రస్టేషన్ లోనే జగన్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు. కల్తీ మద్యం కుట్రదారులను ప్రోత్సహించిన చరిత్ర జగన్ రెడ్డిది. 2014లో గవర్నర్ పాలన సాగుతున్న సమయంలో సర్వేపల్లి, కావలి నియోజకవర్గాల వైసీపీ అభ్యర్థులు కల్తీమద్యంతో అమాయకులను చంపేశారు. కరడుగట్టిన మాఫియాతో కలిసి ప్రమాదకరమైన కల్తీ మద్యాన్ని రెండు నియోజకవర్గాల్లో భారీఎత్తున డంప్ చేశారు.

గోవాతో పాటు పాండిచేరి, కర్ణాటక నుంచి ప్రమాదకరమైన కల్తీ మద్యాన్ని తీసుకొచ్చారు. అప్పట్లో అధికారులు 14 డంప్ లను గుర్తించి కేసులు నమోదు చేశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డిపై 4, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిపై 6 కేసులు నమోదయ్యాయి. సర్వేపల్లిలో ఐదుగురు, కావలిలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు.. వందలాది మంది తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. కల్తీ మద్యం పోసి అమాయకుల ప్రాణాలు తీసిన వారిపై చర్యలు తీసుకోకపోగా పదవులు ఇచ్చి ప్రోత్సహించిన చరిత్ర జగన్ రెడ్డిది. ఒక్క నెల్లూరు జిల్లాలోనే కాదు, రాష్ట్ర వ్యాప్తంగా అవినీతిని, మద్యం మాఫియాను ప్రోత్సహించి, కల్తీ మద్యంతో హెూల్ సేల్ వ్యాపారం చేసిన జగన్ రెడ్డికి మాట్లాడే హక్కే లేదు' అని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

# తెలంగాణ ఈ దేశంలో భాగం కాదా?

## బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీసిన హరీశ్‌రావు



**హైదరాబాద్, :** సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్ అంటూ బీజేపీకేంద్రం బక్వాస్ మాటలు మాట్లాడుతుందని హరీశ్‌రావు విమర్శించారు. 2027లో జరగబోయే గోదావరి పుష్కరాలకు ఏపీకి రూ.100 కోట్లను మోదీ ప్రభుత్వం నిధులు మంజూరు చేశారని తెలిపారు. గోదావరి ఎక్కువ భాగం ప్రవహించే తెలంగాణకు మాత్రం ఇచ్చింది గుండు సున్నా అని అన్నారు. తెలంగాణ భారతదేశంలో లేదా? తెలంగాణకు ఎందుకు నిధులు ఇవ్వట్లేలు అని ప్రశ్నించారు. 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నారని.. అందులో ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి నిదులు ఇవ్వమని ఒక్కరికి కూడా నోరు తెరిచి అడిగే దమ్ము లేదని ఎద్దేవా చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలంలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు సమక్షంలో బీజేపీ నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఉద్యమకారుడు తానాజీ బీజేపీకి వెళ్లి తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరినందుకు వారికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నానని అన్నారు. వారితోపాటు చేరిన 150 మంది మాజీ సర్పంచులు, ఎంపీటీసీలకు బీఆర్ఎస్ తరపున స్వాగతం పలుకుతున్నానని అన్నారు. రాష్ట్ర ప్రజలకు స్పష్టత వచ్చేసిందని.. మళ్లొచ్చే ప్రభుత్వం ఏదని ఎవరిని అడిగినా బీఆర్ఎస్ పక్కా అని అంటున్నారని తెలిపారు. రెండేళ్లు గడిచిపోయింది, ఉన్నది ఇంకా రెండేళు.. మనమందరం కలిసికట్టుగా పనిచేస్తే మళ్లీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎగిరేది బీఆర్ఎస్ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ దేశం కోసం ధర్మం కోసం అంటూ డైలాగులు కొట్టిందని.. మోదీ ఏమో సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటారని హరీశ్‌రావు తెలిపారు. కానీ వాస్తవంగా జరిగింది ఏంటి అంటే సబ్కా వికాస్ కాదు ఓ పూర బక్వాస్ అని విమర్శించారు. బీజేపీ పేద ప్రజల, రైతుల పక్షాన ఉండదని అన్నారు. దళితుల పక్షాన ఉండదన్నారు. కేవలం నార్త్ ఇండియా వైపే ఉంటుందని తెలిపారు. తెలంగాణ దేశంలో భాగం కాదా? ఎందుకు తెలంగాణకు నిధులు ఇవ్వరు అని ప్రశ్నించారు. జాతీయ పార్టీలు తెలంగాణకు అన్ని విధాల అన్యాయాలే చేస్తాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు. నిజాంబాద్ జిల్లా కందకుర్తి దగ్గర గోదావరి నది తెలంగాణలోకి ప్రవేశిస్తుందని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ గుండా ప్రవహించి ఆంధ్రాలో కలుస్తుందని తెలిపారు. 2027 గోదావరి పుష్కరాలకు ఇదే బీజేపీ ఆంధ్రాకు 100 కోట్లు ఇచ్చిందన్నారు. 8 ఎంపీలను గెలిపించిన తెలంగాణకు గుండు సున్నా ఇచ్చిందని తెలిపారు. తెలంగాణలో గోదావరి నది లేదా? ఎందుకు గోదావరి పుష్కరాలకు నిధులు ఇవ్వడం లేదని బీజేపీని ప్రశ్నించారు. ఏపీలో తెలుగుదేశం పార్టీ గెలిచింది కాబట్టి, ప్రాంతీయ పార్టీ కాబట్టి ఢిల్లీ మెడలు వంచిందని అన్నారు. అదే తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలిచి ఉంటే ఢిల్లీలో బీజేపీ మెడలు వంచి నిధులు తీసుకొని వచ్చేదని తెలిపారు. 157 మెడికల్ కాలేజీలను కేంద్రం ప్రకటిస్తే ఒక్క మెడికల్ కాలేజ్ తెలంగాణకు ఇవ్వలేదని ఆరోపించారు. పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో దేశానికే ధాన్యాగారంగా తెలంగాణ ఎదిగిందని గుర్తుచేశారు. కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చిండు.. రైతుబంధు పథకం తెచ్చిండు.. మిషన్ కాకతీయలో చెరువులు బాగు చేసిండు అని కేసీఆర్ తెలిపారు. ఈరోజు ప్రాజెక్టులు కట్టింది కేసీఆర్ అని పేర్కొన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు అన్ని పూర్తి చేసింది కేసీఆర్ అని.. పండించిన ప్రతి గింజను కొన్నది కేసీఆర్ అని తెలిపారు. 2014లో బీజేపీ ఢిల్లీలో వచ్చిందని తెలిపారు. గోధుమలకు వరికి మద్దతు ధర 2014లో 1400 ఉండే.. గోధుమల మద్దతు ధరను 169 రూపాయలు కేంద్రం మొన్న పెంచిందన్నారు. ఈరోజు గోధుమల మద్దతు ధర 2585 రూపాయలు అయ్యిందని అన్నారు. వడ్లకు 2369 రూపాయలు అని తెలిపారు. 216 రూపాయలు వడ్ల కంటే గోధుమలకు ఎక్కువ మద్దతు ధర ఇచ్చిందని పేర్కొన్నారు. వాళ్ల దగ్గర పండే గోధుమలకు ఎక్కువ మద్దతు ధర ఇచ్చి మన దగ్గర పండే వరికి మద్దతు ధర తగ్గించారని తెలిపారు. ఇప్పుడు ఎకరా మీద తెలంగాణ రైతు ఆరేడువేల రూపాయలు నష్టపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతులు ఇలా ఎన్ని కోట్ల రూపాయలు నష్టపోయి ఉంటారని చెప్పారు. ఇదేనా బీజేపీ చెప్పిన సబ్కా సాత్ సబ్కా వికాస్ అని ప్రశ్నించారు. 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు బీజేపీ అధిష్టానానికి ఎదురు మాట్లాడే దమ్ముందా అని నిలదీశారు. అదే బీఆర్ఎస్ ఉంటే మన హక్కుగా వచ్చే నిధులను తెలంగాణకు తెచ్చేవాళ్లని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు స్పెషల్ ప్యాకేజ్ ఇచ్చినప్పుడు తెలంగాణకు ఎందుకు ఇవ్వరని హరీశ్‌రావు ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా, మెడికల్ కాలేజీలు గుండు సున్నా, నవోదయ విద్యాలయాలు గుండు సున్న, చివరికి వడ్లకు మద్దతు ధర ఇయ్యమంటే మొండి చెయ్యి అని మండిపడ్డారు. బీజేపీకి ఓటేసినందుకు ఒక్కొక్క రైతు ఎకరానికి 7000 రూపాయలు నష్టపోతున్నారని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలంటే, పరిశ్రమలు పెట్టాలంటే నిధులు ఇయ్యరు. రైల్వే లైన్లకు నిధులు ఇవ్వరు. హైవే కోసం నిధులు ఇవ్వరని అన్నారు. ఐదేళ్ల నుంచి రీజినల్ రింగ్ రోడ్డుకి నిధులు ఇవ్వడం లేదన్నారు. ఈరోజు తెలంగాణ ప్రజలు ఆలోచించాలన్నారు. రేపు వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. రేపు తెలంగాణకు నిధులు రావాలంటే మన వాటా మనకు రావాలంటే మన ప్రాధాన్యత కోసం ఎంపీలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

## ఇద్దరు ఆయాల గొడవతో రెండు నెలల పసికందు బలి.. అనంతపురంలో విషాదం

**హైదరాబాద్, :** దసరా సెలవు విషయంలో ఇద్దరు ఆయాల మధ్య జరిగిన గొడవకు రెండు నెలల పసికందు బలైంది. సెలవు దొరక్క విధుల్లోకి వచ్చిన ఆయా.. చిన్నారికి పాలుపట్టకపోవడంతో ఆకలితో ఏడ్చి ఏడ్చి మరణించింది. ఈ విషయాన్ని దాచిపెట్టేందుకు మృతదేహాన్ని శ్మశానంలో రహస్యంగా పాతిపెట్టారు. కానీ సిబ్బంది మధ్య విభేదాల కారణంగా ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. కల్యాణదుర్గానికి చెందిన ఓ మహిళ తనకు జన్మించిన మగ శిశువును పోషించలేక ఆగస్టు 30వ తేదీన అనంతపురంలోని ఐసీడీఎస్ అనుబంధ శిశుగృహకు అప్పగించింది. అప్పటి నుంచి వారే ఆ శిశువును సంరక్షిస్తున్నారు. సాధారణంగా రాత్రిపూట శిశు సంరక్షణ కేంద్రంలో ఇద్దరు ఆయాలు విధుల్లో ఉండాల్సి ఉంటుంది. కానీ అక్టోబర్ 2వ తేదీ దసరా రోజున ఒకరు మాత్రమే విధుల్లోకి వచ్చారు. ఏం జరిగిందో తెలియదు కానీ కొంతసేపటికి పసికందు ఆరోగ్యం బాగోలేదంటూ సర్వజన ఆస్పత్రికి ఆయా బిడ్డను తీసుకెళ్లింది. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే శిశువు మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయం బయటకు పొక్కకుండా శిశువును శ్మశానంలో పూడ్చివేశారు. అయితే సిబ్బంది మధ్య విభేదాలు ఉండటంతో ఈ విషయం బయటకు వచ్చింది. అక్టోబర్ 2వ తేదీన దసరా సందర్భంగా సెలవు విషయంలో ఇద్దరు ఆయాల మధ్య విభేదాలు వచ్చాయి. దీంతో సెలవు దొరకని ఆయా అయిష్టంగానే విధుల్లోకి వచ్చింది. ఏ పని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉంది. పసికందు ఆకలితో ఎంత ఏడ్చినా సరే పాలుపట్టకుండా అలాగే ఉంది. ఇలా ఆకలితో అలమటించి, ఏడ్చి ఏడ్చి శిశువు మరణించినట్లు సమాచారం. అధికారుల పరిశీలనలో నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం స్పష్టంగా కనిపిస్తోందని భావిస్తున్నారు. కాగా, ఆ శిశువు ఆరోగ్యం బాగోలేకపోవడం వల్లే మృతి చెందిందని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమణి చెప్పడం గమనార్హం.

# ఏపీ ప్రజలకు అలర్ట్!

ఎవరూ చెట్ల కింద ఉండొద్దని సూచించారు. మరోవైపు, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆయా జిల్లాల్లో కొన్ని చోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలకు అవకాశం ఉందని తెలిపారు. ఈదురు గాలులు సైతం వీచే అవకాశం ఉందని పేర్కొంటూ ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు.

## రైతుకూ అన్యాయం జరగనివ్వం

అందించే ధర, స్థానికంగా ఉపాధి, వంద శాతం భూమిని కోల్పోయే వారికి అందించాల్సిన అదనపు సహకారం వంటి విషయాలను సమావేశం దృష్టికి తెచ్చారు. ఏ గ్రామంలో ఎంతమేర భూమి అవసరమో కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. గ్రామస్థుల అభిప్రాయాలను నిశితంగా విన్న కేంద్ర మంత్రి.. వాటిని నమోదు చేసుకున్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ దోచుకుంటే.. మిగిలింది కాంగ్రెస్ దోచుకుంటోంది

ప్రకృతి వనాలు, స్మశానవాటికలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని రామచందర్ రావు ఆరోపించారు. గత పది సంవత్సరాల్లో ఉన్నదంతా బీఆర్ఎస్ దోచుకుంటే మిగిలింది ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటుందని విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలపై రాజకీయం చేస్తోందని ఫైర్ అయ్యారు. బీసీల సంక్షేమాన్ని చూడడం లేదని మండిపడ్డారు. బీసీ కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించింది ప్రధాని నరేంద్ర మోదీ అని చెప్పుకొచ్చారు. బిల్లులు రాక బీఆర్ఎస్ హయాంలో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అదే తీరు కొనసాగుతోందని విమర్శించారు. ఏ హక్కుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు ఓటు అడుగుతున్నారో ప్రజలకు చెప్పాలని బీజేపీ చీఫ్ రామచందర్ రావు ధ్వజమెత్తారు.

## కురుపాం విద్యార్థినిలకు మంత్రి పరామర్శ

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. ప్రస్తుతం అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆమె వెల్లడించారు. బాలికల ఆరోగ్య విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని వివరించారు. పాఠశాలలో మొత్తం 600 మంది విద్యార్థినిలు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. పాఠశాలలోని పరిసరాలన్నీ పరిశుభ్రంగానే ఉన్నాయని చెప్పుకొచ్చారు. బాలికల సౌకర్యార్థం పాఠశాలలో నూతనంగా 40 టాయిలెట్స్ నిర్మిస్తున్నట్లు సంధ్యారాణి తెలిపారు. గిరిజన ప్రాంతాలలో అన్ని పాఠశాలల్లో ఏఎన్ఎంలు ఉన్నారని పేర్కొన్నారు. కష్టకాలంలో ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గిరిజన విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం విద్యార్థులకు ఒక ప్లేట్ కూడా ఇవ్వలేదని మంత్రి ఆరోపించారు. గిరిజన ప్రాంతాలలో వాతావరణం మారడం వలన ఎక్కువగా జ్వరాల బారిన పడుతున్నారని చెప్పారు. పిల్లలు పండగలకు వెళ్లివచ్చిన తరువాత కొంత మేర అస్వస్థతకు గురవుతుంటారని వివరించారు. బాలికలు అస్వస్థతకు గురికావడంపై విచారణ చేస్తున్నామని తెలిపారు. ఎవరి తప్పిదమైనా ఉంటే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు.

## తిరుమల తరహాలో శ్రీశైలం అభివృద్ధి

**కురుపాం, అనంతపురం ఘటనలపై నివేదిక కోరిన సీఎం చంద్రబాబు**

విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. బాలికల గురుకుల పాఠశాలలో 85 మంది పచ్చకామెర్ల బారినపడ్డారు. వారికి విశాఖ కేజీహెచ్, ఇతర ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. అనంతపురం శిశుసంరక్షణ కేంద్రంలో పసికందు మృతిపై మంత్రి సంధ్యారాణితో సీఎం చంద్రబాబు మాట్లాడారు. రెండు ఘటనలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సిబ్బంది మధ్య వివాదంతో బిడ్డకు పాలు పట్టకపోవడమే మృతికి కారణమని ఆరోపణలున్నాయి. మరోవైపు సంబంధిత అధికారులు పసికందు మృతికి అనారోగ్యమే కారణమని చెబుతున్నారు. మంత్రి అచ్చెన్నాయుడి ఆరా... కురుపాం గురుకుల పాఠశాలలో బాలికలకు అస్వస్థతపై మంత్రి అచ్చెన్నాయుడు ఆరా తీశారు. కలెక్టర్, వైద్యారోగ్య శాఖాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు వైద్య సిబ్బందిని పంపాలని సూచించారు. ఏకలవ్య, గురుకులాల్లో శుభ్రత, ఆహార నాణ్యతపై నివేదిక ఇవ్వాలని మంత్రి ఆదేశించారు.

## 42 శాతం రిజర్వేషన్లపై సుప్రీంలో రేపు విచారణ

దీనికి అన్ని పార్టీల నేతలు అంగీకారం తెలిపారు. ఆ తర్వాత బిల్లును గవర్నర్ ఆమోదం కోసం రాజ్ భవన్‌కు పంపారు. ఈ బిల్లుకు గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఇలాంటి సమయంలో తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేయబోతున్నారని సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌పై రేపు విచారణ జరగనుంది. సుప్రీంకోర్టు ఈ రిజర్వేషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఉత్కంఠ నెలకొంది. తెలంగాణ ప్రభుత్వం ఎలాగైనా తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేసి తీరాలన్న కసితో ఉంది. బలంగా తమ వాదనలు వినిపించి కేసు గెలిచే ప్రయత్నాలు చేస్తోంది.

## నువ్వేమీ మైసూర్ మహారాణివి కాదు..

### పరిటాల సునీతపై తోపుదుర్తి ధ్వజం

**హైదరాబాద్, :** మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీతపై మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.నియోజకవర్గంలో ఏ విషయంలో అయినా ఓ ఎమ్మెల్యేగా ప్రజలకుసమాధానం చెప్పాల్సిందే అని అన్నారు. నువ్వు ఏం ఇక్కడ మైసూర్‌మహారాణివి కాదని మండిపడ్డారు. పోలీసులను అడగడానికి వెళ్లిన ప్రజలపైఎందుకు కేసులు పెట్టావని ప్రశ్నించారు. హామీల అమలుపై ప్రశ్నించినజనాలకు చెప్పులు చూపిస్తావా అని పరిటాల సునీతపై తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణం ఆగిపోయిందని ప్రతిపక్ష నేతగాఅడిగితే చెప్పు తెగుద్ది అని అంటావా అని మండిపడ్డారు. పరిటాల ట్యాక్స్‌లతోప్రజలు బెంబేలెత్తిపోతున్నారని విమర్శించారు. ఏపీ ప్రభుత్వం చేపట్టిన ఇళ్లనిర్మాణంలో భారీ స్కామ్ జరుగుతుందని ఆయన ఆరోపించారు. ఒక్కో ఇంటినిర్మాణంలో టీడీపీ కూటమి ఎమ్మెల్యేలు రూ.10వేలు కమిషన్ వసూలుచేస్తున్నారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌కుదమ్ము ధైర్యం ఉంటే విచారణ చేయాలని సవాలు విసిరారు. పరిటాల సునీత,ఆమె తనయుడు పరిటాల శ్రీరామ్ అవినీతిపరులు అని తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిఆరోపించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డంగా దోచుకుంటున్నారనిఅన్నారు. పరిటాల సునీత కుటుంబానికి వేల కోట్ల రూపాయల అక్రమఆస్తులు ఉన్నాయని తెలిపారు. దసరా పండుగ రోజు 8 కార్లకు, గన్‌లకుఆయుధ పూజ చేయించారని పేర్కొన్నారు. ఇదంతా ప్రజల నుంచి దోచుకున్నసొమ్ము కాదా అని ప్రశ్నించారు. పరిటాల కుటుంబం దానం చేసేకుటుంబమని సునీతమ్మ చెప్పుకుంటున్నారని.. ఎక్కడ దానం చేశావో చెప్పాలని నిలదీశారు. మేం ప్రజల కోసం డబ్బులు పెట్టి తీసుకొచ్చిన నీళ్లను అడ్డుకున్నావు.. రైతుల కడుపులు కొట్టావు అని మండిపడ్డారు.

Crime News ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం 6.10.2025

# భారతీయ శిక్షాస్మృతి సృష్టికర్త మెకాలే

భారతీయ శిక్షాస్మృతి (ఇండియన్ పీనల్ కోడ్ ఐ పి సి) భారత ప్రభుత్వ ధర్మ శాస్త్రం. భారత దేశంలో నేరాలు చేసిన వారికి దీనిని అనుసరిం చే శిక్ష వేస్తారు. ఇండియన్ పీనల్ కోడ్ (భారతీయ శిక్షాస్మృతి) 1860 - 1860 అక్టోబరు 6 నాడు (1860 లో చేసిన 45 వ చట్టం) మొద లైంది. ఇండియన్ పీనల్ కోడ్ జమ్ము కాశ్మీర్లో కూడా అమలు లో ఉంది. కానీ, ఈ రాష్ట్రంలో ఇండియన్ పీనల్ కోడ్ అనరు. రన్‌బీర్ పీనల్ కోడ్ (ఆర్.పి.సి) అని పిలుస్తారు. ఇండియన్ పీనల్ కోడ్ మూలాలు 1860 నాటి ఆంగ్లేయుల వలస పాలనలో (బ్రిటిష్ ఇండియా) ఉన్నాయి. 1860 నాటి బ్రిటిష్ ఇండియా చేసిన చట్టం ద్వారా ఇండియన్ పీనల్ కోడ్ అమలు లోకి వచ్చింది. మొట్టమొదటి ఇండియన్ పీనల్ కోడ్ చిత్తుప్రతి 1860 లో, మొదటి లా కమిషన్ అజమాయిషిలో జరిగింది. మొదటి లా కమిషన్ ఛైర్మన్ లార్డ్ మెకాలే (థామస్ బాబింగ్టన్ మెకాలే, ఫస్ట్ బేరన్ మెకాలే పి.సి. (జ 1800 అక్టోబరు 25 మరణం 1859 డిసెంబరు 28) ). (ఈయనే భారత దేశంలో ఆంగ్ల విద్యా బోధనకు పునాది వేసిన వాడు). మొదటి ఇండియన్ పీనల్ కోడ్ 1862 సంవత్స రంలో, అమలు లోకి వచ్చింది. నాటి నుంచి ప్రపంచం లోను, భారతీయ సమాజాల లోను, విద్యా పరంగా, వైజ్ఞానికంగా, సముద్రాలలో, సముద్ర గర్భాలలో, రోదసీ లోను, ప్రయాణ వాహనాల లోను, న్యాయపరంగా, వైద్యరంగం లోను, ఉద్యోగ రంగం లోను, బాంక్ లావాదేవీలు (ఏ.టి.ఎమ్), సెల్ ఫోన్లు, సైబర్ నేరాలు, కంప్యూ టర్ రంగాలలో జరిగిన సమస్తమైన మార్పు లను, మన భారతీయ శిక్షా స్మృతి అనేకమైన మార్పులు, చేర్పులకు గురి అవుతూ, నేటి రూపాన్ని పొందింది. గృహ హింస సెక్షన్ 498-ఎ ఒక ఉదాహరణ. మన భారతీయ శిక్షాస్మృతిలో 511 సెక్షన్లు ఉన్నాయి. వరకట్నం ఛట్టాలు మరో ఉదాహరణ. వరకట్న సమస్య, ఐరోపా, అమెరికా దేశాలలో లేదు కాబట్టి, వరకట్న చట్టాలు, శిక్షలు వారి శిక్షా స్మృతిలో లేవు. లార్డ్ మెకాలే, నాటి ఫ్రెంచి పీనల్ కోడ్, లివింగ్‌స్టోన్స్ కోడ్ ఆఫ్ లూసియానా అనే రెండు ప్రామాణిక గ్రంథాలను ఆదర్శంగా తీసు కుని, మన ఇండియన్ పీనల్ కోడ్ 'చిత్తు ప్రతి' ని తయారు చేసాడు. భార తీయుల ప్రామాణిక గ్రంథాలైన మను స్మృతిని, యాజ్ఞవల్క్య స్మృతిని, నాటి వైదిక పండితుల సలహా, సహాయం కూడా తీసు కున్నాడు. శిక్షల విషయంలో, ఆ నాటి పెద్దలు, పండితులు, రాజులు అభిప్రాయాలను కూడా లెక్కలోకి తీసుకు న్నాడు. లార్డ్ మెకాలే మహా మేధావి అయినా, తన అభిప్రాయాల కంటే, నాటి భారత దేశ మత, సాంఘిక, సామాజిక వ్యవస్థలకు, ఆచార వ్యవహా రాలకు విలువ ఇచ్చి, వారి అభిప్రాయాలను గౌరవించి, తన మేధస్సుతో 'ఇండియన్ పీనల్ కోడ్' చిత్తుప్రతి తయారు చేశాడు. 1860 నాటి ఇండియన్ పీనల్ కోడ్ చిత్తు ప్రతి, మూల రూపం, నేటికీ చెక్కు చెదరలేదు. దీనిమీద కొన్ని విమర్శలు ఉన్నప్పటికీ, ఈ నాటికీ, న్యాయ శాస్త్రంలో, దీనికి తిరుగు లేదు. పాకిస్తాన్ స్వాతంత్ర్యం పొందిన తర్వాత, ఇండియన్ పీనల్ కోడ్ని యధా తథంగా పాకిస్తాన్ తన దేశంలో అమలు చేసింది. దాని పేరు పాకిస్తాన్ పీనల్ కోడ్ (పి.పి.సి). బంగ్లాదేశ్ కూడా బంగ్లాదేస్ పీనల్ కోడ్ పేరుతో అమలు చేసింది.



బ్రిటిష్ వలస దేశాలైన, మియన్మార్ (నాటి బర్మా), శ్రీలంక (నాటి సిలోన్, మలే సియా, సింగపూర్, బ్రూనీ దేశాలు కూడా మన ఇండియన్ పీనల్ కోడ్ ను యధాతథంగా (మక్కికి, మక్కి) అమలు చేస్తున్నాయి. లార్డ్ మెకాలే తయారు చేసిన 'చిత్తుప్రతి' ని, నాటి ఛీఫ్ జస్టిస్ సర్ బార్నెస్ పీకాక్, కలకతా సుప్రీమ్ కోర్టు న్యాయాధిపతి (ఇతను నాటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు కూడా) సునిశితంగా, సుదీర్ఘం గా, పరిశీలించి, పరీక్షించాడు. వారి పరిశీలన తర్వాత ఇండియన్ పీనల్ కోడ్ 1860 అక్టోబరు 6 నాడు చట్టసభ ఆమోదం పొందింది. దురదృష్ట వశాత్తు, ఇండియన్ పీనల్ కోడ్ సృష్టికర్త లార్డ్ మెకాలే తన కృషి, చట్టమై, అమలు జరగటం చూడలేదు. కారణం మెకాలే 1859 డిసెంబరు 28 న, తన 59వ ఏట, మరణిం చాడు. ఆయన అవివా హితుడు. ఇండియన్ పీనల్ కోడ్ 1837 లోనే నాటి గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా ఇన్ - కౌన్సిల్ కి నివేదించినా, 1860 సంవత్సరం వరకూ అది వెలుగు చూడలేదు. 1830కి ముందు, భారత దేశంలో, 'ది ఇంగ్లీష్ క్రిమినల్ లా', అనేక చట్ట సవరణలతో, నాటి ప్రెసిడెన్సీ టౌన్ లలో (బొంబాయి, కలకత్తా, మద్రాసు అమలు జరిగేది. ఈ ఇండియన్ పీనల్ కోడ్ ప్రపంచమే కుగ్రామంగా మారినా, జీవితం వేగవంత మైనా, సమాజాలు మారు తున్నా, ప్రపంచమే మారి పోతు న్నా కూడా, 162 సంవత్సరాల నుంచి చెక్కు చెదరకుండా, ఉన్నది అంటే, మెకాలే దూరదృష్టి. ఆయన మేధస్సు అనితర సాధ్యం. మరో పది దేశాలకు కూడా తన గ్రంథం ఆయా దేశాలకు వేదం, బైబిల్, ఖురాను అయ్యింది. ఇండి యన్ పీనల్ కోడ్ (భారతీయ శిక్షాస్మృతి), 1860, నేరాల పరంపరను సేకరించి , వాటికి పడే శిక్షలకు అనుగుణంగా నేరాల విభజన ( వర్గీకరణ )ను చేసింది. నేర పరిశోధనను, ప్రాసిక్యూషన్ ను విభజించ మని ( బ్రిటన్ లోని సి.పి.ఎస్.న్ వలె) దానివలన నేరాలు , శిక్షలు తొందరగా పరిష్కారం అవుతాయని పేర్కొం ది. న్యాయ శాస్త్రం లోని పదాల అర్థాల వివరణ, శిక్షలు గురించిన వివరణ, సాధారణమైన మినహా యింపులు, స్వీయ రక్షణ హక్కు నుంచి, అబెట్మెంట్ , (నేరానికి సహకరించుట), నేరపూరితమైన కుట్ర , చట్టము అతిక్రమించు కుట్ర, దేశానికి వ్యతిరేకంగా (దేశ ద్రోహం) చేసే నేరాలు, పదాతి దళం (ఆర్మీ), నౌకాదళం (నేవీ), వాయుసేనా దళం (ఏర్ ఫోర్స్), ఈ మూడు దళాలకి సంబదించిన నేరాలు. (1917లో నేవీ (నౌకాదళం), ఏర్ ఫోర్స్ (వాయుసేనా దళం), సైన్య వ్యతిరేక నేరములు, ప్రజల శాంతి , భద్రతలకు భంగం కలిగిం చే, ప్రజా సేవకులైన ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన నేరాలు, ప్రభుత్వ ఉద్యోగులు చేసే నేరాలు, ఎన్నికలు వాటికి సంబంధించిన నేరములు, కోర్టు ధిక్కరణ నేరాలు (కంటెంప్ట్ ఆఫ్ లాఫుల్ అథారిటి ఆఫ్ పబ్లిక్ సర్వెంట్స్), తప్పు డు సాక్ష్యాలు, పబ్లిక్ జస్టిస్ కి వ్యతిరేకంగా చేసే నేరాలు, నాణెములు (ప్రభుత్వ ధనము), ప్రభుత్వము ముద్రించే స్టాంపులు, తూనికలు మరియు కొలతలు - సంబంధించిన నేరాలు, ప్రజల ఆరోగ్యము, భద్రత, సౌకర్యము, మర్యాద, నీతి కి సంబంధించిన నేరాలు, మతానికి సంబంధమైన నేరాలు, మానవ శరీరానికి హాని కలిగించే నేరాలు. 1.ప్రాణ హాని ( హత్య తో కలిసి), కల్పబుల్, హెూమిసైడ్, 2.గర్భస్రావం కలిగించటం, పుట్టబోయే (ఇంకా పుట్టని) బిడ్డలకు హాని చేయటం ( గాయ పరచటం), ఎక్స్పోజర్ ఆఫ్ ఇన్ఫేంట్స్, కన్సీల్మెంట్ ఆఫ్ బర్త్ (పిల్లల పుట్టుకను వెల్లడించ కుండా దాచటం), 3.గాయపరచటం, 4.అ నధి కారకంగా అడ్డుకోవటం, బందించటం (నిర్బంధించటం) 5. నేరపూరి తంగా దాడి చేయటం, గాయ పరచటం, 6.కిడ్నాపింగ్ (మనిషిని బలవంతంగా గాని, మోసపూరితంగా గాని ఎత్తుకు పోవటం), అబ్డక్షన్, బానిసత్వం , వెట్టి చాకిరి (బలవంతంగా, బల ప్రయోగం తో పని చేయించు కోవటం), 7.లైంగిక వేధింపులు (అత్యా చారం లేదా మానభంగం ( రేప్ ) తో సహా) - సంబం ధించిన నేరాలు, 8.అసహజమైన నేరాలు (సెక్షన్ 377), ఆస్తులకు సంబందిం చిన నేరాలు 1.దొంగతనం, 2.ఎక్స్టార్షన్, 3.రోబరీ , దోపిడీలు, 4.ఆస్తులకు సంబందించిన విషయాలను తారు మారు చేయటం (క్రిమినల్ మిస్ అప్రో ప్రియేషన్ ఆఫ్ ప్రాపర్టీ), 5.నమ్మకం వమ్ము చేయటం (నమ్మించి మోసం చేయ టం) (కిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్), 6.దొంగతనం చేసిన సొమ్ముని, వస్తువులను (దొంగసొత్తు ), కొనటం, స్వీకరించటం, 7.మోసం చేయటం, 8.తప్పుడు పనుల (తప్పుడు పత్రాల) ద్వారా ఆస్తులను అమ్మటం (ఫ్రాడ్యు లెంట్స్ డీడ్ అండ్ డిస్పొజిషన్ ఆఫ్ ప్రాపర్టీ), 9.అల్లర్లు, అల్లరి పనులు చేయటం, 10. హక్కు (అనుమతి) లేకుండా, ఇతరుల ఇళ్ళలోకి, భూములలోకి ప్రవేశిం చటం, ఆస్తి పత్రాలకు సంబంధించిన నేరాలు, ఆస్తుల (భూములు, ఇళ్ళు) హద్దులకు సంబంధిం చిన నేరాలు: 1.ఆస్తులు (భూములు, ఇళ్ళు), ఇతర హద్దులకు సంబంధించిన నేరాలు, 2. కరెన్సీ నోట్లు, బాంక్ నోట్లు - సంబంధించిన నేరాలు, 1958 లో చేర్చారు. క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ కంట్రాక్ట్స్ ఆఫ్ సర్వీస్, పెళ్ళి (వివాహం)కు సంబంధించిన నేరాలు. భర్త, భర్త తాలూకు బందువుల హింస (కరత్వం). గృహ హింస చట్టాన్ని 1983 లో చేర్చారు.

రామకిష్టయ్య సంగన భట్ల...9440595494

## వెల్లుల్లి పొట్టును పడేయకండి

వెల్లుల్లిని మనం నిత్యం వంటల్లో వేస్తూనే ఉంటాం. దీన్ని అనేక కూరల్లో వాడుతారు. వెల్లుల్లిని వేస్తే వంటకాలకు చక్కని రంగు, రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లిని కొందరు నేరుగా పచ్చిగా తినేందుకు సైతం ఆసక్తిని చూపిస్తుంటారు. అయితే కేవలం వెల్లుల్లి మాత్రమే కాదు, దాని పొట్టు కూడా మనకు ఎంతగానో పనిచేస్తుంది. వెల్లుల్లి రెబ్బలను ఒలిచిన తరువాత అందరూ పొట్టు పడేస్తారు. కానీ ఆ పొట్టులోనూ అనేక ఔషధ గుణాలు ఉంటాయి. వెల్లుల్లి పొట్టులో అనేక పోషకాలు ఉంటాయి. అయితే వెల్లుల్లి పొట్టును ఎలా వా డాలి.. ఎలా తీసుకోవాలి.. అని సందేహిస్తుంటారు. ఇందుకు పోషకాహార నిపుణులు ఏమంటున్నారంటే.. వెల్లుల్లి పొట్టును బాగా శుభ్రం చేసి ఎండ బెట్టి పొడి చేసి దాన్ని కూరల్లో, మీ రు తినే ఆహారాల్లో పైన చల్లి ఉపయోగించుకోవచ్చు. లేదా వెల్లుల్లి పొట్టును నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను వడకట్టి తాగవచ్చు. ఇలా ఏ రూపంలో వెల్లుల్లి పొట్టును తీసుకున్నా అనేక లాభాలు కలుగుతాయి.

**కీళ్ల నొప్పులు, వాపులకు..** వెల్లుల్లి పొట్టులో ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు అని పిలవబడే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తాల్లో ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీని వల్ల వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. చర్మం కాంతివంతంగా మారుతుంది. వెల్లుల్లి పొట్టులో ఉండే ఫినైల్ ప్రొపనాయిడ్ అనే యాంటీ ఆక్సిడెంట్ గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండె పోటు రాకుండా చూస్తుంది. ఈ పొట్టులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర సమ్మేళనాలు యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను సైతం కలిగి ఉంటాయి. కనుక వెల్లుల్లి పొట్టును తీసుకుంటే శరీరంలో అంతర్గతంగా, బాహ్యంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉండే వారికి మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**కొలెస్ట్రాల్ సమస్యకు..** వెల్లుల్లి పొట్టులో ఉండే సమ్మేళనాలు, యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయని సైంటిస్టుల పరిశోధనల్లో తేలింది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుం ది. వెల్లుల్లి పొట్టులోని యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీని వల్ల శరీరం ఇన్‌పె క్షన్లు, రోగాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. వెల్లుల్లి పొట్టులో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉన్నాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. కనుక దీన్ని తీసుకుంటే క్యాన్సర్ కణాలు పెరగకుండా చూసుకోవచ్చు.

## డయాబెటిస్ ఉన్నవారు పనస పండ్లను తినవచ్చా..?



పండ్లు అనగానే మనకు తియ్యని రుచి గుర్తుకు వస్తుంది. కానీ అన్ని రకాల పండ్లు తియ్యగా ఉండవు. కేవలం కొన్ని మాత్రమే తియ్యగా ఉంటాయి. అయినప్పటికీ పండు ఏదైనా సరే ఆరోగ్య ప్రయోజనాలనే అందిస్తుంది. అయితే తియ్యని పండ్లలో పనస పండ్లు కూడా ఒకటి. వీటి వాసన అతి తీపిగా ఉంటుంది. కనుక ఈ పండ్లను తినేందుకు కొందరు వెనుకాడుతుం టారు. కానీ పనస పండ్లను తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగు తాయి. ప్రపంచ వ్యాప్తంగా పనస పండ్లను చాలా మంది తింటుంటారు. కొందరు ఈ పండ్లను చక్కెరకు ప్రత్యామ్నాయంగా కూడా ఉపయోగిస్తారు. ఈ పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. పనస పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతో మేలు జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు.


**బరువు తగ్గేందుకు..** పనస పండ్లలో అనేక రకాల విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఈ పండ్లలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది శక్తివం తమైన యాంటీ ఆక్సిడెంట్‌లా కూడా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. ఈ పండ్లలో విటమిన్ ఎ సమృద్ధిగా లభిస్తుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండ్ల లో అధికంగా ఉండే పొటాషియం, మెగ్నిషియం, మాంగనీస్ మన శరీరంలో అనేక జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేందుకు దోహదం చేస్తాయి. పనస పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరు స్తుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. దీని వల్ల ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆహారం తక్కు వగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**డయాబెటిస్ ఉంటే..** పనస పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. ఈ పండ్లలో సమృద్ధిగా ఉండే యాంటీ ఆక్సిడెంట్ల తోపాటు ఫైబర్ వల్ల మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. పనస పండ్లలో ఉండే విటమిన్ సి వల్ల తెల్ల రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. దీని వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థ పటి ష్టంగా ఉండేలా చూస్తుంది. రోగాలు రాకుండా ఉంటాయి. పనస పండ్లు తియ్యగా ఉంటాయి. అయినప్పటికీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. పైగా ఫైబర్, ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి కనుక ఈ పండ్లను తింటే షుగర్ లెవల్స్ పెరగవు.

షుగర్ నియంత్రణలో ఉంటుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు కూడా ఈ పండ్లను నిరభ్యంతరంగా తినవచ్చు.

## మార్కెట్

### మరో రెండు వారాల్లో గ్రోకీపీడియా : మస్క్




టెస్లా అధినేత ఎలాన్ మస్క్ మరో సంచల నానికి తెరతీశారు. నాలెడ్జి ప్లాట్‌ఫామ్ వికీపీడియా తరహాలోనే కొత్త దానిని ప్రారంభించ నున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ పోస్టులో వెల్లడించారు. దానికి గ్రోకీపీడియాగా పేర్కొన్నారు. దీని 0.1 బీటా వెర్షన్ మరో రెండు వారాల్లో అందుబాటులో ఉంటుం దని చెప్పారు. గ్రోకీపీడియా మస్క్‌కు చెందిన కృత్రిమ మేధ కంపెనీ ఎక్స్ఏఐ సిద్ధం చేస్తోంది. ఏ అనే ఎక్స్‌యూజర్ "మనుషుల కు, కృత్రిమ మేధకు ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన నాలెడ్జ్ సోర్స్. దీనికి హద్దులు లేవు" అంటూ చేసిన పోస్టును మస్క్ రీపోస్టు చేశా రు. గ్రోకీపీడియాకు సంబంధించిన ఫీచర్లను మస్క్ ఇప్పటి వరకు అధికారికంగా వెల్లడించలేదు. వాస్తవాలను వెల్లడించడం కోసమే మస్క్ ఈ ప్లాట్‌ఫామ్‌ను తయారు చేస్తున్నారు. ఇక సెప్టెంబర్ నెలలో కూడా మస్క్ గ్రోకీపీడియా ప్రస్తావన తీసుకొచ్చారు. తాజాగా దాని బీటా వెర్షన్ డేట్‌ను విడుదల వివరాలు వెల్లడిం చడం విశేషం. దీనిని ఎక్స్ యాప్‌తోనే అనుసంధానించి ఇచ్చే అవకాశం ఉంది.

### బీమా కమీషన్ తగ్గిపోతోంది

#### ఏజెంట్ల ఆందోళన

అందరికీ బీమాను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో వ్యక్తిగత జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ని ప్రభుత్వం సున్నా శాతానికి చేర్చింది. సెప్టెం బరు 22 నుంచి అమల్లోకి వచ్చిన ఈ మార్పుల కారణంగా, బీమా ప్రీమియాలపై సగటున 15-18% భారం తగ్గి, పాలసీ దారులకు ప్రయోజనం కలుగుతోంది. ఇదే సమయంలో బీమా సంస్థలకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) వెసులుబాటు రద్దు య్యింది. దీంతో తమ లాభాల్లో కొంత వదులుకోవాల్సి వస్తున్నం దున, కంపెనీలు ప్రత్యామ్నాయాన్ని ఆలోచిస్తున్నాయి. బీమా సలహాదార్లు, ఏజెంట్లు, కార్పొరేట్ బ్రోకర్లకు ఇచ్చే కమీషన్‌లో కోత విధించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇప్పటికే కొన్ని కంపెనీలు అక్టోబరు 1 నుంచి విక్రయించే రిటెయిల్ పాలసీలపై కమీషన్‌ను 15-18% వరకు తగ్గించాయి. టర్మ్ పాలసీలు, యూనిట్ ఆధారిత బీమా పాలసీలు (యులిప్), యాన్యుటీ పథకాలపైనా ఈ కమీషన్ కోత వర్తింప చేస్తున్నాయి. దీంతో బీమా సలహాదారులు తమ ఆదాయంలో గణ నీయమైన కోత పడుతోందని పేర్కొంటున్నారు. జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల ఫెడరేషన్ ఇంటిగ్రేటెడ్ (జీఐఏఎఫ్ఐ) ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తోంది. బీమా నియంత్రణ సంస్థ, ఆర్థిక మంత్రిత్వ శాఖను సంప్రదించి, బీమా సంస్థల నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చేయాలని కోరుతోంది.

## క్యాష్ ఆన్ డెలివరీకి అదనపు ఛార్జీలు.. కేంద్రం సీరియస్



ఈ మధ్య ఆన్‌లైన్ షాపింగ్‌కు గిరాకీ పెరుగుతోంది. ఇలా కొనుగోలు చేసే వస్తువులకు ఆన్‌లైన్ పేమెంట్‌తో పాటు క్యాష్ ఆన్ డెలివరీ సదుపాయం కూడా ఉంటుంది. అయితే, ఇటీవల కొన్ని ఈ-కామర్స్ సంస్థలు క్యాష్ ఆన్ డెలివరీలకు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీంతో కేంద్రం ఆగ్రహించింది. అలాంటి సంస్థలపై దర్యాప్తు ప్రారంభించినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషీ వెల్లడించారు. ఈ-కామర్స్ సంస్థలు వసూలు చేస్తోన్న ఛార్జీలపై ఓ యూజర్ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్ట్ చేశారు. "వర్షాల సమయంలో ఫుడ్ డెలివరీ యాప్‌లు విధించే ఫీజులను పక్కనబెట్టండి. ఈ-కామర్స్ వేదికలు మరో షాకిస్తున్నాయి. ఆఫర్ హ్యాండ్లింగ్ ఫీజు (కంపెనీ ప్రకటించిన డిస్కౌంట్లకు), పేమెంట్ హ్యాండ్లింగ్ ఫీజు, ప్రొటెక్ట్ ప్రామిస్ ఫీజు అంటూ ఏవేవో ఛార్జీలు వసూలుచేస్తున్నాయి. ఇకపై యాప్ స్క్రోల్ చేస్తున్నందుకు కూడా ఫీజులేస్తారేమో" అంటూ సదరు నెటిజన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ పోస్ట్‌కు కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీ స్పందించారు. "క్యాష్ ఆన్ డెలివరీ ఆప్షన్ ఉపయోగించుకు న్నప్పుడు కొన్ని ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు వినియోగదారుల వ్యవహారాల విభాగానికి ఫిర్యాదులు వచ్చాయి. ఇది వినియోగదారులను తప్పుదోవ పట్టించి, దోపిడీ చేసే చీకటి విధానమే. దీనిపై ఇప్పటికే దర్యాప్తును ప్రారంభించాం. అలాంటి ప్లాట్‌ఫామ్‌లను గుర్తించి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటాం. భారత్‌లో వేగంగా విస్తరిస్తోన్న ఈ-కామర్స్ రంగంలో పారదర్శకత, న్యాయమైన విధానాలను కొనసాగించేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉంది" అని కేంద్రమంత్రి వెల్లడించారు.

## ఎలాన్ మస్క్ దెబ్బ

### నెట్‌ఫ్లిక్స్ మార్కెట్ విలువ పతనం



నెట్‌ఫ్లిక్స్‌ను బాయ్‌కాట్ చేయాలన్న ఎలాన్ మస్క్ పిలుపుతో సంస్థపై భారీ ప్రభావం పడింది. నెట్ ఫ్లిక్స్ మార్కెట్ విలువ ఏకంగా 15 బిలియన్ డాలర్ల మేర తగ్గింది. కేవలం రోజున్నర వ్యవధి లో కంపెనీ షేర్ల ధర 4.3 శాతం మేర తగ్గిపో యింది. ఏప్రిల్ తరువాత ఈ స్థాయిలో షేరు ధర పడిపోవడం ఇదే తొలిసారి పిల్లల భద్రత కోసం నెట్‌ఫ్లిక్స్‌ను బాయ్‌కాట్ చేయాలని మస్క్ పిలుపు నిచ్చారు. నెట్‌ఫ్లిక్స్‌లో డెడ్ ఎండ్ పారానార్మల్ పార్క్ అనే షోపై ఆగ్రహంతో ఈ నిర్ణయం తీసు కున్నారు. షోలో ఓ టీనేజర్‌ను ట్రాన్స్‌జెండర్‌గా చూపించడంపై మస్క్ అభ్యంతరం వ్యక్తం చేశా రు. తాను ఇప్పటికే తన సబ్‌స్క్రిప్షన్‌ను రద్దు చేసు కున్నట్టు తెలిపారు. పిల్లల కోసం నెట్‌ఫ్లిక్స్‌ను బాయ్‌కాట్ చేయాలని అన్నారు. దీంతో, నెట్టింట క్యాన్సిల్ నెట్‌ఫ్లిక్స్ ట్రెండ్ మొదలైంది. జనాలు తమ సబ్‌స్క్రిప్షన్‌ను రద్దు చేసుకున్నామంటూ స్క్రీన్ షాట్స్‌ను పోస్టు చేశారు. దీంతో, స్వల్ప వ్యవధిలోనే సంస్థ షేరు విలువ ఏకంగా 2 శాతం మేర పతనమైంది. వాస్తవానికి ఈ షో 2023లోనే నిలిచిపోయింది. అయితే, అందు లోని కొన్ని క్లిప్స్ ఇటీవల మళ్లీ వైరల్ అయ్యాయి. ఇలాంటి షోలకు ట్రాన్స్‌జెండర్ వోక్ ఎంజెడానే కారణమని జనాలు దుమ్మెత్తిస్తారు. మస్క్‌కు కూడా ఈ పోస్టులకు ప్రాధాన్యం ఇచ్చారు. మరో వైపు, ఈ షో రూపకర్త హామిష్ స్టీల్‌పై జనాల దృష్టి మళ్లింది. ఇటీవల హత్యకు గురైన చార్లీ కర్క్ ఓ నాజీ అంటూ ఆయన పేర్కొనడంపై జనా లు మండిపడ్డారు. ట్రాన్స్‌జెండర్ అయిన హామిష్ తమ వామపక్ష, వోక్ ఎజెండాను ముందుకు తో స్తున్నారని అగ్గిమీద గుగ్గిలమయ్యారు. ఈ క్రమం లో జనాగ్రహం నెట్‌ఫ్లిక్స్‌పై మళ్లింది. అయితే, ఈ వివాదంపై నెట్‌ఫ్లిక్స్ ఇప్పటివరకూ స్పందిం చలేదు. అయితే, గతంలోనూ సంస్థ ఇలాంటి కాంట్రవర్సీలను ఎదుర్కొంది.

## వాట్సాప్ యూజర్లకు గుడ్‌న్యూస్

### త్వరలో అందుబాటులోకి డయలర్ హబ్ ఫీచర్..!



ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫారమ్ వాట్సాప్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ప్రపంచవ్యా ప్తంగా కోట్లాది మంది మెటా కంపెనీ యాప్‌ను ఉప యోగిస్తున్నారు. వాట్సాప్‌కు 3.5 బిలియన్లకుపైగా యూజర్లు ఉన్నారు. మేసేజింగ్, ఫొటోలు, వీడియో లు, వాయిస్ కాల్స్, వీడియో కాల్స్, మనీ ట్రాన్స్‌ఫర్ ఫీచర్స్ ఉన్నాయి. అదే సమయంలో ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫీచర్స్‌ను తీసుకువస్తూ యూజర్లను ఆకట్టు కునే ప్రయత్నం చేస్తున్నది. తాజాగా మరో ఫీచర్‌ను తీసుకురాబోతున్నది. ఈ డయలర్ హబ్ ఫీచర్ సాయంతో కాంటాక్ట్ నంబర్ సేవ్ చేసుకునే వీలు కల్పి స్తున్నది. అలాగే ప్రత్యేకంగా చాట్ విండోను సైతం ఓపెన్ చేయాల్సి అవసరం ఉండదు. చాలామంది తమ పనులపై ఎవరికైనా వాట్సాప్ కాల్ చేయాల నుకున్నప్పుడు ప్రస్తుతం నంబర్ సేవ్ చేసు కొని మాట్లా డుతుంటారు. కొత్త వ్యక్తులకు ఎక్కువ ఫోన్లు చేయా ల్సిన వచ్చిన సమయంలో ప్రతిసారీ కాంటాక్ట్ నంబ ర్‌ను సేవ్ చేయాల్సిన ఇబ్బంది ఉంది. అదే సమ యంలో మొబైల్ కాంటాక్ట్ లిస్ట్ భారీగా పెరుగుతుంది. వాట్సాప్ తీసుకువస్తున్న కొత్త అప్‌డేట్‌తో మీరు ఇకపై ఎవరికైనా కాల్ చేయడానికి చాట్‌ను ఓపెన్ చేయా ల్సిన అవసరం గానీ.. నంబర్‌ను సేవ్ చేయాల్సిన పని ఉండదు. ఆండ్రాయిడ్, ఐవోఎస్ యూజర్ల కోసం కొత్త కాల్ హబ్ అన్ని కాలింగ్ ఫీచర్స్‌ను ఒకే చోటుకు తీసుకువస్తున్నది వాట్సాప్. యూజర్లు ఇకపై వేర్వేరు స్క్రీన్‌లకు నావిగేట్ చేయకుండా కాల్స్‌ను చేయొచ్చు. కాల్ షెడ్యూల్ పెట్టొచ్చు. డయలర్‌ను ఉపయోగించవచ్చు. కొత్త కాల్స్ ట్యాబ్ ఇప్పుడు ఏకీకృత ఇంటర్‌ఫేస్‌ను కలిగి ఉంది. ఇక్కడి నుంచే యూజర్లు నేరుగా కాల్ చేసుకోవచ్చు. కాల్స్‌ను కాల్‌లను షెడ్యూల్ చేయడంతో పాటు డయలర్ నుంచి నంబర్‌కి డయల్ చేయొచ్చు. ఈ మార్పు కాలింగ్‌ను వేగంగా, సులభతరంగా ఉండనున్నది. యూజర్లు మొదట కాల్స్ బటన్‌పై క్లిక్ చేయాల్సి. ఆ తర్వాత కుడివైపున పైన ప్లస్ గుర్తు కనిపిస్తుంది. ఇందులో న్యూ కాల్ లింక్, కాల్ ఏ నంబర్, న్యూ కాంటాక్ట్, షెడ్యూల్ కాల్స్ ఆప్షన్ కనిపిస్తాయి. ఇందులో ఇందులో కాల్ ఏ నంబర్‌పై క్లిక్ చేస్తే డయలర్ ఓపెన్ అవుతుంది. ఏ నంబర్‌కు అయితే ఫోన్ చేయాలనుకున్నారో ఆ నంబర్ నెంబర్‌ను ఎంటర్ చేసి కాల్ చేయవచ్చు. కాల్‌ను సైతం షెడ్యూల్ చేసుకునే వీలుంటుంది. కొత్త షెడ్యూలింగ్ ఫీచర్ ముందుగానే కాల్‌లను ప్లాన్ చేసుకోవడానికి, చాట్ ద్వారా వివరాలను పంచుకోవడానికి అనుమతి ఉంటుంది. ఇక బిజినెస్ అకౌంట్స్ ఇప్పుడు వెరిఫికేషన్ బ్యాడ్జ్ అందుకుంటాయి. ఖాతా నిజమైనదా? కదా? అని యూజర్లు సులభంగా గుర్తించేందుకు వీలుంటుంది. ఈ ఫీచర్ మోసాల బారినపడకుండా కాపాడుతుంది. కొత్త కాల్ హబ్ ఫీచర్ కాలింగ్‌ను సులభతరం చేస్తుంది.

## బంగారం ధర మరింత పైకి

బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడం తో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కార ణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (అక్టోబర్ 5న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 19, 400కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 09, 450కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 19, 550కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రా ములకు రూ. 1, 09, 600కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజ యవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 19, 400కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 09, 450కి చేరింది వెండి ధరలు నిన్నటితో పోల్చు కుంటే వంద రూపాయిల మేర తగ్గాయి.



# సంపాదకీయం

## రాహుల్ అజ్ఞానానికి పరాకాష్ట !

విదేశాలకు వెళ్లడం..అక్కడ భారత్ పాలకులపై దుమ్మెత్తి పోయడం,ప్రజాస్వామ్యం అపహాస్యం అవు తోందని గగ్గోలు పెట్టడం కాంగ్రెస్ ఎంపి, విపక్షనేత రాహుల్ గాంధీకి బాగా అలవాటయిన కార్యక్రమం. విదేశీ గడ్డపై నుంచి దేశంపై దుమ్మెత్తి పోయడం అలవాటు చేసుకున్న నేతగా బహుళ ప్రచారం పొందు తున్నారు. విదేశీయతను పుణికి పుచ్చుకున్న అపరమేధావిగా నిరూపించుకుంటున్నారు. బిజెపిని విమర్శించినప్పుడల్లా ఆర్ఎస్ఎస్ భావజాలం అంటూ విమర్శలు చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం గురించి తెలిసి ఉంటే రాహుల్ ఇలా మాట్లాడరు. ఇకపోతే తమ పాలనలోనే భారతదేశం బాగా పరిఢ విల్లిందని, ఇతరుల అంటే బిజెపి పాలనలో దేశం సర్వనాశనం అవుతోందని, ఆర్ఎస్ఎస్, బిజెపిలు కలిసి దేశాన్ని నాశనం చేస్తున్నాయని ఆయన చేస్తున్న విమర్శలు అజ్ఞానానికి పరాకాష్టగా చూడాలి. నిజానికి ఈ దేశంలో రాహుల్‌కు ఉన్న అర్హత ఏమిటి. కేవలం రాజీవ్ గాంధీ తనయుడుగానే ఆయనకు స్థానం ఉంది. అంతకు మించిన రాజకీయ ప్రస్థానం ఆయనకు లేదు. వారసత్వ రాజకీయాల్లో పార్టీ అధ్యక్షుడిగా, ఎంపిగా వెలగబెడుతున్న రాహుల్ భారత్ ఔన్నత్యం, గొప్పతనం గురించి తెలియని అజ్ఞానిగా భావించాలి. అధికారం కల్ల అని తెలుసుకోవడంతో ఏదేదో మాట్లాడుతున్నారు. అడ్డగోలు విమర్శలు చేస్తున్నారు. బంగ్లాదశ్, నేపాల్ లాంటి ఆందోళనలు మనదేశంలోనూ రావాలని కోరుకుంటున్నారా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. వసుదైక కుటుంబ, సర్వేజనా సుఖినో భవంతు అన్న ఆర్యోక్తి మన మట్టిలో పుట్టిన అత్యున్నత మానవాతా వాద విలువలకు అద్దంపట్టేవి.. కానీ ఇవేవీ తెలియకుంటా ఏదోఒక చిన్న దేశానికి వెళ్లడం అక్కడ భారత్‌లో పాలన సరిగా లేదని, ఇక్కడ ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టి పోతోందని గొంతు చించుకుంటున్నారు. ఈ దేశంలో ప్రజలు ఎంతో ఉన్నతంగా ఆలోచించి కాంగ్రెస్‌ను ఆదరించారు. అది ఎన్ని దేశద్రోహ పనులు చేసినా వెనకేసు కొచ్చారు. ఎమర్జెన్సీతో భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అలాంటి పార్టీలో ఉంటూ ప్రజా స్వామ్యం గురించి, ఓట్ చోరీ గురించి గొంతు చించుకుంటున్నారు. అంతకు మించి ఆర్ఎస్ఎస్ గురించి అవాకులు చవాకులు పేలుతన్నారు. నిజానికి రాహుల్ భారతీయత కలిగిన నేత అయితే ఆర్ఎస్ఎస్ గరించి తెలుసుకుని ఉండేవారు. ఈదేశం కోసం, దేశ పటిష్టత కోసం, దేశం సర్వతో ముఖోన్నతి కోసం అహరహరం శ్రమిస్తున్న ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్. దాని గురించి తక్కువ మాట్లాడే వారు చరిత్ర హీనులు కాకతప్పదు. హిందూ సంస్కృతి నశిస్తే హిందూ సమాజమే ఉండదు. ప్రపంచానికి నాగరిక తను నేర్పిన దేశం కేవలం హిందూమతం, భారతదేశం మాత్రమే. ఎన్నోదాడులను, మత దురాచారా లను, మతమార్పిడులను తట్టుకుని కూడా భారత్ ఇవాళ ప్రపంచానికి వెలుగుదివిటీగా సాగుతోంది. ఆర్ఎస్ఎస్ శతవసంతాల వేళ విదేశీ గడ్డపై నుంచి ఆర్ఎస్ఎస్ గురించి చేసిన ప్రేలాపనలు ఎంతమాత్రం సహించ రానివి. ఎన్నో దాడులు, బలిదానాలు, మతమార్పిళ్ల నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం ప్రతి హిందువు కర్తవ్యం అంటూ డాక్టర్ కేశవ బలిరాం హెడ్గేవార్ వంద సంవత్సరాల క్రితం స్థాపించిన 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' నేడు భారతదేశ చరిత్రను పునర్లిఖించే క్రమంలో ఉన్నది.1925 విజయదశమి రోజున నాగపూర్‌లో హెడ్గేవార్ స్థాపించిన ఈ సంస్థ దినదిన ప్రవర్థమానమై దేశ ఐక్యతకు, ప్రపంచ శాంతికి పాటుపడుతోంది. 'నమస్తే సదా వత్సలే మాతృ భూమే' ఇది ఆ సంఘ్ ప్రాణగీతం.తల్లి భరతమాతను ఈ ప్రపంచానికే విశ్వగురువుగా నిలబెట్టాలన్నది ఆరెస్సెస్ ఏకైక లక్ష్యం. అందుకోసం ప్రతి భారతీయుడినీ, ముఖ్యంగా యువతను దేశ నిర్మాణంలో పాలు పంచుకునేలా చేయాలన్నదే తపనతో పనిచేస్తున్న ఏకైక సంస్థ అనడంలో ఎలాంటి అనుమానాలు లేవు. స్వాతంత్య్ర పోరాటంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పాలుపంచుకోలేదనేది చరిత్ర తెలియని దేశ వ్యతిరేకుల ఆరోపణ. స్వాతంత్య్రం కోసమే దేశ భక్తులను సంఘ్ తయారు చేసింది. హెడ్గేవార్ 1921, 1931లో జైలు నిర్బంధానికి గురయ్యారు. వార్ధాలో హెడ్గేవార్‌ను కలుసుకున్న గాంధీజీ సంఘ్ క్రమశిక్షణను ప్రశంసించిన విషయం తెలుసుకుంటే మంచింది. దేశం పెను ప్రమాదాలు, విపత్తులు ఎదుర్కొన్నప్పుడు స్వయం సేవకులు తమ ప్రాణాలు కూడా లెక్క చేయకుండా ప్రజలకు సేవలందిస్తోంది. పాక్, చైనాలతో భారత్ యుద్ధం చేసిన సమయంలో భారత సైన్యానికి అండగా నిలబడ్డ సంస్థ కూడా ఆర్ఎస్ఎస్ అని రాహుల్ తెలుసుకుంటే మంచిది. దేశ విభజన, పంజాబ్, బెంగాల్ ప్రాంతాల్లోని హింస, దోపిడీ, అత్యాచారాలను నిలువరించడం, వలస వచ్చిన శరణార్థు లకు శిబిరాల ఏర్పాటు, కరువు సమయం లో నిత్యావసర వస్తువులను అందించడం వంటి చర్యల ద్వారా సంఘ్ చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. 1977 నాటి దివిసీమ ఉప్పెనకు బలైన 20వేల మంది మృతదేహాల ను, పశువుల కళేబరాలనూ ఖననం చేసిన ఘనత సంఘ కరసేవకులదే. 1975 నాటి ఎమర్జెన్సీ సమయం లో జైలుకు వెళ్లిన వారిలో అనేకులు స్వయం సేవకులు ఉన్నారు. అవివేకంతో కూడిన అభ్యాసం కంటే జ్ఞానం మేలు. జ్ఞానం కంటే ధ్యానం ఉత్తమం. ధ్యానం కంటే కర్మఫల త్యాగం మంచిది. ఆ త్యాగం వల్ల మనశ్శాంతి కలుగుతుంది.' అని భగవద్గీత శ్లోకం భావం. ప్రపంచవ్యాప్తంగా వివిధ ఆశయాలతో కూడిన అనేక సంస్థలు ఉన్నాయి. అయితే వందేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ త్యాగాలకు సాటిరాగల మరో సంస్థ లేదనే చెప్పాలి. ఎందుకంటే ఆయా సంస్థలకు స్వలాభాపేక్ష ఉంది. కానీ ఆర్ఎస్ఎస్‌కు మాత్రం దేశ హితమే స్వార్థంగా ఉంది. వేల సంవత్సరాల భారతీయ సామాజిక విలువలే ఆలంబనగా, సామాజిక జీవనంలో ఏర్పడిన లోటుపాట్లను అధిగమిస్తూ, జీవన విధానంలో దృఢత్వం, సమాజం కోసం అంకితమైన వ్యక్తిత్వం తో ఓ విలక్షణమైన కార్యదీక్ష కలిగిన క్రమశిక్షణాయుత సమూహం ఆరెస్సెస్ సొంతం. అందుకే, కాలగమ నంలో అవరోధాలను, అణచివేతలను అధిగమిస్తూ... ప్రతికూల పరిస్థితుల్లో సైతం తన ప్రాబల్యాన్ని విస్తరిస్తూ, భారతీయ సంస్కృతిలోని సనాతన మూలాల నుంచి జాతీయవాద భావనతో ఆవిర్భవించి, మానవతా వాదాన్ని ఆవిష్కరిస్తోంది. దేశభక్తి అంటే జెండా ఎగరేయడం, దేశభక్తి గీతాలు పాడడం, ఐక్యత ప్రతిజ్ఞ చేయడం కాదని, ఈ స్ఫూర్తి మన ప్రవర్తనలో ప్రతిబింబించి, సమాజంలో పరివర్తనకు బీజాలు వేయాలన్నది ఆరెస్సెస్ లక్ష్యం. సమాజంలో అన్ని వర్గాల ప్రజలతో అరమరికలు లేకుండా కలిసి పనిచేసే అలవాట్లను ఆర్ఎసెస్ నేతలు ప్రేరేపించారు. ఈ స్ఫూర్తి కారణంగానే వందలాది సంఘ్ ప్రేరేపిత సంస్థలు భారతదేశ మంతటా పనిచేస్తున్నా ఎక్కడా అవినీతి, బంధుప్రీతి ఆరోపణలు చెలరేగడం కనిపించదు. పైగా, వాటి పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం స్పష్టంగా కనిపిస్తుంది. కులం, వర్గం, మతం, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు సమైక్యంగా ఉండాలని మాటలు చెప్పడం కాకుండా, ఆచరణలో ఆ విధంగా జీవించే వాతావరణం ఏర్పాటు చేయడంలో ఆరెస్సెస్‌ను మించిన మరో సంస్థ లేదని చెప్పవచ్చు. అందుకే రాజకీయాల పరిధిని మించి చూడలేని రాహుల్ లాంటి వారికి ఆరెస్సెస్ కార్యపద్ధతి అర్థం కాదు. దేశ ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చూస్తేనే ఈ సంస్థ సిద్దాంతం అవగతమవుతుంది. ఆవిర్భావం నుంచి రాజకీయ అధికారం కోసం కాకుండా 'వ్యక్తి నిర్మాణం' కేంద్రంగా, ప్రజలందరి శ్రేయస్సు కోసం ఆరెస్సెస్ పనిచేస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు సహాయం చేయడానికి, సహాయ కార్యక్రమాలను నిర్వహించడానికి, పేద పిల్లలకు విద్య, వైద్య సదుపాయాలు అందించడానికి, వృద్ధులకు సేవ చేయడానికి స్వయం సేవక్‌లు అందించే సేవలలో వివక్ష మచ్చుకైనా కనిపించదు. ఇంతటి ఉదాత్త ఆశయంతో పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ పట్ల ఏహ్య భావంతో రాహుల్ నోరు పారేసుకుంటున్నారు. బిజెపితో కలిసి అని నిందిస్తున్నారు. ఇలాంటి నిందలతో అధికారంలోకి రావాలనుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం అని తెలుసుకోవాలి.

# విదేశీ విద్యార్థులపై ట్రంప్ కొరడా

**◆ పరిమిత సంఖ్యలోనే విద్యార్థులకు అడ్మిషన్లు ◆ యూనివర్సిటీలకు హుకూం జారీచేసిన వైట్‌హౌజ్**

వాషింగ్టన్,అక్టోబర్2(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో హుకూం జారీచేశారు. విదేశీ విద్యార్థుల రాకపై ఆంక్షలు లాంటి కత్తి పెట్టారు. పరిమిత సంఖ్యలోనే వారిని అనుమతించాలని యూనివర్సిటీలను ఆదేశించారు. అమెరికా ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల అడ్మిషన్లను పరిమితం చేయాలని వైట్ హౌజ్ విశ్వవిద్యాలయాలకు తేల్చిచెప్పింది. ఈమేరకు ప్రతిపాదించిన నిబంధనలను మెమో రూపంలో దేశంలోని ప్రధాన యూనివర్శిటీలకు పంపింది. ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల సంఖ్యపై పరిమితి, జాతి, లింగ ఆధారిత నియామకాలు నిలిపివేయడం, విద్యార్థుల అడ్మిషన్ సమయంలో కచ్చితంగా ప్రామాణిక పరీక్ష నిర్వహించడం వంటివి చేపడితేనే ప్రభుత్వ నిధుల కేటాయింపులో ప్రాధాన్యం లభిస్తుందని వెల్లడించింది. ఈ నిబంధనలను అంగీకరించిన విశ్వవిద్యాలయాలు ప్రభుత్వం నుంచి వచ్చే లబ్దిని పొందవచ్చని ఆ లేఖలో వెల్లడించారు. వీటిల్లో విద్యార్థులకు ప్రభుత్వ రుణాలు, గ్రాంట్లు, కాంట్రాక్టులు, రీసెర్చి నిధులు, విదేశీ స్కాలర్స్‌కు వీసా అనుమతులు, ట్యాక్స్ కోడ్‌లో ప్రాధాన్యం వంటివి పొందవచ్చని పేర్కొంది. అమెరికాలో ఉన్నతవిద్యను పునర్ వ్యవస్థీకరించి తమ భావజాలానికి అనుకూలం గా



మార్చుకోవడానికి ట్రంప్ కార్యవర్గం చేస్తున్న మరో యత్నంగా దీనిని భావిస్తున్నారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయం ప్రభుత్వంతో 500 మిలియన్ డాలర్ల డీల్ చాలా దగ్గరగా ఉందని పేర్కొన్నారు. వైట్‌హౌస్ నుంచి లేఖలు అందుకొన్న వాటిలో అమెరికాలోని ఎంఐటీ సహా ప్రముఖ విశ్వవిద్యాలయాలు మొత్తం ఉన్నాయి. ఈ క్రమంలో విదేశీ వీసాలపై వచ్చే విద్యార్థుల సంఖ్య 15 శాతానికి మించి ఉండకూడదు. ఒకే దేశం నుంచి వచ్చిన విద్యార్థుల సంఖ్య 5 శాతానికి మించకూడదు. విదేశాల నుంచి అందే నిధుల వివరాలను బహిర్గతం చేయాలి. విద్యార్థుల అడ్మిషన్, ÷నాన్షియల్ ఎయిడ్ సమయంలో లింగ, జాతి, జాతీయత, రాజకీయ భావజాలం, జెండర్ ఐడెంటిటీ, లైంగిక ఆకర్షణ, మతపరమైన అంశాలు పరిగణనలోకి తీసుకోకూడదు. అండర్ గ్రాడ్యుయేట్ దరఖాస్తుదారులు కచ్చితంగా ప్రామాణిక పరీక్షను పూర్తిచేయాల్సిందే. విద్యా స్వేచ్ఛను కాపాడే విధానాలు అమలుచేయాలి. సంప్రదాయవాద ఆలోచన సరళిని ఇబ్బందిపెట్టే, దాడులకు పాల్పడే యూనిట్స్‌ను తొలగించడం వంటివి ఉన్నాయి. విద్యాలయాలను ఇబ్బందిపెట్టేలా రాజకీయ ప్రదర్శనలు, విద్యార్థులను లేదా గ్రూపులను వేధించకుండా చర్యలు చేపట్టాలి. ఉద్యోగులు అధికారిక విధుల సమయంలో రాజకీయ ప్రసంగాలు, చర్యలకు దూరంగా ఉండాలి. బాత్‌రూమ్‌లు, లాకర్ రూమ్‌లు లింగ ఆధారంగా వేర్వేరుగా ఉండాలి. హార్డ్‌సైన్స్ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉచిత ట్యూషన్ ఫీజ్, ప్రోత్సాహకం కింద 2 మిలియన్ డాలర్లు మించి ఇవ్వాలని ప్రతిపాదించారు. ఈ నిబంధనలు ఏమేరకు అమలుచేస్తున్నారనే అంశాన్ని జస్టిస్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్స్‌ను సమీక్షించి తెలుసుకొంటుంది. వీటిని ఉల్లంఘిస్తే ప్రభుత్వ లబ్దిని రెండేళ్లపాటు ఆపేస్తారు.

## దేశ ఔన్నత్యం నిలబెడుతున్న మోడీ

**- విదేశాల్లో భారత్ పరువు తీస్తున్న రాహుల్**

**- రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి ఎంపి కంగనా**



న్యూఢిల్లీ,అక్టోబర్2(ఆర్ఎన్ఎ): ప్రజాస్వామ్యంపై జరుగుతోన్న దాడి భారత్‌కు పొంచిఉన్న ముప్పు అని కొలంబియా పర్యటనలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా పార్టీ ఘాటుగా స్పందించింది. ఇతర దేశాల్లో భారత్‌ను అవమానించడమే రాహుల్ పనని..దేశ ప్రజలను నిజాయితీ లేనివారిగా ఆయన చిత్రీకరిస్తున్నారని బాలీవుడ్ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడూ భారత్‌ను విమర్శించే కాంగ్రెస్ నేతను చూసి.. దేశ ప్రజలు అవమానకరంగా భావిస్తున్నారని అన్నారు. ప్రధాని మోదీ విదేశాల్లో దేశ ఖ్యాతిని పెంచుతుంటే..దానిని ఎలా తగ్గించాలా అని రాహుల్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇటువంట పనులు చేయడం వల్ల ప్రజలకు వారిపై ఉన్న నమ్మకం పోయిందన్నారు. భాజపా నేత ప్రదీప్ భండారీ సైతం రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. భారతదేశాన్ని, దాని పురోగతిని ద్వేషించే వ్యక్తి మాత్రమే విదేశాలకు వెళ్లి దేశాన్ని అవమానిస్తాడని అన్నారు. ఇదే మనస్తత్వంతో గత 70 ఏళ్లుగా కాంగ్రెస్ పాలకులు దేశ అభివృద్ధిని అడ్డుకున్నారని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం చూసి..అసూయతో రాహుల్ ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. ఆయన ఎప్పటికీ భారత్‌ను వ్యతిరేకించే నేతగానే మిగిలిపోతారన్నారు. ప్రస్తుతం కొలంబియా పర్యటనలో ఉన్న రాహుల్ ఈఐఏ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

## భారత్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి

**కొలింబియా పర్యటనలో రాహుల్ వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,అక్టోబర్2:** నరేంద్ర మోడీ పాలనలోని భారత్‌లో ప్రజాస్వామ్య దాడులు జరుగుతున్నాయంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. దేశానికి అత్యంత ప్రమాదకరమైనది ఏదైనా ఉందంటే అది దేశంలో ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడేనంటూ మండిపడ్డారు. కొలంబియా పర్యటనలో ఉన్న ఆయన ఈఐఏ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారత్‌లో ఎన్నో మతాలు, కులాలు, సంప్రదాయాలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రతిఒక్కరికీ చోటుకల్పిస్తుంది. కానీ ప్రస్తుతం ఈ వ్యవస్థ ముప్పేటదాడిని ఎదుర్కొంటోందన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ.. ఇంధన వినియోగంలో వచ్చిన మార్పులతో అనేక సామ్రాజ్యాల సృష్టి జరుగుతూవస్తోంది. బ్రిటిష్‌వారు ఆవిరి యంత్రం, బొగ్గుపై నియంత్రణ సాధించారు. తర్వాత వారు సూపర్‌పవర్‌గా మారారు. ఆ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడి 1947లో మేం స్వాతంత్య్రం సాధించుకున్నాం. పెట్రోల్ వినియోగం పెరిగింది. ఆ క్రమంలో అమెరికన్ల పట్టుపెరిగింది. ప్రపంచం ఇప్పుడు ఎలక్ట్రిక్ మోటార్ వైపు మళ్లుతోంది. ఇప్పుడు పోటీ అమెరికా, చైనా మధ్య నెలకొని ఉంది. ఈ విషయంలో చైనానే ముందుంది. చైనాకు భారత్ పొరుగుదేశం. అమెరికాకు మిత్రదేశం. ఈ రెండు దేశాలు పోటీపడుతుంటే మధ్యలో మేం ఉన్నాం. చైనాకంటే భారత్ జనాభా ఎక్కువ. ఆ దేశంలో కేంద్రీకృత వ్యవస్థ ఉంది. ఇండియాలో వికేంద్రీకృత, వైవిధ్య వ్యవస్థ ఉంది. అది సంక్లిష్టంగా ఉంటుంది. చైనాతో పోల్చుకుంటే భారత్‌కున్న సామర్థ్యాలు భిన్నమైనవి. మా దేశం అధ్యాత్మిక, సైద్ధాంతిక సంప్రదాయాలను కలిగిఉంది. అవి ఈనాటికీ ఆచరణీయమైనవి. చైనాలాగా భారత్ తన ప్రజలను అణచి వేయదని రాహుల్ వ్యాఖ్యలు చేశారు.భారత్‌లో ఆర్థిక వృద్ధి ఉంది. అయితే మాది సేవల ఆధారిత ఆర్థిక వ్యవస్థ. కానీ ఉత్పత్తి భారీ స్థాయిలో లేకపోవడంతో ఉద్యోగాల కల్పన ఆశించినస్థాయిలో లేదు. చైనా అప్రజాస్వామిక వాతావరణంలో ఉత్పత్తి చేస్తోంది. కానీ మాకు ప్రజాస్వామ్య వ్యవస్థే ఉండాలి. అలాంటి వ్యవస్థను అభివృద్ధి చేయడమే సవాలని పేర్కొన్నారు.



# నిష్కామక కర్మ !

**తిరుమల, సెప్టెంబర్26:** యవ్వనంలో ఉంటే ముసలితనం వచ్చేస్తుందని భయపడతాం. ధనవంతులమైతే అనుకోకుండా పేదవాళ్లమై పోతామేమో అని భయపడతాం. ఏ స్థితిలోనూ భయం కలిగించనిది ఒకే ఒక్కటి. అదే వైరాగ్యం. 'నాకు అక్కర్లేదు!' అనుకునే వాడు ఉన్నంత నిర్భయంగా మరెవ్వడూ ఉండడు. 'నాకిది కావాలి!' అనుకుంటే వంద రకాల తాపత్రయాలు పడాల్సిందే. శివుడు మన్మథుని గర్వాన్ని నిర్మూలనం చేశాడు. మనం కూడా శివ భక్తులమై సంసారంలో ఉంటూనే కామవాంఛలను జయించాలి. అది గ్రహిస్తే యాభై ఏళ్లు దాటే సరికి కాస్త నెమ్మదిగా వైరాగ్య మార్గంలో పడతాం. అప్పుడు నిర్భయంగా ఉండగలుగుతాం. జీవితంలో ఏదైనా భయం కలిగించేదే. పాండిత్యం సంపాదిస్తే, అంతకన్నా ఎక్కువ పాండిత్యం ఉన్న వాడు వస్తాడని భయపడతాం. అందంగా ఉంటే ఈ అందం దెబ్బతింటుందేమోనని భయపడతాం. ఆ గర్వాన్ని జయించాలంటే పార్వతీ పరమేశ్వరులిద్దరినీ మనం ఆశ్రయించాలి. నారదుడు మొదలుకుని ముఖ్యమైన మునులందరూ నిరంతరం భగవంతుని ధ్యానంలో గడిపారు. వారి మనః పద్మాలలో శివుడు తుమ్మెదలా విహరిస్తున్నాడు. మనమూ అలా నిరంతరం భగవంతుని ధ్యానంలో గడుపుదాం. మనస్సులో భక్తి తప్ప మరేమీ ఉండకూడదు. 'అంతా నువ్వే!' అని భగవంతుణ్ణి వేడుకోవాలి. దేశం బాగుపడటానికి, జీవితం బాగుపడటానికి ఆధ్యాత్మికతను మించిన మార్గం లేదు. శంకరాచార్యుల నుంచి వివేకానందుల వరకు ఇదే ఆచరించి చూపారు. కావాలను కుంటేనే సమస్యలు వచ్చి పడతాయి. అందువల్ల తాహతుకు మంచి కోరికలను కోరుకుంటే సమస్యలు చుట్టుముడతాయి.



## గోపాలమిత్రుల సమస్యలు పరిష్కరించాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు వినతి**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గ్రామాల్లో పాడిపశువుల అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న గోపాలమిత్రుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పెద్దపల్లి గోపాలమిత్ర సంఘం గౌరవ అధ్యక్షుడు వునుకొండ శ్రీధర్ పటేల్ ఆద్వర్యంలో ఎమ్మెల్యే విజయ రమణారావుకి ఆదివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోపాలమిత్రులను పశుసంవర్ధకశాఖలో విలీనం చేయాలనీ, సర్వీసును రెగ్యులరైజ్ చేయాలన్నారు. కనీస వేతనాన్ని రూ.24వేలకు పెంచి, ఆర్థిక భరోసా కల్పించాలన్నారు. గోపాలమిత్రుల వినతిని స్వీకరించిన ఎమ్మెల్యే విజయ రమణారావు సానుకూలంగా స్పందించారు. సంబంధిత మంత్రితో మాట్లాడి సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని గోపాలమిత్రులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర జిల్లా అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపతి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి మీసాల తిరుపతి, ఉపాధ్యక్షుడు మంద మల్లేష్, కోశాధికారి పంజాల సురేష్, కార్యదర్శి శ్రీపతి మహేష్, సూపర్వైజరులు ఎండి జానీ, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లా కలెక్టరేట్‌లో నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్‌కు రావద్దని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ ఎన్నికలు మాడల్ కోడ్ అమలులో ఉన్నందున అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎన్నికలు ముగిసే వరకు ప్రజావాణి రద్దు: కలెక్టర్ ఎం.హరిత



**ఇల్లంతకుంట, అక్టోబర్ 5(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిని తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ ఎం. హరిత ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజావాణిని రద్దు చేశామని ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని జిల్లా ప్రజలు గమనించాల్సిందిగా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## మంటగలిసిన మానవ సంబంధం.... అన్నపై తమ్ముళ్ళ హత్యాయత్నం



**మానకొండూర్, అక్టోబర్ 5 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం వన్నారంలో సొంత అన్నను తమ్ముళ్ళు హత్యకు యత్నించిన ఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బోయిని కొమురయ్య(45) అనే వ్యక్తి శనివారం తెల్లవారుజామున పొలం వద్దకు వెళుండగా పాత కక్షలతో తన తమ్ముళ్ళైన అంజయ్య, లక్ష్మణ్ ఇద్దరు మార్గమద్యంలో కాపు కాసి మరీ కొమురయ్యపై కత్తితో దాడికి పాల్పడి హతమార్చేందుకు యత్నించారు. నల్లనీళ్లకై అటుగా వెళ్లిన ఓ మహిళ కేకలు వేయడంతో నిందితులు పరారవగా తీవ్ర గాయాలపాలైన కొంరయ్యను కుటుంబ సభ్యులు 108వాహనం ద్వారా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొంరయ్య భార్య ఫిర్యాదు మేరకు నిందితులిద్దరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ బి.సంజీవ్ తెలిపారు.

## అకాల వర్షం అపార నష్టం



**ఎండపల్లి, అక్టోబర్ 05(ది క్రైమ్ న్యూస్):** అరుగలం శ్రమించి పండించిన పంట చేతికందే సమయానికి అకాల వర్షం రూపంలో రైతు పండించిన పంట నెలకొరిగి రైతుల కంట్లో కన్నీరే మిగిలించిందని మండల రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో ఆదివారం కురిసిన భారీ వర్షం వల్ల రైతులు పంట నష్టపోయమని ప్రభుత్వమే వారికి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు. మండలంలోని పలు గ్రామాలలో రైతుల పరిస్థితి దయానియంగా మారింది. పంట చేతికి అందే సమయానికి తీవ్ర నష్టం వాటిల్లిందని వాపోయారు. చర్లపల్లి గ్రామానికి చెందిన మాదాసు సతీష్ అనే రైతు 5ఎకరాల పొలం సాగు చేయగా నేడు కురిసిన భారీ వర్షానికి 3ఎకరాల వరకు పొలం నెల మట్టం అయిందని కన్నీటి పర్యంతం అయ్యారు. 20రోజులు అయితే పంట చేతికి వచ్చె సమయంలో రైతుకు తీరని నష్టం వాటిలిందని ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించి రైతును అదుకొవాలని వేడుకుంటున్నారు.

# అబద్ధాలకు మోసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ

- ◆ అడ్డగోలు హామిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది కాంగ్రెస్ ప్రభుత్వం
- ◆ కాంగ్రెస్ పార్టీ బాకి కార్డును ప్రతి గడపకు తీసుకువేళ్తాం ◆ కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరిస్తాం
- ◆ కాంగ్రెస్ మోసపూరిత పాలనకు విసిగిపోయునా ప్రజలు కేసీఆర్ పాలనను కోరుతున్నారు
- ◆ మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్

**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** అబద్దాలకు మోసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హామిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రెవంత్ సర్కారని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. అదివారం స్దానిక తిలక్ డౌన్ విజయమ్మ నిలయంలో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నాయకులు కౌశిక హరి పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బాకి కార్డును వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడం లేదని దినిపై స్దానిక ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి సమాధానం చేప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో దొంగ హామీలు ఇవ్వడ అధికారం లోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్యబట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబిడ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, 5 లక్షలు ఇస్తామని నమ్మించి మో సం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజా ల్లోకి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రె డెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, పార్టీ కార కర్తలు బాకీ కార్డును గడపగడపకూ తీసుకె ప్రజలను చైతన్యం చేయాలని పిలుపుచ్చారు. కాంగ్రెస్ పార్టీ మెసాలను విసిగిపోయున ప్రజలు తిరిగి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కి రాబోవు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. అనంతరం డివిజన్‌లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ బాకి కార్డులను అందించారు. ఈ విలేఖరుల సమావేశం లో మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు చెలకలపల్లి శ్రీనివాస్ బోడ్డు రవీందర్





బోడ్డుపల్లి శ్రీనివాస్ ఇంజపురి నవీన్ కుమార్ మేతుకు దేవరాజ్ నారాయణదాసు మారుతి నీరటి శ్రీనివాస్ మేడి సదానందం దొమ్మేటి వాసు సట్టు శ్రీనివాస్ బుర్ర వెంకటేష్ ఇరుగురాళ్ల శ్రావన్ కొడి రామకృష్ణ సారయ్య నాయక్ కోర్రీ ఓదేలు ముద్దసాని సంధ్యా రెడ్డి చింటూ కనకలక్ష్మి గుర్రం పద్మ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి క్రీ.శే. గడ్డం కాక వెంకటస్వామి జయంతి వేడుకలు

**ధర్మపురి, అక్టోబర్ 5, (ది క్రైమ్ న్యూస్):** మాజీ మంత్రి క్రీ.శే. గడ్డం కాక వెంకటస్వామి జయంతి సందర్భంగా ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆదివారం క్యాంపు కార్యాలయంలో వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాక వెంకటస్వామి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడని పేదలు, అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికే తన రాజకీయ జీవితం అంకితం చేశారని ఆయన గుర్తుచేశారు. సింగరేణి కార్మికుల పట్ల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి అమోఘం అని పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారార్థం ఆ సమయంలో ప్రధానిగా ఉన్న పీవీ నరసింహారావు ని కలసి నిధులు సమకూర్చి వేలాది కుటుంబాలకు అండగా నిలిచారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అలాగే



హైదరాబాద్‌లో గుడిసెలలో నివసిస్తున్న సుమారు 70 వేల నిరుపేద కుటుంబాలకు గృహపట్టాలు మంజూరు చేయించడం ఆయన గొప్ప సేవకు నిదర్శనం అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి విరాళాలు తీసుకోకుండా స్వంత నిధులతో అంబేద్కర్ విశ్వవిద్యాలయం నిర్మాణానికి తోడ్పడిన అరుదైన నాయకుడు కాక వెంకటస్వామి గారని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# బీసీలపై బీసీలతో దాడి చేయిస్తోండ్లు...

◆ రాజకీయ పార్టీలను భయపెట్టేలా కుల సంఘాలు ఉండాలే ◆ మంథనిని అర్థం చేసుకుంటే బీసీ రిజర్వేషన్‌లు సునాయసమే ◆ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**రామగిరి, అక్టోబర్ 05(ది క్రైమ్ న్యూస్):-** బీసీలపై బీసీలతో దాడి చేయించే సంస్కృతి హైదరాబాద్ కేంద్రంగా కొనసాగుతూనే ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. హైద్రాబాద్ లక్డికాపూల్ లోని అశోక హెూటల్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం, ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో స్థానిక సంస్థలలో బీసీలకు 42% రిజర్వేషన్లు సాధన మరియు చట్ట సభలలో బీసీలకు 50% రిజర్వేషన్లకై ఏర్పాటు చేసిన "బీసీ ప్రజా ప్రతినిధుల, వివిధ కులసంఘాల అఖిల పక్ష సమావేశంలో ఆయన పాల్గొని, బీసీ రిజర్వేషన్ల ఆవశ్యకతపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక బీసీ బిడ్డగా తాను పోరాటం చేస్తుంటే తనపై అనేక దాడులకు పాల్పడుతున్నారని, హైదరాబాద్ నుంచి హన్మంతరావు, దానం నాగేందర్, అద్దంకి దయాకర్, భట్టి విక్రమార్క, మందకృష్ణ మాదిగ లాంటి నాయకులు వచ్చి తనపై పోరాటం చేశారన్నారు. ఎవరో చెప్పిన మాటలు నమ్మి మన బీసీలపైనే పోరాటం చేస్తున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి పెద్ద పెద్ద నాయకులు వచ్చిన కేసు ఇప్పటికి బయట పడలేదన్నారు. అయితే పూలే లాంటి మహనీయుడిని అర్థం చేసుకోకపోవడం మూలంగానే ఇన్ని అనర్థాలు జరుగుతున్నాయన్నారు. మంథనిని అర్థం చేసుకుంటే బీసీ రిజర్వేషన్‌లు సాధించడం సునాయసమవుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆనాడు పూలేను గురువుగా స్వీకరించిన డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అర్థం చేసుకున్నారని, ఆ తర్వాత ఎస్సీలకు పూలే, అంబేద్కర్ అర్థం అయ్యాడే కానీ బీసీలకు అర్థం కాలేదన్నారు. పూలేను అర్థం చేసుకున్న అంబేద్కర్‌ను బీసీలకు దూరం చేసిన చరిత్ర అగ్రవర్ణాలదేనని అభిప్రాయం వ్యక్తం చేశారు. పదేండ్లుగా మంథని నియోజకవర్గంలో మహనీయులను అర్థం చేసే విధంగా ప్రయత్నాలు చేస్తుంటే కేవలం పదిశాతం మాత్రమే సాధ్యమయిందని బావిస్తున్నట్లు ఆయన తెలిపారు. అయితే కుల సంఘాల మీటింగ్‌లకు రాజకీయ నాయకులను ఆహ్వానించకూడదని, వారివారి ఏజెండాలు వాళ్లకు ఉండటం మూలంగా ఫలితం ఉండదన్నారు. పార్టీలకు భయం పుట్టించే స్థాయిలో కుల సంఘాలు ఉండాలని, అలాంటప్పుడే ఏదైనా సాధించుకోవచ్చన్నారు. రాజకీయ నాయకుల మెడలు వంచి పని చేయించుకోవాలని ఆయన ఈసందర్బంగా స్పష్టం చేశారు.





# పాత్రికేయుల సంక్షేమానికి సహకారం అందిస్తాం

◆ పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు






**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పాత్రికేయుల సంక్షేమం, ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని వారికి అండగా ఉంటానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కలిసి ఏర్పాటు చేసుకున్న నూతన ప్రెస్ క్లబ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతపురం కొత్తగా ఏర్పాటైన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ప్రభుత్వం విలేకరుల సంక్షేమం కోసం పాటు పడుతుందని అన్నారు. ప్రభుత్వం నుంచి జర్నలిస్ట్ లకు అందాల్సిన అన్ని పథకాలను వారికి అందజేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, సినీయర్ న్యాయవాది ఉప్పు రాజు, కాంగ్రెస్ నాయకులు భూత గడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, అమెరిశెట్టి సతీష్, మాజీ కౌన్సిలర్ లైశెట్టి బిక్షపతి, సీనియర్ జర్నలిస్ట్ లు కొట్టె సదానందం, రాజేందర్, అంకరి ప్రకాష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపి, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, ఉపాధ్యక్షులు తిర్రి తిరుపతి గౌడ్, బెజ్జంకి నరేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జంగిలి రాజు యాదవ్, సహాయ కార్యదర్శులు ఆర్కూట మల్లేష్ యాదవ్, కత్తెర్ల తిరుపతి యాదవ్, అనకట్ల ప్రసాద్, కార్యవర్గ సభ్యులు తిర్రి సుధాకర్ గౌడ్, మర్రి సతీష్ రెడ్డి, కొయ్యడ తిరుపతి, మాచర్ల వంశీ క్రిష్ణ, తూర్పాటి శ్రీనివాస్, నగునూరి శ్రీనివాస్, సాబీర్ పాషా, సంకె రాజు, నాగిశెట్టి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కుండపోత వర్షం... అపార నష్టం

- ◆ తెగిపడిన కరెంటు వైర్లు
- ◆ నేలకొరిగిన వరి
- ◆ బూజు పడుతున్న పత్తి
- ◆ చేతికందే దశలో నేలపాలు
- ◆ తీవ్రంగా నష్టపోయిన పలు పంటలు
- ◆ కన్నీరు పెడుతున్న అన్నదాతలు



**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గూడెం గ్రామంలో ఆదివారం నాడు కురిసిన భారీ వర్షానికి కరెంటు వైర్లు తెగి పడి సరఫరా లో అంతరాయంతో త్రుటిలో ఒక రైతు ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. పలు పంటలు పూర్తిగా నేలమట్టం అయ్యాయి. మొన్నటిదాకా పాలకులు చేసిన గాయాలకు నేడు ప్రకృతి కూడా తోడై కారం పూసింది.అల్పపీడన ప్రభావంతో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి, వరి, మిరప, మొక్కజొన్న తదితర పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. పాలు తాగే దశలో ఉన్న వరి పొలం చాప చుట్టినట్టు పడిపోవడంతో బెదిగం మహేందర్ అనే రైతు కన్నీరు పెట్టుకుంటున్నాడు. మొన్నటిదాకా యూరియా దొరకక అనేక ఇబ్బందులు పడి పంటను కాపాడుకున్నా.. ప్రకృతి పగబట్టినట్టే కన్నెర్ర చేసి తుఫాను రూపంలో వచ్చిన భారీ వర్షం మహేందర్ తో పాటు ఇంకా అనేక మంది రైతులను నట్టేట ముంచింది. నోటి కందే కూడును మట్టి పాలు చేసింది . గడ్డి గుడిసెతో కాలమెల్లదిస్తున్న మహేందర్‌కు గ్రామస్థాయి నాయకులు కూడా సహకరించకపోవడం...కనీసం ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేయకపోవడం గమనార్హం. బతుకుదెరువు కోసం నాలుగెకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఎకరానికి 20000 రూపాయల చొప్పున నాలుగు ఎకరాలకు 80000 రూపాయలు కౌలు చెల్లించి, తిరిగి పంట కోసం లక్ష రూపాయల పెట్టుబడి పెట్టినట్టు రైతు తెలిపారు. క్లౌడ్ బరస్ట్ తరహాలో వచ్చిన విపరీతమైన వర్షానికి వరి పొలం పూర్తిగా నేలమట్టమై రెండు లక్షల రూపాయల వరకు పంటనష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశాడు. కొద్ది రోజుల్లో పంట చేతికి అందుతుందని సంతోషపడేలోగానే తన ఆశలన్నీ అడియాసలు అయ్యాయని కంటనీరు పెట్టుకున్నాడు. అధికారులు నాయకులు పంట నష్టాన్ని అంచనా వేసి



ఆదుకోవాలని వేడుకుంటున్నాడు. అలాగే గ్రామంలోని వందలాది ఎకరాల్లో పత్తి పంటకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. వరుసగా కురుస్తున్న వర్షాలకు కాయలన్నీ నల్లబడి బూజు పట్టి రాలిపోతున్నాయని, పగిలిన పత్తి వర్షాలకు మొలకెత్తి ఎందుకు పనికి రాకుండా పోతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా తడిచిన పత్తిని మార్కెట్ కు తీసుకెళ్తే కనీసం



ఏరిన కూళ్లు కూడా వస్తాయో రావో అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు, నాయకులు సత్వరమే స్పందించి జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి 0ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందించే దిశగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని స్థానిక శాసనసభ్యుడు విజయ రమణారావును రైతులు కోరుతున్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా కాకా వెంకటస్వామి 96వ జయంతి వేడుకలు




**ముత్తారం.అక్టోబర్.05.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలో మాల మహానాడు నాయకుల ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి(కాకా) 96వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో జన్మించినప్పటికీ జీవితంలో గొప్పస్థాయికి ఎదిగిన మహనీయులు జి.వెంకటస్వామి కేంద్రమంత్రిగా వివిధ పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేశారని అటువంటి మహనీయులు మన ప్రాంతంలో జన్మించడం మనందరికీ గర్వకారణమని తెలంగాణ తొలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా,పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులుగా ఉన్నప్పుడు ఎన్టీపీసీ,సింగరేణి సంస్థల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. హైదరాబాద్ లో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసి పేదలకు నివాస గృహాలు ఏర్పాటు చేసిన గొప్ప నాయకులు కాకా వెంకటస్వామి అని అన్నారు.అనంతరం సలాకుల రోహిత్ తేజ,మీనుగు రాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## స్పూన్ నెయ్యిలో చిటికెడు మిరియాల పొడి కలిపి తీసుకుంటే.. ఆ సమస్యలు చిటికెలో మాయం!



నేటి కాలంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక అనారోగ్యంతో బాధపడు తున్నారు. అస్థవ్యస్థమైన జీవనశైలి కారణంగా చిన్న వయసులోనే దీర్ఘకాలిక వ్యాధుల భారీన పడుతున్నారు. దీంతో రోజూ రకరకాల మందులు తీసకుంటూ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూసుకుంటున్నారు. అయితే ఈ వంట గదిలో ఉండే ఈ రెండు పదార్థాలను కలిపి తింటే ఇకపై మందులు వేసుకోవల్సిన అవసరం ఉండదంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవేంటంటే.. నెయ్యి, నల్ల మిరియాలు. ఒక చెంచా నెయ్యి తీసుకుని, అందులో కొన్ని నల్ల మిరియాల పొడిని వేసుకుని బాగా కలుపుకోవాలి. ఆ తర్వాత దీనిని తినాలి. ప్రతిరోజూ ఇలా ఒక చెంచా తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. నెయ్యి, నల్ల మిరియాలు శరీర రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. ఇది చాలా వ్యాధులను నయం చేయగల చక్కని ఇంటి నివారిణి. నెయ్యి, నల్ల మిరియాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. నెయ్యిలో ఉండే ఎ, ఇ, కె విటమిన్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కీళ్ల నొప్పులు వంటి సమస్యలు ఉన్నవారు రోజూ దీనిని రోజూ ఒక చెంచా చొప్పున తినాలి. కీళ్ల వాపు, నొప్పిని తగ్గించడంలో నెయ్యి సహాయపడుతుంది. నెయ్యి, మిరియాలు తింటే గుండెకు,కాలేయానికిమేలుచేస్తుంది.కాబట్టి మీరూ కాలేయసమస్యతో బాధపడుతున్నట్లయితే, ఈ హోం రెమెడీని ప్రతిరోజూ తినవచ్చు. ఏడాది పొడవునా జలుబు, దగ్గు వంటి సమస్యలు ఉంటే నెయ్యి, నల్ల మిరియాల పొడి మిశ్రమం తింటే త్వరిత గతిన ఉపశమనం పొందుతారు. ఇది వాయుమార్గాన్ని శుభ్రంగా ఉంచుతుంది. ఫలితంగా ముక్కు బ్లాక్ అవకుండా సాఫీగా ఉంటుంది.

## దళితులను కించపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి



**ముత్తారం.అక్టోబర్.05.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామంలో బతుకమ్మ మరియు దసరా పండుగ రోజున దళితులను అగ్రవర్ణాలకు చెందిన కొందరు వ్యక్తులు అవమానపరిచిన సంఘటనలో భాగంగా ఆదివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్యాపూర్ గ్రామంలోని బతుకమ్మ,దసరా పండగల ఉత్సవాలలో మాదిగ కులస్తులు ఆనవాయితీ ప్రకారం డప్పులతో గ్రామంలోని బతుకమ్మలను మరియు జమ్మి యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన కొందరు అగ్ర కులస్తులు దూష పదజాలంతో తిడుతూ మమ్మల్ని అవమానపరిచారని వారిని కఠినంగా శిక్షించాలని ఇట్టి సంఘటనపై విచారణ జరిపి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయ్య.దర్యాపూర్ గ్రామ మాదిగ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో కాకా జయంతి వేడుకలు



**ముత్తారం.అక్టోబర్.05.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆదివారం రోజున మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయంలో అధికారులు, సిబ్బంది వెంకటస్వామి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమంలో వెంకటస్వామి కీలక పాత్ర పోషించారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం వెంకటస్వామి ఎంతో కృషి చేసారని గుర్తు చేశారు.ఒక సామాన్య కార్యకర్త నుండి కేంద్ర మంత్రిగా ఎదిగి బడుగు బలహీన వర్గాల ప్రజలకు కార్మికుల కోసం నిరంతరం వెంకటస్వామి పాటు పడ్డారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరేన్ సాయి, జిపివోలు భాస్కర్, కుమారస్వామి, కరుణాకర్ తోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ





**బెజ్జంకి, అక్టోబర్ 5(ది క్రైమ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలకేంద్రానికి చెందిన మహంకాళి రాజయ్య,పుర్మ లచ్చవ్వ, బెజ్జంకి పర్శరాములు, గూడెంకు చెందిన నారెడ్డి నరసింహ రెడ్డి,బేగంపేటకు చెందిన రామయ్య, ఇబ్రహీం, ఎల్లయ్య ఇటీవల మృతిచెందగా వాళ్ళ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదివారం పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని తెలిపి, మనోధైర్యాన్ని కల్పించారు.బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపిపి లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, చింతకింది శ్రీనివాస్ గుప్తా, మాజీ ఏఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, చింతలపల్లి సంజీవరెడ్డి మాజీ మండల అధ్యక్షులు రావుల రామకృష్ణ రెడ్డి,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్లు ముక్కిస తిరుపతి రెడ్డి,హన్మండ్ల లక్ష్మారెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ బండి రమేష్,పట్టణ అధ్యక్షులు వంగల నరేష్, నాయకులు గుబీరే మల్లేశం,సోషల్ మీడియా ఇంచార్జి ఎల శేఖర్ బాబు, యూత్ అధ్యక్షులు బిగుల్ల మోహన్ దీటి రాజు, బెజ్జంకి శంకర్, పోచయ్య, కనుకయ్య, శివ, వెంకటేష్, రాజ్ కుమార్ అంజయ్య, కొరివి మహేష్ తదితరులు రసమయి వెంట పరామర్శలో పాల్గొన్నారు.

## ఎన్నికలు ముగిసే వరకు ప్రజావాణి రద్దు

### - కలెక్టర్ పమేలా సత్పతి



**మానకొండూర్, అక్టోబర్ 5(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిని తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజావాణిని రద్దు చేశామని ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని జిల్లా ప్రజలు గమనించాల్సిందిగా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆదివారహా దేవాలయానికి వీల్ చైర్, గ్రైండర్ అందించిన లక్ష్మణ్



**రామగిరి, అక్టోబర్ 05(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ఆడప. లక్ష్మన్ కమాన్ పూర్ లోని "ఆది వారాహ స్వామి" దేవాలయానికి తన వంతుగా విరాళం అందించారు. గుడికి రూ.10 వేల విలువ చేసే వీల్ చేయిర్ (వృద్ధులు- వికలాంగులకు గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేయుటకు), మిక్సర్ - గ్రాయిండర్ (అన్న దాన కార్యక్రమం చేయు వంట శాల కొరకు) అందచేశారు. ఈ కార్యక్రమంలో వేగోలపు మల్లగౌడ్ పాల్గొన్నారు. లక్ష్మన్‌ను స్థానిక మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అభినందించారు.

## రిటైర్డ్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్‌కు సన్మానం



**రామగిరి, అక్టోబర్ 05(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మల్కా రాజేశ్వరరావు- సుజాతలను ఆదివారం మాజీ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు ఘనంగా సన్మానించారు. కరీంనగర్ కెమిస్ట్రీ భవన్ లో జరిగిన రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు కొప్పుల రవీందర్ రావు-అనిత పాల్గొన్నారు.

## దసరా పండగ రోజు మాదిగలను కించపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలి

- ధర్యాపూర్‌లో మాదిగల పై ఆగని దాడులు
- దళితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తాం
- ప్రజాసంఘాల నాయకులు డిమాండ్



**రామగిరి, అక్టోబర్ 05(ది క్రైమ్ న్యూస్):-** ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామంలో బతుకమ్మ, దసరా పండుగ పూట దళిత సోదరులైన మాదిగలను అవమానపరిచిన అగ్రవర్ణాలకు చెందిన కొందరు వ్యక్తులు తోట కిష్టయ్య, గాదం శ్రీనివాస్, తిత్తుల తిరుపతి, తోట రవి, అను వారు మాదిగలు అని అవమాన పరచడం జరిగిందని ప్రజాసంఘాల నాయకులు అన్నారు.ఈ సంఘటన పైన ఈరోజు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దర్యాపూర్ గ్రామంలోని దళిత సోదరులను కలిసి పూర్తి విషయాలను తెలుసుకోవడం జరిగిందని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ దర్యాపూర్ గ్రామంలోని బతుకమ్మ దసరా పండగల ఉత్సవాలలో మాదిగ కులస్తులు ఆనవాయితీ ప్రకారం డప్పులతో గ్రామంలోని బతుకమ్మలను, జంబి యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన కొందరు అగ్రకులస్తులు కుల దురాహంకారంతో డప్పులతో వచ్చిన వారిని నీచమైన మాదిగ కులస్తులారా మిమ్ముల ఎవడు పిలిచాడు రా నా ఇంటికి రాకుండా నువ్వు డప్పులు ఎలా కొట్టుకుంటూ ఊరు తిరుగుతావు రా అని ఇష్టం వచ్చిన రీతిలో తిడుతూ పురుష పదజాలంతో డప్పు కొట్టడానికి వచ్చిన వారిని కాకుండా వారి ఇంట్లో ఉన్నటువంటి మహిళలను కూడా కించపరిచే విధంగా చెప్పరాని బూతులు తిడుతూ మాదిగలన అవమాన పరిచారని అన్నారు. దసరా పండుగ రోజున మాజీ ఉపసర్పంచ్ ఆహ్వానం మేరకు ఆనవాయితీగా జమ్మి వేయడానికి డప్పులు పట్టుకొని వెళ్లగా మళ్లీ సదరు వ్యక్తులు వీరిని అడ్డుకొని గొడవ చేయడం జరిగింది. ఇట్టి సమయంలోనే స్థానిక ఎస్సై కి సమాచారం తెలియగా అక్కడికి చేరుకొని గొడవను ఆపే ప్రయత్నం చేసినప్పటికీ కూడా సాక్షాత్తు ఎస్సై ని కూడా లెక్కచేయకుండా ఇష్టమైన రీతిలో మాదిగ జాతిని కించపరుస్తూ ఇష్టమైన రీతిలో సదరు వ్యక్తులు కుల దురహంకారంతో తిట్టడం జరిగిందని అన్నారు. గతంలో కూడా దర్యాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ యొక్క భర్త గాదం శ్రీనివాస్ మాదిగ కులస్థుడైన రాజశేఖర్ పై కుల దురాహంకారంతో దాడి చేయడం జరిగిందని అన్నారు. అదే అదునుగా చూసుకొని బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా మాదిగ జాతిని అవమానపరిచిన కుల దురాహంకారులను కఠినంగా శిక్షించాలని ఇట్టి సంఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయ్య, దర్యాపూర్ గ్రామ మాదిగ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విష జ్వరంతో వివాహిత మృతి



**రామగిరి, అక్టోబర్ 05(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన చిందం శారద (38) సంవత్సరాల అనే వివాహిత విష జ్వరంతో ఆదివారం తెల్లవారు జామున హాస్పిటల్లో చికిత్స పొందుతు మృతి చెందింది. మృతురాలు శారద విష జ్వరంతో బాధపడుతు కరీంనగర్ అపోలో రీచ్ హాస్పిటల్ లో చేరగా పది రోజుల నుండి చికిత్స పొందుతు మృతి చెందింది. మృతురాలు భర్త శంకర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంప్ ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. మృతురాలికి ఒక కూతురు కలదు. మృతురాలు శారద మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శారద మృతి పట్ల మాజీ జెడ్పిటిసి మేదరబోయిన శారద - కుమార్ యాదవ్, గంట వెంకటరమణ రెడ్డి, మాజీ సర్పంచ్ లు, పద్మ - తిరుపతి, పల్లె ప్రతిమ పివి రావు, మాజీ ఎంపీటీసీలు, ముత్యాల శ్రీనివాస్, పంజాల శ్రీనివాస్, మహేష్, మాజీ ఉపసర్పంచ్ దామర శ్రీనివాస్, విజ్జగిరి రాజు, సిద్ధం మురళీకృష్ణ, విజ్జగిరి భూమన్న , నాగుల శ్రీనివాస్, పిట్టల రాజమౌళి, కుంట శ్యాం కుమార్ ,సిద్ధం రాము, పెరుమాండ్ల ప్రసాద్, కుంట సమ్మయ్య, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# మహా నేత వెంకటస్వామి (కాకా) 96వ జయంతికి ఘన నివాళులు




**రామగిరి,అక్టోబర్ 05(ది క్రైమ్ న్యూస్):-** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కేంద్రంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి దార మధు ఆధ్వర్యంలో వెంకటస్వామి (కాకా) 96వ జయంతి సందర్భంగా ఆ మహా నేతకు మాల నాయకులం పూల మాలతో ఘన నివాళులు అర్పించడం జరిగినది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక విశ్లేషకులు ఐ ఆర్ వి రాజు పాల్గొని మాట్లాడుతూ.. వెంకటస్వామి (కాకా) ముఖ్య కృషి, సేవలు 1. సింగరేణి కార్మికుల పెన్షన్ పథకం - 1, 00, 000 మంది లబ్ధిదారులు, ఒక్కో ఉద్యోగికి రూ. 5, 000, 2. వేజ్ బోర్డ్ సిస్టమ్ ప్రవేశపెట్టారు. కోల్ ఇండియాలో జీతం రూ. 3 నుండి నేడు రూ. 35, 000 వరకు పెరిగినది. 3. ఎన్ టి పి సి కోసం వడ్డీ రహిత రూ. 400 కోట్ల రుణం తెచ్చి సింగరేణి మూతపడకుండా కాపాడారు. లక్షల ఉద్యోగాలు రక్షించారు. 4. ప్రైవేట్ రంగ కార్మికుల పెన్షన్ స్కీమ్ ను ప్రపంచంలో తొలిసారిగా ప్రవేశపెట్టారు. 5. కార్మికుడు చనిపోతే బార్యకు కూడా పెన్షన్ వచ్చేలా చట్టం చేయించారు. 6. డ్రింకింగ్ వాటర్ స్కీమ్ ద్వారా పెద్దపల్లి ప్రాంతానికి శాశ్వత నీటి సౌకర్యం కల్పించారు. 7. ఎల్లంపల్లి నుంచి చెన్నూరు పైపులైన్ నిర్మాణం రూ. 140 కోట్లతో, 8. జైపూర్ పవర్ ప్లాంట్ రూ. 6, 790 కోట్లతో ఏర్పాటు చేయించి ఉపాధి అవకాశాలు, విద్యుత్తు ఉత్పత్తి పెంచారు. 9. గంగా నీటిని ములకనూరు నుండి బెల్లంపల్లి వరకు పైపులైన్ ద్వారా అందించారు. 10. పేద ప్రజలకు చౌకధరల దుకాణాల ద్వారా సరుకులు సరఫరా అందించారు. 11. అన్నపూర్ణ క్యాంటీన్ ప్రారంభించారు. 12. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యూనివర్సిటిలో ప్రతి సంవత్సరం 2, 000 మందికి ఉచిత విద్య అందేలా చేశారు. 13.1973 లో బాగ్ లింగంపల్లిలో అంబేద్కర్ కాలేజి స్థాపించారు. 14. నాగార్జునసాగర్ నిర్మాణంలో అక్రమాలను బయటపెట్టారు. 15. పంచాయతీరాజ్ లో మహిళలకు కోటా ఇవ్వాలని చెప్పిన తొలి వ్యక్తి. 16. 1949 లో జాతీయ గుడిసెల సంఘం స్థాపించారు. 17. బషీర్ బాగ్ గుడిసెల ఉద్యమం - 3 లక్షల మందితో పోరాటం చేసి, వేల ఎకరాలు 4 లక్షల నిరుపేదా కుటుంబాలకు భూములు కేటాయింపులు జరిగేలా చేశారు. 18. 1969 తెలంగాణ ఉద్యమంలో బుల్లెట్ గాయాల పాలై ప్రాణాలపైకి వచ్చినా తెలంగాణ కోసం పోరాడారు. 19. మొదటి, రెండవ దశ తెలంగాణ ఉద్యమాలకు బలంగా తోడ్పడ్డారు. 20. మారోయా మరో ఇదే ఆయన సిద్ధాంతం. 21. 40 ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీలో తెలంగాణ గళం వినిపించారు. 22. 2004లో తెలంగాణ డిమాండ్ ను కాంగ్రెస్ హైకమాండ్ అంగీకరించేలా ఒప్పించారు. 23. "మాపై వలసదారుల పెత్తనం వద్దు - మేము ఎవరికి బానిసలం కాదు "అంటూ పార్లమెంట్ లో తెలంగాణ గొంతు వినిపించారు. పదవులు, బాధ్యతలు 1945 - హైదరాబాద్ స్టేట్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, 1948 - ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు, 1957 - సిర్పూర్ నుంచి తొలిసారి ఎమ్మెల్యే, 1961 - ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు, 1967 - సిద్దిపేట నుంచి ఎంపీ, 1971 - రెండోసారి ఎంపీ, 1973 - కేంద్ర కార్మిక, పునరావాస, పౌరసరఫరాల శాఖ సహాయమంత్రి, 1977 - మూడోసారి ఎంపీ సిద్దిపేట, 1978 - మర్రి చెన్నారెడ్డి కేబినెట్లో కార్మిక, పౌరసరఫరాల శాఖ మంత్రి, 1982 - జెనీవాలో అంతర్జాతీయ కార్మిక సంస్థ సమావేశంలో పాల్గొన్నారు. 1982 - పి సి సి అధ్యక్షులు, 1984 - నాలుగోసారి ఎంపీ పెద్దపల్లి, 1991 - ఐదోసారి ఎంపీ పెద్దపల్లి, కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయమంత్రి, 1993 - కేంద్ర జౌళిశాఖ మంత్రి స్వతంత్ర హెూదా, 1995 - ప్రైవేట్ కార్మికుల పెన్షన్ పథకం అమలు, 1996 - ఆరోసారి ఎంపీ పెద్దపల్లి, 2004 - ఏడోసారి ఎంపీ పెద్దపల్లి, లోక్ సభ కాంగ్రెస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు మండలం ఇంచార్జ్ రాసూరి పెంటయ్య, కోశాధికారి గొల్లపెల్లి శ్రీనివాస్, నాయకులు పట్నం సత్తయ్య, పాముల శేషగిరి, ఎరుకల రాజ మొగిలి, కొవ్వూరి మల్లేష్, కొవ్వూరి బాణేష్, ఎరుకల లక్ష్మయ్య, దార రాహుల్, దార రోహిత్, నాని, ఎం డి. రషీద్, ఎం డి. అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం వెంకటస్వామి సేవలు మరువలేనివి

◆ గడ్డం వెంకటస్వామి (కాక) 96వ జయంతి వేడుకలు ◆ ఘనంగా నివాళులర్పించిన మంధని కాంగ్రెస్ పార్టీ నాయకులు







**రామగిరి, అక్టోబర్ 05(ది క్రైమ్ న్యూస్):-** మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం వెంకటస్వామి సేవలు మరువలేనివని మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. రాష్ట్ర ఐటి.ఈసీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, టి.పి.సి.సి. ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ల ఆదేశాల మేరకు గడ్డం వెంకటస్వామి (కాక) 96వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి, మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మాజీ ఎంపిపి కొండ శంకర్ మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి ని గుడిసెల వెంకటస్వామి అనే వారు అని అన్నారు.1929-2014 భారత పార్లమెంటు సభ్యుడు గా, ఏమ్మెల్యే గా ఉన్నారని అన్నారు.కాకా వెంకటస్వామి ఆంధ్రప్రదేశ్ లోని పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు అని గుర్తు చేశారు.తొలి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని బుల్లెట్ గాయాల పాలవ్వడం జరిగిందని, మలి తెలంగాణ ఉద్యమంలో వారి పాత్ర ప్రత్యేకమైనదని సీ డబ్ల్యూ సీ లో తెలంగాణ గలాన్ని వినిపించినటువంటి వ్యక్తి కాక వెంకటస్వామి అని తెలిపారు.నిజాం నిరంకుశ పాలన పై వ్యతిరేకంగా జరిగినటువంటి పోరాటంలో సైతం వెంకటస్వామి గారు భాగస్వాములైనరని ఈ సందర్భంగా తెలిపారు.హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో నిరుపేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న సందర్భంలో భూస్వాముల గుండాలు పేదల గుడిసెను తొలగించి కబ్జాకు గురి చేయటానికి ప్రయత్నం చేస్తే వెంకటస్వామి నిరుపేదల తరపున పోరాడి మళ్లీ వారందరికీ గుడిసెలు వేయించి గుడిసెల వెంకటస్వామి గా పేరు గాంచినరాని తెలిపారు.వెంకటస్వామి యువజన కాంగ్రెస్ ద్వారా రాజకీయాలలో అరంగేయటం చేసి ఎంపీగా, ఎమ్మెల్యేగా, కేంద్రమంత్రిగా సీ డబ్ల్యూ సీ ఉపాధ్యక్షుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా వారు ఈ దేశ ప్రజలకు ఎన్నో సేవలు అందించడం జరిగింది అని వారు గుర్తు చేశారు.కాక వెంకట్ స్వామి కార్మిక నాయకునిగా సింగరేణి నష్టాలలో ఉన్న సందర్భంలో కేంద్రం నుండి 400 కోట్లను తీసుకువచ్చి సింగరేణి లాభాల బాట పట్టే విధంగా వారు కృషి చేయడం జరిగిందని, కార్మికుల సంక్షేమం కోసం ప్రైవేటు కార్మికుల పింఛన్ కోసం వారు పాటుపడడం జరిగిందని, కార్మికుల పిల్లల విద్య కోసం మరియు కార్మికుల ఐటి పన్ను రద్దు కోసం వారు కృషి చేయడం జరిగింది అని అన్నారు.ఎఫ్ సీ ఎల్ పునరుద్ధరణ కోసం వారు వినలేని కృషి చేయడం జరిగిందని తెలిపారు.కాక వెంకట స్వామి స్వర్గీయ శ్రీపాద రావు తో కలిసి ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు అయిలి శ్రీనివాస్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పర్షవేణ మోహన్, పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీమ్ ఖాన్, అర్థం సదానందం, పేరవేణ లింగయ్య యాదవ్, నూకల బానయ్య, ఆకుల కిరణ్, దాసరి గట్టయ్య, దొరగొర్ల శ్రీనివాస్, జాగిరి సదానందం, ఎరుకల రమేశ్ బాబు, గొల్లపల్లి శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, అక్కపక సంపత్, సాగర్, ఎరుకల సురేష్, చంద్రు విజయ్, మంథని సమ్మయ్య, బూడిద రంజిత్, మబ్బు తిరుపతి, రామెపెల్లి నాగరాజు, కోరవేన రవి, కావేటి సందీప్, కొత్త శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

◆ కన్నుల పండువగా పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ◆ సింగరేణి సహకారంతో నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణం ◆ భక్తిశ్రద్ధలతో పోచమ్మకు పూజలు చేస్తున్న లద్నాపూర్ గ్రామ ప్రజలు

**రామగిరి, అక్టోబర్ 05(ది క్రైమ్ న్యూస్):-** లద్నాపూర్ గ్రామంలో సింగరేణి సహకారం తొ కొత్తగా నిర్మించిన ఆలయంలో పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. రామగిరి మండలంలోని ఆదివారం లద్నాపూర్ గ్రామంలో ఉన్న ఓసీపీ-టు క్యారీ పక్కన గల పోచమ్మ తల్లి విగ్రహం కొత్త గా సింగరేణి సహకారం తొ నిర్మాణం చేసిన గుడి లో బోనాలు డప్పులు చప్పుళ్లతో తీసుకుని వచ్చి పునః ప్రతిష్ట గ్రామానికి చెందిన ప్రజలు పంబాల ఆధ్వర్యంలో చేసినారు.లద్నాపూర్ గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కన్నుల పండువగా జరిగింది. నూతనంగా సింగరేణి సహకారం తొ నిర్మాణం చేసిన గ్రామపొలిమేరలో నల్లపోచమ్మ ఆలయాలు నిర్మించారు. వేదపండితు ల వేదమంత్రోచ్చారణతో కార్యక్రమం నిర్వహించారు. మంగళవాయిద్యాలతో విగ్రహాలను ఊరేగింపుగా దేవాలయానికి తీసుకువచ్చారు. ఉదయం విగ్రహాల ఊరేగింపు, పుణ్యావచనం, అభిషేకం, యజ్ఞం, ప్రాణప్రతిష్ఠ, విగ్రహస్థాపన కార్య క్రమాలు యజ్ఞచార్యులు వేదమంత్రాల మధ్య వైభవంగా నిర్వహించారు. స్థానిక ప్రజలే కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు వచ్చి పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించు కున్నారు. భక్తిశ్రద్ధలతో పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో లద్నాపూర్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# విశ్వజ



## చుండ్రు సమస్య వేధిస్తోందా? ఇలా ట్రై చేయండి!

### చుండ్రు వదలాలంటే... హెయిర్ కేర్

వేసవిలో చెమట ఎక్కువగా ఉండటం, వాతావరణ కాలుష్యం కారణంగా జుట్టు సమస్యలు వేధిస్తాయి. చెమట, ధూళికారణంగా జుట్టుకి తొందరగా మురికిపడుతుంది. అందువల్ల తరచు తలస్నానం చేయాలి. అలా తలస్నానం చేయకపోవడం వల్ల అంతకుముందు చుండ్రు లేనివారికి చుండ్రు వచ్చే అవకాశం ఉంది. ముందే చుండ్రు ఉన్నవారిని ఆ సమస్య మరింతగా వేధిస్తుంది. చుండ్రు సమస్యను తగ్గించుకునేందుకు కొన్ని చిట్కాలున్నాయి. రెండు టీ స్పూన్‌ల నిమ్మరసాన్ని తీసుకుని ఒక టీస్పూన్ రసాన్ని తలకు (జుట్టు కుదుళ్లకు) పట్టించి పది నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. మరొక టీ స్పూన్‌ల రసంలో కప్పు నీటిని కలిపి తలస్నానం పూర్తయిన తర్వాత తల మీద (స్కాల్ప్‌కు పట్టేలా) పోసుకోవాలి. వారం పాటు తలకు ఆలివ్ ఆయిల్ రాస్తే చుండ్రు వదులుతుంది. రోజూ తలస్నానం చేసే వాళ్లు రాత్రి పడుకునే ముందు ఆలివ్ ఆయిల్ పెట్టి ఉదయం తలస్నానం చేయవచ్చు. లి రెండు టేబుల్ స్పూన్‌ల ల కొబ్బరి నూనెలో అంతే మోతాదు నిమ్మరసం కలిపి తలకు పట్టించి పది నిమిషాల సేపు మర్దన చేయాలి. మర్దన చేసిన తర్వాత ఇరవై నిమిషాలకు మామూలు షాంపూ లేదా కుంకుడుకాయ రసంతో తలస్నానం చేయాలి. టేబుల్ స్పూన్‌ల మెంతులను రాత్రి నానబెట్టి ఉదయం మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేసి అందులో నిమ్మరసం (ఒక కాయ) కలిపి తలకు పట్టించాలి. అరగంట తర్వాత తలస్నానం చేయాలి. తలకు మెంతుల పేస్ట్ పెట్టినప్పుడు కొద్దిగా తేమగా ఉండగానే తలస్నానం చేయాలి. పూర్తిగా ఎండి?ోయే వరకు ఉంచితే జుట్టుకు పట్టేసిన మెంతుల పేస్టును వదిలించడం కష్టం. కప్పు పుల్లటి పెరుగులో టీ స్పూన్‌ల నిమ్మరసం కలిపి తలకు పట్టించాలి. ఆరిన తర్వాత తలస్నానం చేయాలి. చుండ్రును వదిలించడంలో వేపాకు కూడా బాగా పని చేస్తుంది. వేపనూనె తలకు పట్టించి పది నిమిషాల సేపు మర్దన చేయాలి. ఆ తర్వాత తలస్నానం చేయాలి. వేప నూనె లేక?ోతే వేపాకు రసం పట్టించి మర్దన చేయవచ్చు.

## నెయ్యిని తీసుకుంటే బోలెడన్ని లాభాలు!



మనం తినాలనిపించినప్పుడో లేదా ఘుమఘుమలాడే వేడివేడి పప్పులో నెయ్యి వేసుకుంటే ఆ రుచే వేరు. ఏడాది పొడవునా కొందరూ నెయ్యి వేసుకుని తింటుంటారు. అయితే ఆరోగ్య నిపుణులు మాత్రం వేసవిలో కచ్చితంగా ఆహారంలో నెయ్యిని చేర్చుకోవడం మంచిదని చెబుతున్నారు. అసలు ఈ వేసవిలో దాహం దాహం అంటుంది వాతావరణం. అలాంటి ఈ టైంలో నెయ్యి వేసుకంటే అమ్మో దాహమే దాహంగా ఉంటుంది కదా మరీ ఇలా ఎలా చెబుతున్నారు? రీజన్ ఏంటీ తదితరల గురించి సవివరంగా చూద్దాం. శీతాకాలం లేదా వేసవికాలంలో నెయ్యిని తరుచుగా తీసుకుంటాం గానీ వేసవిలోనే దీన్ని ఎక్కువగా తీసకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే..? నెయ్యిలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. దీనిలో విటమిన్ ఏ, సీలు కూడా అధికంగా ఉంటాయి. ఇవి కణజాలాలకు పోషణనిస్తాయి. పైగా అవయవాల పనితీరుని మెరుగుపరుస్తుంది. శరీరం వేడిని తగ్గించడంలో నెయ్యికి మించిది మరోకటి లేదు. శరీరంలో ఆరోగ్యకరమైన కొవ్వులు కోసం నెయ్యిని రోజువారి అల్పాహారంలో తీసుకోవడం మంచిది. ఈ ఆరోగ్యకరమై కొవ్వులు శరీరంలో పోషకాలను గ్రహించడానికి ముఖ్యమైన హార్మోన్లను విడుదల చేస్తాయి. నెయ్యిలో మాయిశ్చరైజింగ్ గుణాలు శరీరాన్ని హైడ్రేటింగ్ ఉంచడంలో సహాయపడతాయి. నెయ్యి తీసుకోవడంలో శరీరం మృదువుగా ఉంలేలా లోపలి నుంచి పోషణ ఇస్తుంది. ముఖ్యంగా వేసవిలో శరీరం సులభంగా డీహైడ్రేట్ అయినప్పుడు నెయ్యి తీసుకోవడం వల్ల చర్మం తేమగా, మృదువుగా ఉంటుంది. మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో నెయ్యి కీలక పాత్ర పోషిస్తుంది. ఇది మనల్ని వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. అంతేగాదు దీనిలో ఉండే బ్యూట్రిక్ యాసిడ్, స్వల్పకాలిక కొవ్వు ఆమ్లం, రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఆయుర్వేదం ప్రకారం, శరీరం జీర్ణక్రియను మెరుగుపరచడానికి, పోషకాలను గ్రహించడంలో సహాయపడటానికి నెయ్యి ఉత్తమమైన ఆహారాలలో ఒకటిగా చెప్పవచ్చు. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరాన్ని చల్లగా ఉంచడమే గాక మనస్సు కూడా ప్రశాంతంగా ఉంటుంది. ఎందుకంటే..? నెయ్యి మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరాన్ని శాంతపరిచే ప్రభావాన్ని అందిస్తుంది. నెయ్యి రుచిలో తీపి, చల్లని స్వభావం కలిగి ఉంటుంది. ఇది హాట్‌గా ఉండే వేసవి కాలంతో శరీరాన్ని చల్లగా ఉంచడంలో నెయ్యి ది బెస్ట్ అని చెప్పొచ్చు.

# వైట్‌హౌస్‌కు ఏఐ టెక్నాలజీని పరిచయం చేసిన భారత సంతతి ఇంజనీర్! ఎవరీమె..?




ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ శరవేగంగా విస్తరిస్తోంది. అన్నిరంగాల్లో దీని హవానే నడుస్తుంది అన్నంతగా సరికొత్త టెక్నాలజీతో దూసుకుపోతుంది. అలాంటి టెక్నాలజీని అమెరికా శ్వేతసౌధానికి పరిచయం చేసింది మన భారత సంతి అమెరికన్ ఆరతి ప్రభాకర్. అక్కడ ఆమె కీలకమైన బాధ్యతలు చేపట్టిన తొలి భారతీయ అమెరికన్‌గా కూడా చరిత్ర సృష్టించింది. ఎవరీ ఆరతీ ప్రభాకర్? ఆమె నేపథ్యం ఏంటంటే..ఇంజనీర్ కమ్ సామాజిక కార్యకర్త అయిన ఆరతి ప్రభాకర్ భవిష్యత్తులో ఏఐ హవా గురించి వైట్‌హౌస్‌లో పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించారు. 2022లో ఆరతిని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వైట్ హౌస్ ఆఫీస్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలసీ(ఓఎస్‌టీపీ) డైరెక్టర్ అండ్ సైన్స్ అడ్వైజర్‌గానూ నియమించారు. దీంతో ఆరతి ఈ అత్యున్నత పదవిలో పనిచేస్తున్న తొలి భారతతి సంతతి అమెరికన్‌గా చరిత్ర సృష్టించింది. ఆమె ఓఎస్‌టీపీ డైరెక్టర్‌గా సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్‌లకు సంబంధించిన విషయాలపై రాష్ట్రపతికి సలహా ఇవ్వడంలో కీలకపాత్ర పోషిస్తుంది. వైట్‌హైస్‌లో అందించే సేవలు.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) నియంత్రణకు సంబంధించిన విధానాలను రూపొందించడంలో చురుకుగా పాల్గొంటారు. ఆమె అక్కడ ఏఐ అపార సామర్థ్యాన్ని గుర్తించడమే గాక దాని వల్ల ఎదురయ్యే నష్టాలను సమర్థవంతంగా నిర్వహించవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెబుతుంది. ఆమె బైడెన్ పరిపాలనకు సంబంధించిన ఏఐ భద్రత, గోప్యత, వివక్షను పరిష్కరించడానికి ముఖ్యమైన చర్యలు తీసుకుంటుంది. నిజానికి ఆమె ఓవెల్ ఆఫీస్‌లో ల్యాప్‌టాప్‌ని ఉపయోగించి ప్రెసిడెంట్ జో బైడెన్‌కి చాట్‌జిపిటి గురించి వివరించడంతోనే వెట్‌హౌస్‌లో దీని ప్రాముఖ్యత ఉందని గుర్తించారు బైడెన్. ఆ తర్వాత ఆరునెల్లలోనే అధ్యక్షుడు బైడెన్ ఏఐ భద్రత గోప్యత, ఆవిష్కరణలపై దృష్టి సారించేలా కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ ఉత్తర్వు ఏఐ కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏఐలో అమెరికన్ నాయకత్వాన్ని అభివృద్ధి చేయడం తోపాటు వివక్ష నుంచి రక్షిస్తుంది. ఇక ఆరతి ఈ ఏఐ అభివృద్ధికి సంబంధించిన విషయాల్లో అమెరికా అధ్యక్షుడికి సమగ్ర వ్యూహాలు, సలహాలు అందిస్తుంది. ఆమె నేపథ్యం.. ఢిల్లీలో పుట్టిన ఆరతి.. మూడేళ ప్రాయంలో ఉండగానే ఆమె కుటుంబం అమెరికాకు వెళ్లింది. టెక్సాస్‌లోని లుబ్బాక్‌లో పెరిగారు. ఆమె ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో పట్టా పొందారు. ఆ తర్వాత అప్లైడ్ భౌతిక శాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. దీంతో 1984లో కాలిఫోర్నియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి అప్లైడ్ భౌతిక శాస్త్రంలో పీహెచ్‌డీ చేసిన తొలి మహిళగా ఆరతి చరిత్ర సృష్టించింది. ఆమె డాక్టరల్ అధ్యయనాల తదనంతరం వాషింగ్టన్ డీసీలో కాంగ్రెస్ ఫెలోషిప్‌ను పూర్తి చేసింది.

## ఎండలో తిరిగొచ్చి వెంటనే చన్నీళ్ళస్నానం చేస్తున్నారా.. అయితే మీరు డేంజర్‌లో పడ్డట్టే



తెలుగు రాష్ట్రాలలో ఎండలు మండుతున్నాయి. ఉగ్ర భానుడి దెబ్బకు జనాలు విలవిలలాడుతున్నారు. వేసవి తాపాన్ని తట్టుకోలేక అల్లాడి పోతున్నారు. చల్లదనం కోసం తెగ పరుగులు పెడుతున్నారు. కొందరైతే ఇళ్లలో ఏసీ రూముల నుంచి బయటకు కూడా రావడం లేదు. ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలలోనూ అనేక ప్రాంతాలలో తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పాటు, వడగాలులు వేస్తున్నాయి. దీంతో అనేక జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు వాతావరణ శాఖ అధికారులు. ఎండలో తిరిగొచ్చి వెంటనే చన్నీళ్ళ స్నానం చేస్తున్నారా? వైద్యులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇక ఇదే సమయంలో మండుతున్న ఎండలలో బయట తిరిగి వచ్చిన తర్వాత చల్లటి నీళ్లతో స్నానం చేస్తే హాయిగా ఉంటుందని భావించి, చన్నీళ్ల స్నానం చేసేవారికి ఇది ఏమాత్రం మంచిది కాదని చెబుతున్నారు. ఇప్పటికే ఎండలో తిరిగి వచ్చిన తర్వాత వెంటనే చల్లటి నీళ్లు తాగకూడదు అన్న విషయాన్ని మనం తెలుసుకున్నాం. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల తేదీలు కడప జిల్లాలో పుట్టి అదే కడపకు ద్రోహం చేసిన జగన్, బెంగళూరు నుంచి రావాలంటే ఎలా ? ఎండలో తిరిగొచ్చి వెంటనే చల్లని నీళ్ళు తాగినా, స్నానం చేసినా మంచిది కాదు విపరీతమైన ఎండలో తిరిగి వచ్చిన తర్వాత చల్లటి నీళ్లు తాగితే రక్తనాళాలు చిట్లిపోయే ప్రమాదం ఉంటుందని, మన శరీరం పైన దుష్ప్రభావాన్ని చూపిస్తుందని, ఒక్కొక్కసారి ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం కూడా ఉందని తెలుసుకున్నాం. ఇక ప్రస్తుతం మంచి ఎండలో తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత వెంటనే స్నానం చేయడం మంచిదేనా? అన్న విషయం గురించి తెలుసుకుంటున్నాం. బయట నుండి వచ్చిన వెంటనే కాసేపు ఆగాలి ఎందుకంటే విపరీతమైన ఎండలో తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత వెంటనే చన్నీళ్ల స్నానం చేయడం గాని, చన్నీళ్లతో కాళ్లు కడుక్కోవడం కానీ ఏమాత్రం మంచిది కాదు అని చెబుతున్నారు వైద్యులు. ఎప్పుడైనా ఎండలో బయట తిరిగి వచ్చిన తర్వాత శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది. మళ్లీ శరీర ఉష్ణోగ్రతను గది ఉష్ణోగ్రత లోకి తీసుకు వచ్చిన తర్వాత మాత్రమే స్నానం చేయాలి. చన్నీళ్ళతో స్నానం చేస్తే డేంజర్ బాగా మండుటెండల్లో తిరిగివచ్చి, వచ్చి రావడంతోనే చల్లటి నీళ్లతో స్నానం చేస్తే ఒక్కోసారి గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మండుటెండల్లో తిరిగి వచ్చిన తర్వాత చన్నీళ్ళతో స్నానం చేయడం బ్రెయిన్ స్ట్రోక్ కు కూడా కారణం కావచ్చని చెబుతున్నారు. అంతేకాదు బయట తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత వెంటనే చల్లటి నీళ్ళతో కాళ్ళు కూడా కడుక్కోకూడదు. ఈ విషయాలను ప్రతి ఒక్కరు తెలుసుకొని తదనుగుణంగా వడదెబ్బ తగలకుండా, ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

## ఆ వ్యాధులకు దివ్యౌషధం మామిడికాయ



మామిడి పండు అంటే పండ్లలో రారాజు. దాన్ని ఇష్టపడనివారంటూ ఎవరూ ఉండరు. కేవలం వేసవికాలంలోనే లభ్యమవుతుంది. దీని రుచికి సాటివచ్చే పండే ఉండదు. పచ్చి మామిడికాయలో అనేక ఔషధ గుణాలున్నాయి. ఆరోగ్యానికి పచ్చి మామిడి ఎంతో మేలు చేస్తుంది. విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ ఇ, కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, ఫైబర్, పొటాషియం, కాపర్, సోడియం వంటి పోషకాలుంటాయి. అనేకరకాల వ్యాధులను ఇది దూరం చేస్తుంది. పచ్చి మామిడిలో ఉండే విటమిన్ సి వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కడుపునకు కూడా చాలా మేలు చేస్తుంది. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. కడుపులో ఎసిడిటీ సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది. కంటికి ఎంతో మేలు చేస్తుంది. ఎముకలు దృఢంగా అవుతాయి. కాల్షియం పుష్కలంగా లభిస్తుంది. పచ్చిమామిడిని ప్రతిరోజు తీసుకుంటుంటే ఎముకలకు సంబంధించిన సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వడదెబ్బ నుంచి రక్షిస్తుంది. పచ్చి మామిడి పన్నాను వినియోగిస్తే వడదెబ్బ తగలదు. దీన్ని పచ్చడిగా చేసుకొని తినొచ్చు. క్రమం తప్పకుండా తీసుకుంటే శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. డీహైడ్రేట్ అవకుండా చేస్తుంది. పచ్చి మామిడికాయ పన్నా, చట్నీ, జామ, ఊరగాయ, యాలకులపొడి, జామ, మామిడి పప్పు, కూరగాయ చేసి కూడా తినొచ్చు. అధికంగా తీసుకోవడం వల్ల అపానవాయువు లేదా కడుపు తిమ్మిరి ఏర్పడుతుంది. దీన్ని గుర్తుంచుకొని మితంగా తీసుకోవాలి.

# అవగాహనే ప్రథమ చికిత్స!



ఈ ఫొటోను చూడండి. ఇందులో ఉన్నది షుగర్ పేషెంట్లు. ఒకరితో ఒకరు షుగర్ వ్యాధి గురించి మాట్లాడుకుంటూ అవగాహన కల్పించు కుంటు న్నారు. 'చికిత్స కంటే అవగాహన ముఖ్యం' అంటారు ప్రియా దేశాయ్. బెంగళూరులో ఆమె పేదవారి కోసం ఉచిత క్లినిక్‌లు నడుపుతున్నారు. డయాబెటిస్, బి.పి ఉన్న వారికి సదస్సులు నిర్వహిస్తూ ఉచిత మందులు అందేలా చూస్తున్నారు. ప్రతి ఉదయం ఈ క్లినిక్‌ల ముందు క్యూ కట్టే పేషెంట్లను చూస్తే ప్రియా సేవ తెలుస్తుంది. బెంగళూరులోని శాంతి నగర్‌లో ఉన్న 'అనాహత్' క్లినిక్‌కు వెళితే ఒక బోర్డు మీద ఐదారు రకాల భోజనం ప్లేట్ల ఫొటోలు ఉంటాయి. వాటిలో రొట్టె, కూర, అన్నం, ఇతర కూరలు ఉంటాయి. ప్రతి ప్లేట్ కింద స్టార్లు ఇచ్చి ఉంటారు. ఐదు స్టార్లు ఇచ్చిన భోజనం ప్లేట్‌ను ఆహారంగా తీసుకోవాలని బీపీ, షుగర్ ఉన్న పేషెంట్లకు సులభంగా అర్థమయ్యేలా చె?్తారు. మీ ప్లేట్‌లో ఏముంది అనేదే మీ ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుందని ఈ క్లినిక్‌లో వారానికి రెండుసార్లు జరిగే అవగాహన సదస్సుల్లో తెలియచేస్తారు. ఇలాంటి అవగాహన దీర్ఘకాలిక వ్యాధులైన షుగర్, బీపీల తీవ్రతను తగ్గిస్తాయని అంటారు ప్రియా దేశాయ్. ఆమె ఈ క్లినిక్ నిర్వాహకురాలు. 10 వేల మందికి ఒక క్లినిక్.. బెంగళూరు జనాభా కోటీ ముప్పై లక్షలకి పైనే. కాని ఇక్కడ మొత్తం 147 ?్రథమిక ఆరోగ్య కేంద్రాలు మాత్రే ఉన్నాయి. అంటే దాదాపు 80 వేల మందికి ఒక క్లినిక్. ప్రభుత్వ లెక్కల ప్రకారం చూసినా 30 వేల మందికి ఒక క్లినిక్ ఉండాలి. ఆదర్శవంతమైన ?ాలనా నిర్వహణ అంటే 10 వేల మందికి ఒక క్లినిక్. ఇలాంటి స్థితిలో పేదలకు ఎలా మంచి వైద్యం అందుతుంది అని అడుగుతారు ప్రియా దేశాయ్. జర్నలిజం అభ్యసించిన ప్రియ తన తల్లి రాణీదేశాయ్ స్ఫూర్తితో వైద్య సేవారంగంలోకి వచ్చారు. అనేక స్వచ్ఛంద సంస్థల్లో పని చేసిన రాణీ దేశాయ్ తన కుమార్తెతో కలిసి 'అనాహత్ క్లినిక్'కు అంకురార్పణ చేశారు. బెంగళూరులో ఉన్న పేదలకు వైద్యం అందించాలనేది అనాహత్ సంకల్పం. నేరుగా క్లినిక్‌కు వచ్చేవారికి వైద్యం అందిస్తూనే హెల్త్ క్యాంప్స్ ద్వారా స్లమ్స్‌లో వైద్య చికిత్స అందించడం అనాహత్ లక్ష్యం. ఇప్పటికి 3 లక్షల మందికి హెల్త్ క్యాంప్స్ ద్వారా వైద్యం అందించారు ప్రియ తన తల్లి రాణీదేశాయ్ చేయూతతో. బీపీ, షుగర్ బాధితులు.. 'నగరాల్లో పని చేసే దిగువ ఆదాయ వర్గాల వారు సమయానికి భోజనం చేయరు. ఆహార అలవాట్లు, నిద్రలో క్రమశిక్షణ ఉండదు. శరీరాన్ని పట్టించుకోరు. దానివల్ల బీపీ బారిన పడుతున్నారు. షుగర్ వచ్చిన వారికి షుగర్ వచ్చిన సంగతి కూడా తెలియడం లేదు. మా క్లినిక్‌కు రోజుకు వంద మంది వస్తారు. ఎక్కువ మందికి ఇవే సమస్యలు. మా కౌన్సిలింగ్స్ వల్ల ఎక్కడ ఏ పనిలో ఉన్నా రాత్రి ఎనిమిదికి భోజనం చేయడం నేర్చుకున్నారు చాలామంది' అంటారు ప్రియా దేశాయ్. మిత్రుల దాతల సహాయంతో ఈ క్లినిక్‌ను నడుపుతున్న ప్రియ తగిన సహాయం దొరికితే సేవను విస్తరించవచ్చు అని తపన పడుతుంటారు. 70 రకాల పరీక్షలు.. అనాహత్ క్లినిక్‌లో 70 రకాల టెస్ట్‌లు ఉచితంగా చేస్తారు. 100 రకాల మందులు ఉచితంగా ఇస్తారు. వైద్యుల పరీక్ష ఉంటుంది. వీరే కాకుండా ఫిజియోథెరపిస్ట్‌లూ సేవలు అందిస్తారు. 'ఆనంద' అనే కార్యక్రమం ద్వారా సైకియాట్రీ కౌన్సెలింగ్ కూడా ఉంటుంది. 'అన్నింటికంటే ముఖ్యం మేము పేషెంట్స్‌ను ఒక కమ్యూనిటీగా మారుస్తాం. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిని ఒక గ్రూప్‌గా చేసి వారే ఒకరితో మరొకరు మాట్లాడుకుని తామంతా ఈ వ్యాధులను ఎదిరించవచ్చు అనే ధైర్యం పొందేలా చేస్తాం' అన్నారు ప్రియ. చికిత్స అందించడం ఎంత ముఖ్యమో వ్యాధి పట్ల అవగాహన, నివారణ అంతే ముఖ్యమని భావిస్తారు ఈ క్లినిక్‌లో. అందుకే బెంగళూరు పేదలు అనాహత్ ద్వారా లబ్ధి పొందుతున్నారు. ప్రియను, ఆమె తల్లి రాణి దేశాయ్‌ను అభిమానిస్తున్నారు. 'స్లమ్స్‌లో ఉన్నవారు క్లినిక్స్‌కు రారు. స్లమ్స్‌లో హెల్త్ క్యాంప్స్ విస్తృతంగా... క్రమబద్ధంగా జరగాలి. అప్పుడే దీర్ఘకాలిక వ్యాధులు బయటపడి చికిత్స మొదలవుతుంది. లేకుంటే అనవసర మరణాలు కొనసాగుతూనే ఉంటాయి. అందుకే అందరూ ఈ విషయమై ముందుకు రావాలి' అని కోరుతున్నారు ప్రియ.

# హ్యాట్రిక్ విక్టరీపై కన్నేసిన టీమిండియా



ఆసియాకప్ లీగ్ దశ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. గ్రూప్- ఏలో ఇప్పటికే సూపర్-4కి వెళ్లే జట్లపై అవగాహన రావడంతో ఈ మ్యాచ్ అప్రాధాన్యంగా మారిపోయింది. సూపర్-4లో మ్యాచ్ ప్రాక్టీస్ కోసం ఈ మ్యాచ్ ను భారత్ ఉపయోగించుకోనుంది. అలాగే జట్టులోని రిజర్వ్ ప్లేయర్ల సత్తా ను కూడా పరీక్షించనుంది. ఇక ఈ మ్యాచ్ అబుధాబిలో జరుగనుండగా, కచ్చితంగా బౌలింగ్ లైనప్ నుంచి మార్పులు ఎదురయ్యే అవకాశముంది. పిచ్ పేసర్లకు అనుకూలిస్తుండటంతో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రాకు విశ్రాంతినిచ్చి, అర్షదీప్ సింగ్ ను ఆడించే అవకాశముంది. ఈ ఫార్మాట్లో 99 వికెట్లు తీసిన అర్షదీప్.. మరో వికెట్ తీస్తే వంద టీ20 వికెట్లు తీసిన భారత బౌలర్ గా రికార్డులకెక్కుతాడు. అతనితోపాటు హర్షిత్ రాణాను కూడా ఆడించే అవకాశముంది. ఈ క్రమంలో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ లలో ఒకరికి విశ్రాంతినివ్వవచ్చు.ఈ టోర్నీలో రెండు మ్యాచ్ లు ఆడినప్పటికీ, మిడిలార్డర్లోని ముగ్గురు బ్యాటర్లు మాత్రం ఒక్క బంతిని కూడా ఎదుర్కోలేదు. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, సంజూ శాంసన్ కు అస్సలు బ్యాట్ పట్టే అవకాశం రాలేదు. ఈ క్రమంలో ఈ మ్యాచ్ లో బ్యాటింగ్ ఆర్డర్లో ముందుకు పంపించే అవకాశముంది. ఇక వరుసగా విఫలమవుతున్న శుభమాన్ గిల్ కు విశ్రాంతినిచ్చి, అతని స్థానంలో శాంసన్ ను ఓపెనర్ గా పంపించే అవకాశముంది. ఇదే జరిగితే అదనపు బ్యాటర్ గా రింకూ సింగ్ ని తీసుకునే అవకాశముంది. ఇక బ్యాటింగ్ లో అభిషేక్ శర్మ, తెలుగు స్టార్ తిలక్ వర్మ, సూర్య కుమార్ యాదవ్ సత్తా చాటుతున్నారు. ముఖ్యంగా విధ్వంసమే టార్గెట్ గా బరిలోకి దిగి, ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోస్తున్నారు. మరోసారి అలాంటి ఫీట్ నే ఒమన్ పై భారత అభిమానులు కోరుకుంటున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక భారత్, ఒమన్ జట్లు తొలిసారి అంతర్జాతీయంగా ముఖాముఖిగా తలపడనున్నాయి. ఇప్పటికే సూపర్-4కి అర్హత సాధించడంతో ఈ మ్యాచ్ భారత్ కు అంత ముఖ్యమైనది కాదు. అయితే వచ్చే ఏడాది జరిగే టీ20 ప్రపంచకప్ క్వాలిఫయర్స్ లో పాల్గొనడానికి ముందు ఒమన్ ఆడే.. ఫుల్ మెంబర్ జట్టు భారతే కావడం విశేషం. తొలి రెండు మ్యాచ్ ల్లో బ్యాటింగ్ వైఫల్యంతో ఇబ్బంది పడిన ఒమన్.. ఈ మ్యాచ్ లో కాస్త గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది. ఆసియాకప్ లో ఒక్క మ్యాచ్ గెలవకపోయినా, ట్రోఫీలో వచ్చే అనుభవం ఎంతో ఉపకరించనుంది. ఏదేమైనా ఈ మ్యాచ్ లో తమ ఉనికిని చాటుకుని, టోర్నీ నుంచి కాస్త సానకూలంగా వెళ్లాలని ఒమన్ జట్టు భావిస్తోంది.

# తరచూ వార్తల్లో నిలుస్తున్న పాండ్య




టీమ్ఇండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఈ మధ్య తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. అయితే అది తన ఆట పట్ల కాదు. కాంట్రవర్సీలో విషయంలో. కెరీర్?లో రాణించి నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్న పాండ్య, క్రికెట్?తోనే కాదు, వ్యక్తిగత జీవితంతో కూడా వార్తల్లో ఉంటాడు. ఇటీవల నటాషా స్టాంకోవిక్తో విడాకులు తీసుకున్న తర్వాత, అతడి వ్యక్తిగత జీవితంపై కొత్త రూమర్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.డివోర్స్? తర్వాత హాలీవుడ్ సింగర్, మోడల్ జాస్మిన్ వాలియాతో రిలేషన్?షిప్?లో ఉన్నట్లు, ఆమెతో డేటింగ్ చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఈ రిలేషన్ కూడా బ్రేక్ అయ్యిందన్న వార్తలు ఇటీవల వచ్చాయి. అయితే పాండ్య, నటాషాకు విడాకులు ఇవ్వకముందే జాస్మిన్?తో రిలేషన్?షిప్?లో ఉన్నాడా? అన్న కొత్త సందేహాలు తాజాగా పుట్టుకొస్తున్నాయి. దీనికి సోషల్ మీడియాలోని ఓ పోస్టే కారణం. మోడల్ జాస్మిన్ వాలియా ఇటీవల సోషల్ మీడియాలో ఓ వీడియో షేర్ చేశారు. అయితే ఓ యూజర్ ఈ పోస్ట్?కు చేసిన కామెంట్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ కామెంట్ ప్రకారం, ఆమె రిలేషన్?షిప్ దాదాపు రెండు సంవత్సరాలపాటు కొనసాగిందట. అలా అయితే 2024 జూలైలో నటాషా- హార్దిక్ విడాకులు ప్రకటించే కంటే ముందే జాస్మిన్తో రిలేషన్ మొదలైందన్న అనుమానం బలపడింది. అయితే ఆ కామెంట్ను జాస్మిన్ లైక్ చేయడం దీనికి మరింత బలం చేకూర్చినట్లైంది! దీంతో అభిమానులు ఇది ఓ మౌన అంగీకారమని భావిస్తున్నారు. హార్దిక్- జాస్మిన్ రూమర్స్ కొత్తవి కావు. ముందే వీరిద్దరూ తమతమ గ్రీస్ ట్రిప్కు సంబంధించిన ఫొటోలు ఒకే సమయంలో షేర్ చేయడంతో అనుమానాలు మొదలయ్యాయి. తర్వాత దుబాయ్లో కూడా వీరిద్దరూ కలిసి కనిపించారు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ఇండియా - పాకిస్థాన్ మ్యాచ్, ఆ తర్వాత బీచ్లో తీసుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అంతేకాదు, హార్దిక్ మ్యాచ్లకు జాస్మిన్ ప్రత్యక్షంగా హాజరై స్టాండ్స్లో చీర్స్ చేసిన సందర్భాలు ఉన్నాయి. 2025లో ఐపీఎల్?లోనూ ముంబయి ఇండియన్స్? మ్యాచ్?లకు జాస్మిన్ వాలియా హాజరైంది. అప్పుడు కూడా ఈ విషయం చర్చనీయాంశమైంది. కోల్?కతాతో మ్యాచ్?లో ఏకంగా జాస్మిన్ ముంబయి ఇండియన్స్ టీమ్ బస్సులో కనిపించింది. ప్లేయర్ల కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణించింది. సాధారణంగా అది కుటుంబ సభ్యులకే కేటాయించిన బస్ అయినా, జాస్మిన్ అందులో ఉండటం డేటింగ్ నిజమే అని అనుకున్నారు. హార్దిక్ పాండ్య- నటాషా స్టాంకోవిక్ 2020లో పెళ్లి చేసుకున్నారు. అదే ఏడాది అగస్త్య అనే కొడుక్కి తల్లిదండ్రులయ్యారు. 2023లో మరోసారి ఉదయపూర్లో ఘనంగా పెళ్లి వేడుక నిర్వహించారు. కానీ 2024లో విడాకుల ప్రకటన చేశారు. ఆ సమయానికి వారి మధ్య ఉన్న విభేదాలు కొత్తవేమీ కావని, చాలా కాలం క్రితమే ప్రారంభమయ్యాయని ఇప్పుడు అభిమానులు చర్చిస్తున్నారు. నటాషా - హార్దిక్ విడాకుల తర్వాత, జాస్మిన్ వాలియా రిలేషన్ అంటూ రూమర్స్ బయటకు వచ్చాయి. ఇప్పుడు మరో మోడల్ నటి మహికా శర్మతో కూడా ఆయన పేరు లింక్ అవుతోంది. దీంతో అభిమానుల్లో కొత్త సందేహం మొదలైంది. నటాషా, జాస్మిన్ సంబంధాల మధ్యే ఆయన కొత్త లవ్ స్టోరీ ప్రారంభమైందా అని ప్రశ్నలు వేస్తున్నారు. అయితే ఈ పుకార్లపై హార్దిక్ ఇప్పటిదాకా ఎటువంటి రియాక్షన్ ఇవ్వలేదు. జాస్మిన్ కూడా ప్రత్యక్షంగా ఏం చెప్పలేదు. కానీ సోషల్ మీడియాలో వచ్చే సంకేతాలు మాత్రం అభిమానుల్లో కొత్త చర్చలకు దారి తీస్తున్నాయి. ఇలా క్రికెట్?తోపాటు హార్దిక్ వ్యక్తిగత జీవితం కాంట్రవర్సీకి గురవుతున్నాడు. ఇది అతడి ఇమేజ్పై ఎలాంటి ప్రభావం చూపుతుందో అనేలా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# సూపర్-4కి లంక, బంగ్లాదేశ్



ఆసియాకప్ 2025 సూపర్-4 జట్లపై స్పష్టత వచ్చింది. గురువారం జరిగిన లీగ్ మ్యాచ్ లో ఆఫ్ఘనిస్తాన్ పై శ్రీలంక 6 వికెట్లతో గెలుపొందింది. దీంతో గ్రూప్-బి నుంచి లంకతోపాటు బంగ్లాదేశ్ సూపర్ -4కి చేరుకుంది. ఇప్పటికే గ్రూప్-ఏ నుంచి ఇండియా, పాకిస్తాన్ లు ఈ దశకు చేరుకున్న సంగతి తెలిసిందే. అబుధాబిలో జరిగిన ఈమ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్గాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 168 పరుగుల భారీ స్కోరు సాధించింది. వెటరన్ ఆల్ రౌండర్ మహ్మద్ నబీ స్టన్నింగ్ ఫిఫ్టీ (22 బంతుల్లో 60, 3 ఫోర్లు, 6 సిక్సర్లు) సిక్సర్ల వర్షం కురిపించి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో నువాన్ తుషారకు నాలుగు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ కు దిగిన లంక.. 18.4 ఓవర్లలో 4 వికెట్లకు 171 పరుగులు చేసి గెలుపొందింది. ఓపెనర్ కుశాల్ మెండిస్ సూపర్బ్ ఫిఫ్టీ (52 బంతుల్లో 74 నాటౌట్, 10 ఫోర్లు) తో మెరిసి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్ జాయ్ ఒక వికెట్ తీసి పొదుపుగా బౌలింగ్ చేశాడు.ఈ విజయంతో టోర్నీ నుంచి ఆఫ్గాన్ నిష్క్రమించింది. ఇప్పటికే హాంకాంగ్ కూడా నాకౌట్ అయిన సంగతి తెలిసిందే. దీంతో లంకతోపాటు బంగ్లా కూడా సూపర్-4కి అర్హత సాధించాయి.ఫస్ట్ బ్యాటింగ్ చేసినఆఫ్గాన్కు శుభారంభం దక్కలేదు. రహ్మానుల్లా గుర్బాజ్ (14), సాదిఖుల్లా అటల్ (18) త్వరగానే పెవిలియన్ కు చేఆరు. మిడిలార్డర్ కూడా విఫలం కావడంతో ఓ దశలో 79 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దవలో రషీద్ ఖాన్ (24) తో కలిసి నబీ ఇన్నింగ్స్ ను చక్కదిద్దాడు. ఆరంభం నుంచి దూకుడుగా ఆడి, జట్టు భారీ స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించాడు. చివర్లో సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. దీంతో 20 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దీంతో ఆఫ్గాన్ భారీ స్కోరు సాధించగలిగింది. కాస్త పెద్ద టార్గెట్ తోనే బరిలోకి దిగిన లంకకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఫామ్ లో ఉన్న పతుమ్ నిసాంక (6), కమిల్ మిషార (4) త్వరగా ఔటయ్యారు. ఈ దశలో కుశాల్ పెరీరా (28) తో కలిసి కీలక భాగస్వామ్యాన్ని మెండిస్ నెలకొల్పాడు. వీరిద్దరూ ఆఫ్గాన్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొని, మూడో వికెట్ కు 45 పరుగులు జోడించి, ఇన్నింగ్స్ ను కుదుట పర్చారు. ఆ తర్వాత పెరీరా ఔటైనా, మెండిస్ మాత్రం జోరు తగ్గించలేదు. 40 బంతుల్లో అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. కమిందు మెండిస్ (26 నాటౌట్) తో కలిసి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. అబేధ్యమైన ఐదో వికెట్ కు వీరిద్దరూ 52 పరుగులు జోడించడం విశేషం. ఇక ఈ టోర్నీలో ఆడిన మూడు మ్యాచ్ ల్లోనూ గెలిచి, అజేయంగా లంక నిలవడం విశేషం. శనివారం నుంచి సూపర్-4 మ్యాచ్ లు ప్రారంభం అవుతుండగా, తొలి మ్యాచ్ లో బంగ్లాతో లంక తలపడనుంది.

# యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్ విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ

టీమిండియా మాజీ ఆల్రౌండర్ యువరాజ్ సింగ్ తన ఆరాధ్య క్రికెటర్ అని విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ తెలిపాడు. యువరాజ్ సింగ్ కొట్టిన 6 బంతుల్లో 6 సిక్సలతోటే తాను క్రికెటర్ కావాలనుకున్నానని, టీమిండియాకు ప్రాతినిథ్యం వహించాలనుకున్నానని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025 టోర్నీలో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్ చెలరేగాడు. పసికూన యూఏఈతో పాటు దాయాదీ పాకిస్థాన్ బౌలర్లను చెడుగుడు ఆడాడు.యూఏఈతో మ్యాచ్లో ఎదుర్కొన్న తొలి రెండు బంతులనే సిక్సర్, ఫోర్గా మలిచిన అభిషేక్ 13 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలతో 31 పరుగులతో చిన్నపాటి తుఫాన్ సృష్టించాడు. పాకిస్థాన్తో మ్యాచ్లో షాహిన్ షా అఫ్రిదిని చితక్కొట్టాడు. ఇన్నింగ్స్ తొలి రెండు బంతులను 4, 6గా తరలించాడు. అతని మరుసటి ఓవర్లో మరో సిక్స్, బౌండరీ బాదాడు. 16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సలతో 30 పరుగులు చేసి వెనుదిరిగాడు. దాంతో షాహిన్ షా అఫ్రిది ఊపిరి పీల్చుకున్నాడు. అతని ఫియర్లెస్ గేమ్ అభిమానులతో పాటు ప్రత్యర్థి ఆటగాళ్లను ఆకట్టుకుంది. స్పిన్ ఆల్రౌండర్గా కెరీర్ ప్రారంభించిన అభిషేక్ శర్మ యువరాజ్ సింగ్ మార్గదర్శకంలో విధ్వంసకర బ్యాటర్గా మారాడు. అభిషేక్ శర్మకు యువరాజ్ సింగ్ దగ్గరుండి బ్యాటింగ్ మెళకువలు నేర్పించాడు. అతని గైడెన్స్ అభిషేక్ శర్మకు కలిసొచ్చింది. ఐపీఎల్లో సన్రైజర్స్ హైదరాబాద్ తరఫున విధ్వంసకర ఇన్నింగ్స్లు ఆడిన అభిషేక్.. ఆ ప్రదర్శనతో టీమిండియాలోకి ఎంట్రీ ఇచ్చి అదరగొడుతున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన అభిషేక్ శర్మ.. తన మెంటార్ యువరాజ్ సింగ్ తనకు ఎంతో స్ఫూర్తిదాయకమని చెప్పాడు.'యువరాజ్ సింగ్ నా ఆరాధ్య క్రికెటర్. యువీ పా.. ఒకే ఓవర్లో 6 సిక్సలు కొట్టడం, భారత్ గెలిచిన ప్రపంచకప్ టోర్నీల్లో మెరుగైన ప్రదర్శన చేయడం నన్ను ఎంతో ఆకట్టుకున్నాయి. ఆ క్షణమే టీమిండియాకు ప్రాతినిథ్యం వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. యువీ పాను స్ఫూర్తిగా తీసుకొనే తాను క్రికెటర్గా ఎదిగాను.'అని ఓ ఇంటర్వ్యూలో అభిషేక్ శర్మ తెలిపాడు. అరంగేట్ర టీ20 ప్రపంచకప్ 2007లో ఇంగ్లండ్ దిగ్గజ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్లో యువరాజ్ సింగ్ 6 బంతుల్లో 6 సిక్సలు బాదిన సంగతి తెలిసిందే. భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్తో పాటు 2011 వన్డే ప్రపంచకప్లో యువరాజ్ సింగ్ మెరుగైన ప్రదర్శన చేశాడు. ముఖ్యంగా 2011 వరల్డ్ కప్లో క్యాన్సర్తో పోరాడుతూనే దేశం తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడు. ఆస్ట్రేలియాతో మ్యాచ్లో అతను మైదానంలో రక్తపు వాంతులు చేసుకున్నాడు. అయినా వెనకడుగు వేయకుండా టోర్నీలో కొనసాగి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. అనంతరం క్యాన్సర్కు చికిత్స తీసుకోని కోలుకున్న యువరాజ్ సింగ్.. మునపటిలా ఆడలేకపోయాడు. దాంతో భారత జట్టుకు దూరమై 2019లో రిటైర్మెంట్ ప్రకటించాడు.



# మిచెల్ పెర్రీ విచిత్రమైన రికార్డు



క్రికెట్ చరిత్రలో అరుదైన రికార్డులు ఎన్నో ఉంటాయి. కానీ ఈ రికార్డు మాత్రం ఒక బౌలర్కు నిజంగానే షాక్నిచ్చింది. ఆస్ట్రేలియా వన్డే కప్లో మిచెల్ పెర్రీ అనే బౌలర్ తన బౌలింగ్లో ఏకంగా 101 పరుగులు ఇచ్చి, ఒక అరుదైన సెంచరీ నమోదు చేసుకున్నాడు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న వన్డే కప్లో విక్టోరియా జట్టుకు చెందిన బౌలర్ మిచెల్ పెర్రీ ఒక విచిత్రమైన రికార్డును సాధించాడు. బ్యాటింగ్లో సెంచరీ చేస్తే గర్వంగా అనిపిస్తుంది, కానీ బౌలర్గా సెంచరీ చేస్తే మాత్రం బాధే మిగులుతుంది. పెర్రీ విషయంలో ఇదే జరిగింది. అతను తన బౌలింగ్లో ఏకంగా 101 పరుగులు ఇచ్చి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ చెత్త రికార్డుతో అతడి పేరు ఆస్ట్రేలియా వన్డే కప్ చరిత్రలో రెండో అత్యంత ఖరీదైన బౌలర్గా నమోదైంది.విక్టోరియా జట్టు తరపున తస్మానియన్ టైగర్స్ జట్టుపై ఆడుతూ మిచెల్ పెర్రీ 9.3 ఓవర్లలో 101 పరుగులు ఇచ్చాడు. అయితే, అదృష్టం కొద్దీ ఒక పరుగుతో ఆస్ట్రేలియా వన్డే కప్లో అత్యంత ఖరీదైన బౌలర్గా నిలవకుండా తప్పించుకున్నాడు. ఈ రికార్డు ఇంతకుముందు విక్టోరియా బౌలర్ విల్ సదర్లాండ్పై ఉంది. సదర్లాండ్ 10 ఓవర్లలో 102 పరుగులు ఇచ్చాడు.తస్మానియన్ టైగర్స్ జట్టు 49.3 ఓవర్లలో 381 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఈ భారీ స్కోర్కు మిచెల్ పెర్రీ బౌలింగ్ కూడా ఒక కారణం. మొత్తం 381 పరుగులలో పెర్రీ ఒక్కడే 101 పరుగులు ఇచ్చాడు. అయితే, ఇక్కడ ఒక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. అతను ఈ మ్యాచ్లో విక్టోరియా జట్టుకు అత్యంత విజయవంతమైన బౌలర్గా కూడా నిలిచాడు. తస్మానియన్ టైగర్స్ కోల్పోయిన 10 వికెట్లలో, 4 వికెట్లు పెర్రీకే దక్కాయి. అంటే, ఒకేసారి అత్యంత ఖరీదైన బౌలర్గా, అత్యంత విజయవంతమైన బౌలర్గా నిలవడం చాలా విచిత్రం.ఈ మ్యాచ్లో తస్మానియన్ బ్యాట్స్మెన్లు చెలరేగి ఆడారు. ముఖ్యంగా, మాథ్యూ వేడ్ కేవలం 68 బంతుల్లో 6 సిక్సలు, 8 ఫోర్ల సహాయంతో 105 పరుగులు చేసి సెంచరీ సాధించాడు. అతని స్ట్రైక్ రేట్ 154.41గా ఉంది. వేడ్తో పాటు, మిచెల్ ఓవెన్ 252కి పైగా స్ట్రైక్ రేట్తో 53 పరుగులు చేయగా, నిఖిల్ చౌదరి 49 బంతుల్లో 67 పరుగులు చేశాడు. ఈ విధ్వంసకర బ్యాటింగ్ ముందు పెర్రీ బౌలింగ్ తేలిపోయింది.

# వరల్డ్ రికార్డ్ సాధించిన నబీ

ఆఫ్ఘనిస్థాన్ సీనియర్ ఆల్?రౌండర్ మహ్మద్ నబీ శ్రీలంకతో మ్యాచ్?లో వరల్డ్? రికార్డ్? సాధించాడు. ఈ మ్యాచ్?లో అఫ్గాన్ ఓడిపోయినప్పటికీ, నబీ తన తుఫాన్ ఇన్నింగ్స్?తో అలరించాడు. బౌండరీలతో ప్రత్యర్థి శ్రీలంక బౌలింగ్?ను ఊచకోత కోశాడు. నబీ ఈ మ్యాచ్?లో 22 బంతుల్లోనే 60 పరుగులు చేసి ఔరా అనిపించాడు. దీంతో తన పేరును పలు రికార్డుల్లో నమోదు చేసుకున్నాడు. ఈ మ్యాచ్?లో అఫ్గాన్ బ్యాటింగ్?లో నబీ ఇన్నింగ్సే హైలైట్. ఏడో స్థానంలో బ్యాటింగ్?కు వచ్చిన నబీ 272.73 స్ట్రైక్? రేట్?తో విశ్వరూపం ప్రదర్శించాడు. అతడు తమ ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్ దునిత్ వెలలాగే బౌలింగ్?లో వరుసగా ఐదు బంతుల్లో ఐదు సిక్సర్లు కొట్టి అందరి దృష్టిని ఆశ్చర్యానికి గురి చేశాడు. తొలి మూడు బంతులను స్టాండ్స్?లోకి పంపాడు. నాలుగో బంతి నో బాక్ కాగా, తర్వాత రెండు బంతుల్లోనూ రెండు సిక్స్?లతో అలరించాడు. ఆఖరి బంతికి రనౌట్?గా వెనుదిరిగాడు. దీంతో 20వ ఓవర్లో అఫ్గాన్?కు ఏకంగా 32 పరుగులు వచ్చాయి. ఈ మ్యాచ్?లో నబీ ఆఖరి ఓవర్లో హాఫ్ సెంచరీ మార్క్?కు చేరుకున్నాడు. అతడు 20 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. ఈ ఇన్నింగ్స్?లో మూడు ఫోర్లు, ఆరు సిక్సర్లు బాదాడు. ఈ ఇన్నింగ్స్తో ఆసియా కప్ చరిత్రలోనే (%ు%20 ఫార్మాట్) అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసిన అతిపెద్ద వయస్కుడిగా అరుదైన ఘనత సాధించాడు. ప్రస్తుతం నబీ వయస్సు 40 సంవత్సరాల 260 రోజులు. కాగా, 40ఏళ్లు దాటినా నబీ ఇంకా ఇంటర్నేషన్ టీ20ల్లో కొనసాగుతున్నాడు. ఈ క్రమంలోనే టీ20 అంతర్జాతీయ క్రికెట్లో 40ఏళ్ల తర్వాత హాఫ్ సెంచరీ సాధించిన రెండో బ్యాటర్?గాను నబీ రికార్డు సాధించాడు. ఈ లిస్ట్?లో టాప్ ప్లేస్?లో విండీస్ దిగ్గజం, యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ ఉన్నాడు. అతడు 2021లో గ్రోస్ ఐలెట్ వేదికగా ఆస్ట్రేలియాపై 67 పరుగులు బాదాడు. ఆ రోజుకు గేల్ వయసు 41 సంవత్సరాల 294 రోజులు. అలాగే అఫ్గానిస్థాన్ తరపున అత్యంత వేగవంతమైన టీ20 అంతర్జాతీయ అర్ధ సెంచరీ సాధించిన తొలి ఆటగాడిగానూ మహ్మద్ నబీ, అజ్మతుల్లా ఓవర్జాయ్?తో సమంగా నిలిచాడు. ఈ ఇద్దరూ 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్క్ అందుకున్నారు.


# శతక్కొట్టిన పడిక్కల్, ధ్రువ్ జురెల్!

సొంతగడ్డపై ఆస్ట్రేలియా-ఏతో జరిగిన తొలి అనధికారిక టెస్ట్ను భారత్-ఏ డ్రా చేసుకుంది. లక్నో వేదికగా శుక్రవారం ముగిసిన ఈ మ్యాచ్లో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత-ఏ జట్టు అద్భుత ప్రదర్శన కనబర్చింది. నాలుగు రోజుల పాటు సాగిన ఈ మ్యాచ్లో ఇరు జట్ల బ్యాటర్లు మెరుగైన ప్రదర్శన చేశారు.ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్-ఏ 98 ఓవర్లలో 532/6 స్కోర్ వద్ద డిక్లేర్ ఇచ్చింది. సామ్ కొన్స్టాస్(109), జోష్ ఫిలిప్పే(123 నాటౌట్) శతకాలతో రాణించగా.. కాంప్బెట్ కెల్లవూ(88), లియామ్ స్కాట్(81), కూపర్ కొన్నొల్లీ(70) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో హర్ష్దూబే మూడు వికెట్లు తీయగా.. గుర్నూర్ బ్రార్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఖలీల్ అహ్మద్కు ఒక వికెట్ దక్కింది.అనంతరం భారత్-ఏ తొలి 141.1 ఓవర్లలో 531/7 స్కోర్ వద్ద డిక్లేర్డ్ ఇచ్చింది. దేవదత్ పడిక్కల్(150), ధ్రువ్ జురెల్(140) హాఫ్ సెంచరీలతో రాణించగా.. నారయణ జగదీశన్(73), సాయి సుదర్శన్(73) హాఫ్ సెంచరీలతో సత్తా చాటారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(8) తీవ్రంగా నిరాశపర్చాడు. ఆసీస్ బౌలర్లలో కోరే మూడు వికెట్లు తీయగా.. ఓ నీల్, గ్జేవియర్, లియామ్ స్కాట్, కూపర్ కొన్నొల్లీ తలో వికెట్ తీసారు. అనంతరం ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్లో 16 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 56 పరుగులు చేసింది. ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో ఇరు జట్ల అంపైర్లు డ్రాకు అంగీకరించారు.సెప్టెంబర్ 23 నుంచి లక్నో వేదికగానే ఇరు జట్ల మధ్య రెండో అనధికారిక టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్లో టీమిండియా వెటరన్ బ్యాటర్ కేఎల్ రాహుల్తో పాటు మహమ్మద్ సిరాజ్ బరిలోకి దిగనున్నారు. వెస్టిండీస్తో రెండు టెస్టల సిరీస్కు ఈ మ్యాచ్తో రిథమ్ అందుకోనున్నారు. ఈ రెండు అనధికారిక టెస్ట్ సిరీస్ల్లో మెరుగైన ప్రదర్శన చేసే ఆటగాళ్లకు వెస్టిండీస్తో టెస్ట్ సిరీస్లో చోటు దక్కనుంది.

# ఒమన్పై టీమిండియా కొత్త చరిత్ర సృష్టిస్తుందా?

ఆసియా కప్ 2025లో భాగంగా ఇండియా, ఒమన్ మధ్య మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్లో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఈ మ్యాచ్ అబుదాబిలోని షేక్ జాయెద్ క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది.ఈ మ్యాచ్ భారత్కు చాలా స్పెషల్. టీమిండియా ఆడుతున్న 250వ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఇది. ఈ ఘనత సాధించిన రెండో దేశంగా భారత్ నిలవనుంది. ఇప్పటివరకు పాకిస్తాన్ మాత్రమే అత్యధికంగా టీ20 మ్యాచ్లు ఆడింది.అబుదాబిలోనిఈస్టేడియంలో టీమిండియా చాలా తక్కువ మ్యాచ్లు ఆడింది. కానీ ప్రస్తుత ఫామ్ను బట్టి చూస్తే, ఈ మ్యాచ్లో ఎలాంటి ఇబ్బంది ఉండదని భావిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. టీ20 ఫార్మాట్లో ఇండియా, ఒమన్ తలపడటం ఇదే మొదటిసారి. ఈ మ్యాచ్ ఫలితం టోర్నమెంట్లో ఎలాంటి ప్రభావంచూపదు,ఎందుకంటే గ్రూప్-ఎ నుంచి భారత్, పాకిస్తాన్ ఇప్పటికే సూపర్-4కు అర్హత సాధించాయి.అయినప్పటికీ,రెండు జట్లు తమ అత్యుత్తమ ప్రదర్శనను కనబరచాలని చూస్తున్నాయి. ముఖ్యంగా ఒమన్ జట్టు, కనీసం ఒక్క విజయం సాధించి టోర్నమెంట్ నుంచి బయటకు వెళ్లాలని ఆశిస్తోంది.

# జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారా? అయితే కాసిన్ని ఖర్జూరాలు తినండి..



ఏడాది పొడవునా మార్కెట్‌లో లభించే పండ్లలో ఖర్జూరం ఒకటి. వివిధ రకాల ఖర్జూరాలు మార్కెట్లో లభిస్తుంటాయి. అన్ని రకాల ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే వీటిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. రోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం. ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి6, కె అధికంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఖర్జూరంలో పోషక విలువలు చాలా



ఎక్కువ. ఖర్జూరం తినడం వల్ల ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి చక్కెరలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. అందుకే ఉపవాసం తర్వాత ఖర్జూరం తినడం మంచిది. ఖర్జూరం పొట్టకు చాలా మంచిది. ఖర్జూరాలు జీర్ణక్రియలో సహాయపడతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పీచు పుష్కలంగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరం గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఖర్జూరాలు హృదయనాళ వ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే శక్తి కూడా ఖర్జూరాలకు అధికంగా ఉంటుంది. ఖర్జూరంలో చక్కెర ఉన్నప్పటికీ ఇవి రక్తంలో చక్కెరను పెంచవు. అయినప్పటికీ డయాబెడిస్ పేషెంట్లు వీటిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

# వీరికి సంజీవని ఈ పండు.. రోజూ ఒకటి తిన్నారంటే ఈ వ్యాధికి దీన్ని మించిన దివ్యౌషధం లేదు.!

రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పండ్లు తినడం. కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల సహజంగా మీ శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాంటి వాటిలో అవకాడో ఒకటి. దీనిని బటర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు మన శరీరానికి చాలా పోషకాలను అందిస్తుంది. అవకాడోలో కూరగాయల మాదిరిగానే ఆరోగ్యకరమైన పదార్థాలు ఉంటాయి. ఇందులో కొవ్వు అధికంగా ఉన్నప్పటికీ, ఇది మీ శరీరాన్ని అదనపు కొవ్వు నుండి రక్షిస్తుంది.మీ శరీరం ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు ఈ పండును పచ్చిగా తినవచ్చు. అవకాడో మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.అవకాడోలో ఉండే కొవ్వు ఆమ్లాలు, లైపేస్ ఎంజైమ్ శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ బి, విటమిన్ కె, విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. అవకాడోలో ఉండే పొటాషియం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడోలో ఉండే ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.



## కొబ్బరినీళ్లు తాగే అలవాటుందా..? ఈ సమస్యలున్న వారు అస్సలు తాగకూడదంట.. ఇక మీ ఇష్టం..

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఈ తరుణంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ముఖ్యంగా ఎండాకాలంలో చాలామంది డీహైడ్రేషన్ సమస్యతో బాధపడుతుంటారు. వాస్తవానికి.. శరీరంలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఒకవేళ నీటిశాతం తగ్గితే.. అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. బాడీ డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు కొబ్బరి నీరు అమృతంలా పనిచేస్తుంది.. వాస్తవానికి కొబ్బరి నీరు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, కాల్షియం, కాపర్, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడతాయి.. కొబ్బరినీళ్లు ఎప్పుడు తాగినా తాగినా మంచిదే కానీ.. కొందరికి మాత్రం సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. కొన్ని సమస్యలున్న వారు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. ఏ వ్యాధితో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదో ఇప్పుడు తెలుసుకోండి. కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉన్నవారు: కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. మధుమేహ రోగులు: మధుమేహ వ్యాధిగ్రస్తులు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఎందుకంటే దానిలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువ. అందుకే.. కొబ్బరినీళ్లు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది. అలర్జీ: అలర్జీ బాధితులు కొబ్బరినీళ్లు తాగకూడదు. కొబ్బరి నీరు తాగితే చర్మంపై దురద, మంట, చర్మం ఎర్రబడడం వంటి అనేక సమస్యలను ఎదుర్కొవలసి ఉంటుంది. అధిక రక్తపోటు: అధిక రక్తపోటుతో బాధపడేవారు కూడా సాధ్యమైనంతమేరకు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. అయితే, వైద్యుల సలహా మేరకు మాత్రం కొబ్బరి నీళ్లు తాగవచ్చు.



## కప్పు కాఫీ.. తాగితే అమేజింగ్ అంతే.! వీళ్లు మాత్రం అస్సలు జోలికి వెళ్లొద్దు..



ప్రపంచవ్యాప్తంగా కాఫీ లవర్స్ చాలామందే ఉంటారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కొంతమందికి కాఫీ తాగనిదే రోజు గడవదు. అంతలా ఎడిక్ట్ అవుతారు. ఉదయాన్నే బెడ్ కాఫీ తాగితేనే గానీ తమ రోజు మొదలుపెట్టరు. అయితే కాఫీ లిమిట్‌గా తాగితే ఫర్వాలేదు. కాని అధిక మోతాదులో తీసుకుంటేనే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఈ వ్యాధులు ఉన్నవారు కాఫీని అస్సలు తాగకూడదు. మీరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటే.. అస్సలు కాఫీ తాగొద్దు. కాఫీలో కెఫిన్ శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడు నరాలపై ప్రభావం చూపిస్తుంది. అలాగే రక్త ప్రసరణ కూడా మందగిస్తుంది. అధిక మొత్తంలో కెఫిన్ శరీరంలోకి చేరితే.. మైగ్రేన్ మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది. మీకు హై-బీపీ ఉన్నట్లయితే.. కాఫీ తాగకండి. కాఫీ తాగడం వల్ల రక్తపోటు స్థాయి మరింతగా పెరుగుతుంది. దాని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ తాగడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో బీపీలో హెచ్చుతగ్గులు ఉండొచ్చు. డయాబెటిక్ పేషెంట్లు కాఫీ తాగడం మానేయాలని చాలామంది ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాఫీ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తంలో చక్కెర స్థాయి అసమతుల్యంగా ఉన్నవారు కూడా కాఫీ తాగకూడదు. గర్భధారణ సమయంలో కాఫీ తాగడం మంచిది కాదు. కాఫీలో ఉండే కెఫిన్ శాతం మీ శరీరంలోని రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. దీని వల్ల కడుపులో పెరుగుతున్న పిండానికి రక్తం సరఫరాలో అసమతుల్యత ఏర్పడుతుంది. ఒకవేళ మీకు ఒత్తిడిని ఎదురుకుంటున్నట్లయితే.. కాఫీ గురించి అస్సలు ఆలోచించొద్దు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాఫీని ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో కార్టిసోల్ హార్మోన్‌పై అధిక ప్రభావం పడుతుంది. ఇది ఒత్తిడిని మరింత ఎక్కువ చేస్తుంది. కాగా, ఈ వార్త కేవలం పలు అధ్యయనాలు, వైద్య నిపుణుల రీసెర్చ్ ఆర్టికల్స్ ఆధారంగా ప్రచురించింది మాత్రమే. మీరు ఏదైనా డైట్ ఫాలో కావాలన్నా.. డాక్టర్ సలహా కచ్చితంగా తీసుకోండి.

## మీ బుజ్జాయి కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజుకొక్కసారి ఇలా చేయండి



మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. చూపు లేని లోకం అంధకారం అని పెద్దలు అందుకే అంటారు. కాబట్టి కంటి సంరక్షణ చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చిన్నప్పటి నుంచే ఫోన్ స్క్రీన్‌కు అలవాటు పడుతున్నారు. దీంతో పిల్లల కళ్ళు బాల్యం దశలోనే ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి చిన్న వయసు నుంచే పిల్లల కళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వయసు పెరిగే కొద్దీ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి. మీ కంటిపాప చూపును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆయుర్వేదాన్ని ఆశ్రయించవచ్చు. మంచి కంటి చూపుకు, కంటి సంరక్షణకు ఆయుర్వేద నివారణలు ఎంతో ఉపయోగపడతాయి. తర్పన్ అనేది ఒక రకమైన ఆయుర్వేద చికిత్స. ఇది కళ్ళను తేమగా ఉంచడానికి, దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది కంటి దురదను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. నెయ్యిని కళ్లపై నెమ్మదిగా రాసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కళ్లను కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కళ్లకు చాలా మంచిది. కళ్లలోకి చేరే రకరకాల దుమ్ము, కాలుష్య కారకాలను తొలగించి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే అధిక వేడి, చల్లటి నెయ్యిన కళ్లకు ఎప్పుడూ పూయకూడదు. అలాగే కళ్లపై ప్రత్యక్ష సూర్యకాంతి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల కళ్లలోకి యువి కిరణాలు నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుండి కళ్ళను రక్షించడం కూడా అవసరమే. నేటి యుగంలో పిల్లల ముందు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ స్క్రీన్‌లు కనిపిస్తున్నాయి. వాటిని నివారించలేం. అయితే పిల్లలను స్క్రీన్‌కు దూరం ఉంచడం మీ చేతుల్లో పనే. ఇది మీ పాపాయి కళ్లను కొంత వరకు కాపాడుతుంది. ఆయుర్వేదం ప్రకారం సోంపు గింజలు తినడం కళ్ళకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు గింజలు నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఉపయోగపడతాయి. కాబట్టి రోజూ భోజనం తిన్న తర్వాత సోపు తింటే కళ్లకు మేలు చేస్తుంది. అలాగే త్రిఫల, ఉసిరి కళ్లకు చాలా మేలు చేస్తుంది. త్రిఫల పొడి, ఉసిరి పొడి కలిపి మీ చిన్నారికి ఆహారంలో ఇవ్వవచ్చు. దానితో పాటు కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా అలవాటు చేయాలి. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాన్ని పిల్లలకు తినిపిస్తే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

## పోషకాల్లో తిరుగులేని పొద్దుతిరుగుడు.. తింటే అద్భుతమైన శక్తి



పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ బి6, ఫైబర్, ఐరన్, జింక్, కాపర్, ఫాస్పరస్ మరియు కాల్షియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ ఎముకలను బలోపేతం చేయడమే కాకుండా మీ జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుచుకోవచ్చు. అలాగే, అవి డయాబెటిక్ రోగులకు ఔషధం లాంటివి. ఎందుకంటే వీటి సహాయంతో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడంలో సహాయపడతాయి. పొద్దుతిరుగుడు పువ్వుకు ఎంత అందం ఉంటుందో, దాని గింజల్లో అంత ఆరోగ్యం దాగివుందని నిపుణులు అంటున్నారు. పొద్దుతిరుగుడు విత్తనాలు ఆరోగ్యానికి వరం లాంటివి. ప్రతిరోజూ వాటిని తినడం వల్ల ఈ అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. నేటి అనారోగ్యకరమైన జీవనశైలిలో, ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో పొద్దుతిరుగుడు విత్తనాలను చేర్చుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ నుండి రక్తపోటు వరకు నియంత్రించవచ్చు. పొద్దుతిరుగుడులో డైటరీ ఫైబర్, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి. ఇవి అనేక వ్యాధులలో గొప్ప ప్రయోజనాలను అందిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో అద్భుతమైన ఆరోగ్య నిధి దాగి ఉంది. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఆహారంలో కొన్ని గింజలను చేర్చుకోవడం చాలా మేలు చేస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను ఉపయోగించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే పొద్దుతిరుగుడు విత్తనాలను తీసుకోవడం ద్వారా, మీరు మలబద్ధకం సమస్య నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు విత్తనాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, ఈ విత్తనాలను తీసుకోవడం ద్వారా మీరు చాలా వరకు ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు గింజలు డయాబెటిక్ రోగులకు ఒక ఔషధం లాంటివి., ఎందుకంటే వాటిలో పాలీసాచురేటెడ్ కొవ్వు పుష్కలంగా ఉంటుంది. కార్బోహైడ్రేట్ పరిమాణం తక్కువగా ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను తినడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. వాటిలో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో సన్‌ఫ్లవర్ సీడ్స్ రెగ్యులర్ వినియోగం బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని అదుపులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కూడా ఈ విత్తనాలు చాలా మేలు చేస్తాయి. మీరు కూడా కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఎందుకంటే ఇందులో కాల్షియం, మెగ్నీషియం, జింక్ మరియు ఇనుము మంచి మొత్తంలో ఉంటాయి. పొట్టను శుభ్రం చేయడంలో పొద్దుతిరుగుడు గింజలకు మరోకటి పోటీ లేదు. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, శరీరంలోని టాక్సిన్స్‌ను కూడా బయటకు పంపవచ్చు . ప్రతిరోజూ 2 టేబుల్ స్పూన్ల పొద్దుతిరుగుడు విత్తనాలు మీ ఆరోగ్యానికి వరం కంటే తక్కువ కాదు.

# వ్యాపారం

## జియో కస్టమర్లకు గుడ్‌న్యూస్..

### మళ్లీ ఉచిత ఆఫర్..సూపర్‌ఫాస్ట్ ఇంటర్నెట్




టెలికమ్యూనికేషన్ రంగంలోకి అడుగుపెట్టిన వెంటనే కోట్లాది మంది కస్టమర్లను కూడగట్టుకున్న జియో ఇప్పుడు తన వినియోగదారులకు మరో శుభవార్త అందించింది. సంస్థ ఎప్పటికప్పుడు అనేక నియమాలను మారుస్తుంది. ఇప్పుడు జియో తన కస్టమర్ల కోసం కొత్త ప్లాన్‌లను తీసుకురావడానికి సిద్ధమవుతోంది. ఈ ప్లాన్ 2024 చూడాలనుకునే వ్యక్తుల కోసం మీకు ఆఫర్ 2024 గురించి తెలుసుకోండి. ఆకాష్ అంబానీకి చెందిన జియో ఈ ఐపీఎల్ సీజన్‌లో 50 రోజుల పాటు ఉచిత బ్రాడ్‌బ్యాండ్ సర్వీస్ ప్లాన్‌ను అందిస్తోంది. జియో ఫైబర్, జియో ఎయిర్ ఫైబర్ కస్టమర్లకు ఇది కొత్త ప్లాన్. ఈ ఆఫర్ 5+% మొబైల్ కనెక్షన్‌పై అందుబాటులో ఉంది. ఇందులో కస్టమర్ బిల్లింగ్ ప్లాన్‌ను కూడామార్చుకోవచ్చు. మీరు ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ లేదా 12నెలల ముందుగా చెల్లించినా ఈ ఆఫర్ మీకు అందుబాటులో ఉంటుంది. మీరు దీన్ని సులభంగా కనెక్ట్ చేయవచ్చు. 50 రోజుల ఉచిత వోచర్‌తో ఇంటి సేవను పొందవచ్చు. బ్రాడ్‌బ్యాండ్ ఇన్‌స్టాల్ చేసిన7 రోజులలోపు ఈవోచర్ క్రెడిట్ చేయబడుతుంది. కస్టమర్‌లు 50రోజుల తగ్గింపు వోచర్‌ను సులభంగా పొందవచ్చు. రాబోయే బిల్లింగ్ సైకిల్‌లో కూడా దీనిని సర్దుబాటు చేయవచ్చు. తగ్గింపు వోచర్ 2 సంవత్సరాల వరకు చెల్లుబాటు అవుతుంది. ఈ ప్లాన్ 30 ఏప్రిల్ 2024 వరకు మాత్రమే చెల్లుబాటుఅవుతుంది. 50రోజులుఉచితంఅంటేజియోమరోసారి డిస్కౌంట్ ఆఫర్‌లోకి ప్రవేశించింది.

## ఈ-సైకిల్‌పై స్టైలిష్ లుక్‌లో ధోనీ






ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలు ప్రజాదరణ పొందుతున్నాయి. ఉన్నత వర్గం నుంచి పేదల వరకూ ఈవీ వాహనాలను ఇష్టపడుతున్నారు. అయితే ఎలక్ట్రిక్ బైక్స్, ఎలక్ట్రిక్ కార్ల విషయాన్ని పక్కన పెడితే ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ సైకిళ్లు కూడా వినియోగదారులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఎలక్ట్రిక్ సైకిల్ క్రికెటర్ ఎంఎస్ ధోని రైడ్ చేసే వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ధోనీ ఇప్పటికే అతను చాలా మంది కొనాలనుకునే అనేక రకాల మోటార్‌సైకిళ్లు, కార్ల సేకరించి ఉంచాడు. వాహనాల కలెక్షన్ ధోనీ హాబీ అనే విషయం చాలా మందికి తెలిసిందే. తాజాగా ధోనీ ఈ-మోటోరాడ్‌కు చెందిన డూడుల్ వీ3పై ధోనీ చక్కర్లు కొడుతున్నాడు. ధోనీ దగ్గర ఉన్న డూడుల్ వీ3 గురించి వివరాలను తెలుసుకుందాం. డూడుల్ వీ3 అనేది ఎలక్ట్రిక్ ఈ-సైకిల్. ఇది గంటకు 25 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. డూడుల్ వీ3 ఫోల్డబుల్ సైకిల్. ఈ సైకిల్‌ను పెడల్ పవర్‌తో సాధారణ బైక్‌గా నడపవచ్చు స్వచ్ఛమైన ఎలక్ట్రిక్ మోడ్‌లో లేదా ఎలక్ట్రిక్, పెడల్ పవర్ కలయికతో ఉపయోగించవచ్చు. సైకిల్ షిమనో ఆధారంగా తయారు చేసి ఏడు గేర్‌లను కూడా పొందుతుంది. ఎలక్ట్రిక్ సైకిళ్లు వినోద వినియోగం, ప్రయాణాల కోసం ఖ్యాతిని పొందుతున్నప్పటికీ కొన్ని డూడుల్ వీ3 వంటి శైలిని కూడా జోడించాయి. ఈ-బైక్ నగరంలో లేదా ఫ్యాషన్ ప్రయాణీకుడిగా కూడా బాగా కలిసిపోతుంది. డూడుల్ వీ3 సైకిల్ లాక్ అవుట్ ఆప్షన్‌తో టెలిస్కోపిక్ ఫోర్క్‌లను పొందుతుంది. ముఖ్యంగా ఫోల్డబుల్ ఫీచర్ వల్ల నిల్వ చేయడం సులభం అవుతుంది. డూడుల్ వీ3 ఫ్రేమ్‌లో బ్యాటరీ ప్యాక్ వస్తుంది. ఈ బ్యాటరీ ప్యాక్‌ను బైక్‌పైనే ఛార్జ్ చేయవచ్చు. లేకపోతే బ్యాటరీను విడిగా తీసివేసి ఛార్జ్ చేయవచ్చు. డూడుల్ వీ3 ఈ-సైకిల్‌పై ధోనీ రైడ్ చేసే వీడియోను ఓ సారి చూసేయండి.

### సుజుకి నుంచి సరికొత్త బైక్.. ధర 10.30 లక్షలు..

## దీని ప్రత్యేకత ఎంటో తెలుసా?




సుజుకి శక్తివంతమైన బైక్ 800భారతదేశంలో విడుదల చేసింది. బైక్ ప్రారంభ ధర రూ.10.30 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ కొత్త అడ్వెంచర్ బైక్ భారతదేశంలో మునుపటి 650 స్థానంలో ఉంటుంది. ఈ బైక్ ఇప్పటికే భారతదేశంలో అమ్మకానికి ఉంది. కొత్త 800 బైక్ భారతదేశంలో ఛాంపియన్ ఎల్లో, గ్లాస్ మేట్ మెకానికల్ గ్రే, గ్లాస్ స్పార్కిల్ బ్లాక్ అనే మూడు రంగులలో అందుబాటులో ఉంది. ఆఫ్ రోడ్ కోసం మంచి ఎంపిక సుజుకి అనేది కంపెనీ తాజా అడ్వెంచర్ బైక్. ఈ బైక్ కంపెనీ మిడిల్ వెయిట్ మోటార్‌సైకిల్ శ్రేణిలో ఒకటి. ఈ శ్రేణిలో ఫుల్లీ ఫెయిర్డ్ సుజుకి స్ట్రీట్-ఫోకస్డ్ కూడా ఉన్నాయి. 800 ఒక అడ్వెంచర్ మోడల్. ఈ బైక్ మృదువైన రోడ్లపైనే కాకుండా ఎగుడుదిగుడులు, కొండల రోడ్లపై కూడా బాగా పరుగెడుతుంది. ఇది సుజుకి , స్ట్రీట్-ఫోకస్డ్ నుండి ఇంజిన్‌లను ఉపయోగిస్తుంది. సుజుకి 800 ఒక శక్తివంతమైన అడ్వెంచర్ బైక్. దీనికి రెండు వైపులా షోవా సస్పెన్షన్ ఉంది. దీని ప్రయాణం 220మి.మీ. అందుకే ఈ బైక్ గ్రౌండ్ క్లియరెన్స్ 220%. సస్పెన్షన్ మీ అవసరాలకు అనుగుణంగా సర్దుబాటు చేయబడుతుంది. ఈ బైక్‌కు వెనుక, ముందు భాగంలో డిస్క్ బ్రేక్‌లు అందించింది కంపెనీ. ఇది డ్యూయల్ ఛానెల్‌ను కూడా ఉంది. ఈ బైక్‌లో 21-అంగుళాల ముందు, 17-అంగుళాల వెనుక స్పోక్ వీల్స్ కొండలను తాకడానికి అమర్చబడి ఉంటాయి.లో రైడ్ మోడ్‌లు, గ్రావెల్ మోడ్‌తో ట్రాక్షన్ కంట్రోల్, రైడ్-బై-వైర్, బై-డైరెక్షనల్ క్విక్‌షిఫ్టర్, అడ్జస్టబుల్ విండ్‌స్క్రీన్ మరియు తక్కువ అసిస్ట్ ఉన్నాయి. ఇది కాకుండా, ఈ బైక్ 5-అంగుళాల స్క్రీన్‌ను కలిగి ఉంది 800ఐజు 776 సమాంతర-ట్విన్ ఇంజన్‌తో శక్తిని పొందుతుంది. ఇది 83 మరియు 78 అవుట్‌పుట్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 6-స్పీడ్ గేర్‌బాక్స్‌తో జత చేయబడింది. భారతీయ మార్కెట్లో, ఈ బైక్ ట్రయంఫ్ టైగర్ 900 నుండి పోటీని ఎదుర్కొంటుంది.

## షారూఖ్ ఖాన్ నుండి జాక్వెలిన్ వరకు..

### బాలీవుడ్ తారలు ఏ ఎలక్ట్రిక్ కార్లు వాడుతున్నారో తెలుసా?

పెరుగుతున్న కాలుష్యం మరియు పెరుగుతున్న ఇంధన ధరలు భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ కార్లకు డిమాండ్‌ను పెంచాయి. సాధారణ ప్రజలు కూడా ఇప్పుడు క్రమంగా ఎలక్ట్రిక్ కార్లను ఆదరిస్తున్నారు. కానీ ఎలక్ట్రిక్ కార్లు ఇప్పటికీ ఖరీదైనవి. చాలా మంది బాలీవుడ్ స్టార్స్ కూడా ఇప్పుడు ఎలక్ట్రిక్ కార్ల మోజులో పడ్డారు. ఇప్పుడు చాలా మంది స్టార్లు ఎలక్ట్రిక్ కార్లపై ఆధారపడుతున్నారు. మరి బాలీవుడ్ స్టార్స్ ఎలాంటి ఎలక్ట్రిక్ కార్లు వాడుతున్నారో చూద్దాం. ఈ ఎలక్ట్రిక్ కారు షారూఖ్ సొంతం బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుక్‌కు కూడా ఎలక్ట్రిక్ కారు ఉంది. నివేదికల ప్రకారం.. షారుఖ్ ఖాన్ దగ్గర అందమైన హ్యుందాయ్ ఎలక్ట్రిక్ కారు ఉంది. ఈ హ్యుందాయ్ కారు మోడల్ పేరు5. హ్యుందాయ్ కంపెనీ ఈ కారును షారుఖ్ ఖాన్‌కు బహుమతిగా ఇచ్చింది. ఆటో ఎక్స్‌పో 2023లో ఈ





కారును భారతదేశంలో విడుదల చేశారు. జాక్వెలిన్ ఫెర్నాండెజ్ బాలీవుడ్ నటి జాక్వెలిన్‌కు కూడా ఎలక్ట్రిక్ కారు ఉంది. ఆమెకు ఎలక్ట్రిక్ కారులో ప్రయాణించడం అంటే ఇష్టం. జర్మన్ కార్ కంపెనీ నుండి జాక్వెలిన్ ఒక లగ్జరీ ఎలక్ట్రిక్ కారు7ని కలిగి ఉంది. రేఖకు ఎలక్ట్రిక్ కారు హిందీ చిత్రసీమలో ఎవర్‌గ్రీన్ నటి అయిన రేఖకు ఎలక్ట్రిక్ కారు కూడా ఉంది. రేఖకు 7 ఎలక్ట్రిక్ కారు కూడా ఉంది. దీని ఖరీదు కోటి రూపాయలు. ఈ కారు బ్యాటరీ సామర్థ్యం 101.7. దీని వల్ల ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 625 కిలోమీటర్ల వరకు పరుగెత్తుతుంది. రితేష్ దేశ్‌ముఖ్: రితీష్ దేశ్‌ముఖ్‌కు కూడా ఎలక్ట్రిక్ కార్లపై క్రేజ్ ఉంది. అతను ఖరీదైన టెస్లా ఎలక్ట్రిక్ కార్ మోడల్ యొక్క లను కూడా కలిగి ఉన్నాడు. అందుకే ఖరీదైన ఎలోన్ మస్క్ కంపెనీ టెస్లా ఎలక్ట్రిక్ కారును కలిగి ఉన్న భారతదేశంలో ఎంపిక చేసిన కొద్దిమందిలో రితేష్ భావూ ఒకరు. సునీల్ శెట్టి బాలీవుడ్ అన్నా సునీల్ శెట్టి. సునీల్ శెట్టికి కూడా ఖరీదైన ఎలక్ట్రిక్ కార్లంటే చాలా ఇష్టం. సునీల్ శెట్టి ఇటీవల బ్రిటిష్ కార్ కంపెనీ మోటార్స్ అత్యంత పొదుపుగా ఉండే కామెట్ ఎలక్ట్రిక్ కారును కొనుగోలు చేశారు.

## స్మార్ట్ ఫోన్ పేలిపోయే ప్రమాదం ఎక్కువ..!

సమ్మర్ సీజన్ ప్రారంభమైంది. ఎండాకాలంలో మీరు మీ చర్మం, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకున్నట్లే, మీ గాడ్జెట్‌లను ఉపయోగిస్తున్నప్పుడు కూడా మీరు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ఫోన్ లేదా ల్యాప్‌టాప్ ఉపయోగిస్తున్నప్పుడు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. ఫోన్‌లు పేలిపోతున్నట్లు అనేక నివేదికలు వచ్చినప్పటికీ, వేసవిలో ఫోన్‌లు పేలిపోయే కేసులు ఎక్కువగా పెరుగుతాయి. గతేడాది వేసవిలో ప్రజల చేతుల్లో, జేబుల్లో ఉంచుకున్న మొబైల్ ఫోన్లు అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఇలాంటి అనేక కేసులు నమోదయ్యాయి. కాగా, అకస్మాత్తుగా ఫోన్ పేలిన సందర్భాలు కూడా ఉన్నాయి. ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండనుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో ఫోన్‌ను ఉపయోగిస్తున్నప్పుడు కొన్ని విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మునుపటి డేటాను పరిశీలిస్తే, ఇతర సీజన్‌లతో పోలిస్తే వేసవిలో ఫోన్ పేలిపోయే ప్రమాదం ఎక్కువగా ఉంది. మొబైల్ ఫోన్ పేలిపోవడానికి గల కారణలేంటో ఇక్కడ తెలుసుకుందాం..

వేసవిలో స్మార్ట్ ఫోన్ పేలిపోయే ప్రమాదం..! విపరీతమైన వేడి, ఎండకు నేరుగా ఎక్స్‌పోజ్ కావడం కారణంగా ఫోన్ కూడా వేడెక్కుతుంది. అలాంటప్పుడు ఫోన్ పేలిపోయే అవకాశాలు పెరుగుతాయి. పాత స్మార్ట్‌ఫోన్‌లలో ఈ అవకాశం ఎక్కువ. అయితే, తాజా ఫీచర్లతో కూడిన ఫోన్‌లు మంచి ప్రాసెసర్, బ్యాటరీతో వస్తున్నాయి. ఇలాంటి ఫోన్లు పగిలిపోయే అవకాశాలను తగ్గిస్తుంది. చాలా కంపెనీలు లిథియం-అయాన్ బ్యాటరీలతో ఫోన్‌లను ఉత్పత్తి చేస్తాయి. అటువంటి బ్యాటరీ భాగాలు కరిగిపోతాయి. అప్పుడు ఫోన్ పేలిపోయే అవకాశం కూడా పెరుగుతుంది. ఫోన్ వేడెక్కినా లేదా బ్యాటరీ పనిచేయకపోయినా పేలిపోయే అవకాశం కూడా ఉంది. మీ ఫోన్ విషయంలో ఇలాంటి తప్పులు చేయకండి.. మీరు స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగిస్తున్నప్పుడు వేసవిలో మీరు కొన్ని విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మీ ఫోన్ తరచుగా వేడెక్కుతుంటే లేదా హీటింగ్ సమస్యలు ఉంటే, మీరు మీ ఫోన్ విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఫోన్‌ను పర్సులో లేదా జేబులో పెట్టుకోవద్దు ఎక్కువ ఎండలోకి వెళ్లినప్పుడు కూడా ఫోన్ వేడేక్కే అవకాశం



ఉంది. అటువంటి పరిస్థితిలో మీరు ఫోన్‌తో బయటకు వెళ్లేటప్పుడు, ఫోన్‌ను మీ జేబులో లేదా పర్సులో ఎక్కువసేపు ఉంచుకోకుండా ఉండటం చాలా ముఖ్యం. ఒకవేళ ఉంచుకున్నా ఫోన్‌కి ఎండ నేరుగా తగలకుండా చూసుకోవటం ముఖ్యం. లేదంటే ఫోన్ వేడెక్కడం వల్ల పేలిపోవచ్చు. ఫోన్ కవర్ ఉపయోగించవద్దు స్మార్ట్‌ఫోన్‌పై కవర్‌ను ఉంచడం కూడా సరైనది కాదు. ఇది తాపన సమస్యలను కూడా కలిగిస్తుంది. దాంతో మీ ఫోన్ పేలిపోవచ్చు. బ్యాటరీ కూడా కారణం కావచ్చు ఫోన్ పేలడానికి బ్యాటరీ కూడా ఒక కారణం. ఎక్కువ సేపు ఛార్జింగ్ పెట్టడం వల్ల ఫోన్ బ్యాటరీపై ఎక్కువ భారం పడుతుందని, ఆపై హీటింగ్ సమస్యలు మొదలవుతాయని చెబుతున్నారు. అటువంటి పరిస్థితిలో ఫోన్ పేలిపోయే అవకాశం పెరుగుతుంది.

## పెళ్లి ఖర్చులకు రుణం కావాలా.? మార్గాలు ఇవే..



పెళ్లి చేసి చూడు, ఇల్లు కట్టి చూడు అని చెబుతుంటారు. పెళ్లికి జీవితంలో ఉన్న ప్రాధాన్యత అలాంటిది. అందుకే ప్రతీ ఒక్కరూ తమ జీవితంలో ఎంతో ప్రాధాన్యత ఇస్తుంటారు. ఎవరి స్థోమతకు తగ్గట్లు వాళ్లు వివాహాన్ని గ్రాండ్‌గా చేసుకుంటారు. అయితే ఇటీవల పెళ్లి ఖర్చులు భారీగా పెరుగుతున్నాయి. దీంతో పెళ్లిలకు కూడా రుణాలు తీసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇంతకీ పెళ్లికి రుణం ఎక్కడ తీసుకోవచ్చు.? ఇప్పుడు తెలుసుకుందాం.. పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు మొదలు ప్రైవేట్ బ్యాంకుల వరకు పెళ్లిలకు ప్రత్యేకంగా రుణాలు అందిస్తున్నాయి. యాక్సిస్, బజాజ్, ఐసీఐసీఐ ఇలా ప్రముఖ బ్యాంకులన్నీ పర్సనల్ లోన్‌లో భాగంగా మ్యారేజ్ లోన్స్ సైతం అందిస్తున్నారు. ఇందులో భాగంగా 9 శాతం ప్రారంభ వడ్డీతో రుణాలు అందిస్తున్నారు. ఒకవేళ రుణం తీసుకోవడం ఇష్టం లేకపోతే మీ పీఎఫ్ ఖాతా నుంచి కూడా డబ్బులు పొందొచ్చు. మీరు ఉద్యోగంలో చేరి ఏడేళ్లు గడిస్తే మీ పీఎఫ్ మొత్తం నుంచి రూ. 50,000 వరకు విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంది. ఎలాంటి వడ్డీ చెల్లించకుండానే మీరు దాచుకున్న సొమ్మును ఉపయోగించుకోవచ్చు. ఒకవేళ మీరు ఎల్ఐసీ చెల్లిస్తుంటే కూడా పెళ్లికి రుణం తీసుకోవచ్చు. మీ పాలసీ విలువలో 80 నుంచి 90 శాతం వరకు రుణం రూపం రూపంలో తీసుకోవడానికి వెసులుబాటు ఉంటుంది. వడ్డీ కూడా తక్కువగానే ఉంటుంది. ఇక తక్కువ వడ్డీతో రుణం పొందాలనుకునే వారికి అందుబాటులో ఉన్న మరో బెస్ట్ ఆప్షన్ గోల్డ్ లోన్. దీంతో క్షణాల్లో లోన్‌ను పొందొచ్చు. ఇందుకోసం సిబిల్ స్కోర్ లాంటివి ఏలాంటి అవసరం ఉండదు. మీకు రెగ్యులర్ ఇనకమ్ ఉండి సిబిల్ స్కోర్ బాగుంటే పర్సనల్ లోన్ ఆప్షన్‌ను ఎంచుకోవచ్చు. తక్కువ వడ్డీతోనే కొన్ని బ్యాంకులు రుణాన్ని అందిస్తున్నారు. 12 నెలల నుంచి 60 నెలల్లో తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించవచ్చు.

## మీ ఆధార్ నంబర్ మర్చిపోయారా? మీకు అత్యవసరంగా కావాలంటే ఇలా చేయండి

ఆధార్.. ఇది ప్రతి ఒక్కరికి ముఖ్యమైన పత్రంగా మారిపోయింది. ఆధార్ లేనిది ఏ పని జరగదు. ఇది ఐడి ప్రూఫ్, అడ్రస్ ప్రూఫ్ డాక్యుమెంట్. 12 అంకెల ఆధార్ నంబర్ అనేక పనులకు ఉపయోగించబడుతుంది. కొన్నిసార్లు ఆధార్ కార్డు పోయినా దాని నంబర్ కూడా మరచిపోయే అవకాశం ఉంటుంది.అయితే ఎన్‌రోల్‌మెంట్ నంబర్ తెలిస్తే, ఆధార్ నంబర్‌ను గుర్తించవచ్చు. మీకు ఎన్‌రోల్‌మెంట్ నంబర్ కూడా తెలియకపోతే? ఆధార్ నంబర్‌ను తిరిగి పొందే అవకాశం ఉంది. ఇది చాలా సులభం వెబ్‌సైట్‌లో మర్చిపోయిన ఆధార్ నంబర్‌ను కనుగొనవచ్చు. అయితే ఆధార్ కార్డులో మీ పేరు, దానితో నమోదైన మొబైల్ నంబర్ ఉంటే చాలు. ఆధార్ నంబర్‌ను సులభంగా కనుగొనవచ్చు. ఆధార్ నంబర్‌ను కనుగొనడానికి సులభమైన మార్గం: మరచిపోయిన ఆధార్ నంబర్‌ను తిరిగి పొందడానికి క్రింది లింక్‌ను క్లిక్ చేయండి: ఇక్కడ ఆధార్ కార్డ్‌లో మీ పూర్తి పేరు, ఆధార్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్ లేదా ఇమెయిల్ ఐడిని నమోదు చేయండి. క్యాప్చా ఎంటర్ చేసి పొందండి. ఆపై మీ మొబైల్ నంబర్‌కు పంపిన ని నమోదు చేసి సమర్పించండి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ద్వారా ఆధార్ నంబర్ పంపబడుతుంది మొబైల్ నంబర్ కూడా తెలియకపోతే ఇలా.. మీరు మీ మొబైల్ నంబర్‌ను ఆధార్‌తో లింక్ చేయకపోతే, మీరు దానిని మరచిపోయినట్లయితే ఆధార్ నంబర్‌ను పొందే అవకాశం ఉంది. అందుకు ఆధార్ కేంద్రానికి వెళ్లి ప్రింట్ ఆధార్ సర్వీస్ పొందండి. ఆధార్ కేంద్రానికి వెళ్లి మీ పేరు, నగరం తదితర వివరాలను నమోదు చేయండి. వేలిముద్ర మొదలైన బయోమెట్రిక్ సమాచారాన్ని అందించండి. అది సరిపోతుంటే అక్కడ మీకు ఆధార్ కార్డు జారీ చేయబడుతుంది. అలాగే, 1947 నంబర్‌కు కాల్ చేసి, కాల్‌లో మీ పేరు, చిరునామా మొదలైనవి ఆపరేటర్‌కు చెప్పండి. వారు మీకు ఆధార్ నంబర్‌ను చెబుతారు.

## ఫ్లిప్‌కార్ట్‌లో స్మార్ట్‌ఫోన్ ఆర్డర్.. బాక్స్ ఓపెన్ చేయగా కష్టమర్ షాక్.. అందులో ఏమొచ్చిందో తెలిస్తే..!

కామర్స్ సైట్‌ల నుండి ఆర్డర్ చేసిన తర్వాత కస్టమర్‌లు వేరే ఉత్పత్తిని స్వీకరిస్తున్నట్లు తరచుగా నివేదికలు వస్తున్నాయి. ఇప్పుడు అలాంటి ఉదంతం ఘజియాబాద్ నుంచి వెలుగులోకి వచ్చింది. ఒక వ్యక్తి మార్చి 28 న ఫ్లిప్‌కార్ట్ నుండి 22 వేల రూపాయల విలువైన స్మార్ట్‌ఫోన్‌ను ఆర్డర్ చేశాడు. ఉత్పత్తి అదే రోజు పంపిణీ చేసింది కంపెనీ. కానీ వినియోగదారు ప్యాకేజ్‌ని అన్‌బాక్స్ చేయగా, లోపల రాయి కనిపించడంతో షాక్‌కు గురయ్యాడు. నివేదికల ప్రకారం.. వినియోగదారులకు స్మార్ట్‌ఫోన్‌కు బదులుగా రాయి వచ్చింది. ఈ రాయి కూడా స్మార్ట్ ఫోన్ లానే ప్యాక్ చేయడం విశేషం. ఈ ప్రొడక్ట్ చూసిన తర్వాత, కస్టమర్ దాని గురించి కంపెనీ ఫిర్యాదు చేశాడు. ఫోన్ బదులు రాయి వచ్చిందని, తిరిగి తనకు ఫోన్‌ను పంపాలని అభ్యర్థించారు. అయితే దీన్ని అంగీకరించేందుకు కంపెనీ నిరాకరించింది. అప్పుడు వినియోగదారు తమ మొత్తం సమస్యను'లో పంచుకున్నారు. కొరియర్ భాగస్వామి ప్యాకేజీని తిరిగి ఇవ్వడానికి నిరాకరించినట్లు సదరు వ్యక్తి తెలిపాడు. యూజర్ 256 30 5+ని ఆర్డర్ చేసినట్లు స్క్రీన్‌షాట్ ద్వారా వెల్లడించారు. అయితే, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న ఫ్లిప్‌కార్ట్, ఆర్డర్ వివరాలను షేర్ చేయాల్సిందిగా వినియోగదారులను కోరింది. ఫ్లిప్‌కార్ట్ కూడా వినియోగదారులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది. అలాగే ఫేక్ అకౌంట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఫ్లిప్‌కార్ట్ వినియోగదారులను కోరింది. ఒక కస్టమర్ ఇలాంటి తప్పుడు ఉత్పత్తిని పొందడం ఇదే మొదటిసారి కాదు. ఇలాంటి ఘటనలు ఇంతకు ముందు చాలా సార్లు జరిగాయి. కాశ్మీర్‌లో నివసిస్తున్న ఒక వినియోగదారు ఇటీవల నథింగ్ ఫోన్ 2ని ఆర్డర్ చేశారు. కానీ, అన్‌బాక్స్ చేయగా అందులో మరో స్మార్ట్‌ఫోన్ వచ్చింది. ఇప్పుడు మరో ఉదంతం వెలుగులోకి వచ్చింది.

## పెట్టుబడి తక్కువ.. లాభం ఎక్కువ.. అస్సలు రిస్క్ ఉండని బెస్ట్ మ్యూచువల్ ఫండ్స్ ఇవే..

మ్యూచువల్ ఫండ్స్ కు ఇటీవల ఆదరణ బాగా పెరిగింది. చాలా మంది వీటిలో పెట్టుబడులు పెడుతున్నారు. గతంలో బ్యాంకుల్లో ఫిక్స్ డ్ డిపాజిట్లు ఎక్కువగా చేసేవారు. ప్రస్తుతం వాటితో పాటు మ్యూచువల్ ఫండ్స్ లోనూ పెట్టుబడులు పెడుతున్నారు. కొంచెం రిస్క్ ఉన్నా రాబడి అధికంగా ఉండడమే దీనికి కారణం. సాధారణంగా మన దేశంలో స్టాక్ మార్కెట్ లో పెట్టుబడులు ఎక్కువగా పెడుతుంటారు. వీటిలో ఉండే కొన్ని నష్టాలను భరించలేనివారు మ్యూచువల్ ఫండ్స్ ను ఎంచుకుంటారు. ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడులు బాగా పెరుగుతున్నాయి. మెరుగైన రాబడిని కోరుకునేవారందరికీ ఇవి అనుకూలంగా ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్స్ ద్వారా ఈక్విటీలో డబ్బు పెట్టడం బాగా ఎక్కువైంది. ఈ విధానం అత్యంత ప్రజాదరణ పొందింది. వ్యక్తిగత స్టాక్‌లు, బాండ్లతో పోల్చినప్పుడు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్‌లు మంచి రాబడితో పాటు తక్కువ నష్టాన్ని కలిగిస్తాయి. అనేక మ్యూచువల్ ఫండ్స్ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. వాటిలో అధిక ఆదాయాన్ని ఇచ్చే ఈటీఎఫ్ మ్యూచువల్ ఫండ్స్ గురించి తెలుసుకుందాం. ప్రత్యేకంగా నాలుగు రకాల ఫండ్స్ వివరాలు.. వాటి నుంచి వచ్చే రాబడి తదితర వివరాలను పరిశీలిద్దాం.. నిప్పాన్ ఇండియా ఈటీఎఫ్ నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్.. నిప్పాన్ ఇండియా ఈటీఎఫ్ పీఎస్‌యూ బ్యాంక్ పెట్టుబడిదారులకు ఎంతో అనుకూలంగా ఉంది. ఈ మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడి పెడితే మూడేళ్లలో మనకు వచ్చే రాబడి 227.94 శాతంగా ఉంది. ఉదాహరణకు ఈ ఈటీఎఫ్‌లో రూ.1,00,000 పెట్టుబడి పెడితే, మూడేళ్ల తర్వాత రూ.3,27,940 లభిస్తాయి. అంటే మ్యూచువల్ ఫండ్ మూడేళ్ల వార్షిక రాబడి 48.4 శాతంగా ఉంది. కోటక్ నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఈటీఎఫ్.. ఈ ఫండ్ కూడా పెట్టుబడి దారులకు మంచి రాబడిని ఇస్తుంది. దీని ద్వారా మూడు సంవత్సరాలలో 227.49 శాతం రాబడి వస్తుంది. దీనిలో రూ.1,00,000 ఇన్వెస్ట్ చేస్తే మూడేళ్ల తర్వాత రూ.3,27,490 పొందుతారు. అంటే మూడేళ్ల వార్షిక రాబడి 48.40 శాతం. ఏబీఎస్ఎల్ పీఎస్‌యూ ఈక్విటీ ఫండ్.. దీనిపూర్తి పేరు ఆదిత్య బిర్లా సన్ లైఫ్ పీఎస్ యూ ఈక్విటీ ఫండ్. ఇది కూడా పెట్టుబడిదారులకు మంచి ఎంపిక. రాబడి కూడా చాలా బాగుంది. మూడేళ్ల సంపూర్ణ రాబడి 183.55 శాతంగా ఉంది. మ్యూచువల్ ఫండ్‌లో రూ.1,00,000 ఇన్వెస్ట్ చేస్తే మూడేళ్లలో రూ.2,83,550 వస్తుంది. ఫండ్ వార్షిక మూడేళ్ల రాబడి 41.45 శాతం. క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్.. ఈ ఫండ్ కూడా మూడేళ్లలో పెట్టుబడిదారులకు మంచి రాబడిని అందించింది. ఫండ్ నుంచి మూడు సంవత్సరాలలో వచ్చే రాబడి 193.15 శాతంగా ఉంది. దీనిలో రూ.1,00,000 పెట్టుబడి పెడితే మూడేళ్లలో రూ.2,93,150 పొందుతారు.

# దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత మోహన్‌లాల్‌ను సన్మానించిన కేరళ ప్రభుత్వం




భారతీయ సినిమా రంగంలో అత్యున్నత పురస్కారమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును గెలుచుకున్న మలయాళ దిగ్గజ నటుడు మోహన్‌లాల్‌ను కేరళ ప్రభుత్వం ఘనంగా సన్మానించింది. మలయాళం వానోళం, లాల్ సలాం పేరుతో తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ ముఖ్య అతిథిగా హాజరై మోహన్‌లాల్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పినరయి విజయన్ మాట్లాడుతూ మోహన్‌లాల్‌ను ప్రతి మలయాళీకి గర్వకారణంగా అభివర్ణించారు. మలయాళ సినిమా కళాత్మకంగా, వాణిజ్యపరంగా ఎదగడంలో మోహన్‌లాల్ పాత్ర ఎంతో ఉందని ప్రశంసించారు. 2004లో లెజెండరీ ఫిల్మ్ మేకర్ అడూర్ గోపాలకృష్ణన్ తర్వాత, రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ కేరళకు ఈ అత్యున్నత గౌరవాన్ని మోహన్‌లాల్ తీసుకురావడం గొప్ప విషయమన్నారు. సన్మానం అందుకున్న అనంతరం మోహన్‌లాల్ మాట్లాడుతూ.. ఢిల్లీలో అవార్డు అందుకోవడం కంటే తాను పుట్టి పెరిగిన స్వస్థలంలో, సొంత ప్రజలు ప్రభుత్వం నుంచి గౌరవం దక్కడం తనకు మరింత భావోద్వేగాన్ని కలిగించిందని తెలిపారు. ఈ గాలి, ఈ ప్రదేశాలు, ఈ జ్ఞాపకాలు నా ఆత్మలో భాగం. ఇలాంటి భావోద్వేగాలను నటించలేం" అని ఆయన పేర్కొన్నారు. ఈ అవార్డు మలయాళ చిత్ర పరిశ్రమకు, తనను ఆదరించిన ప్రేక్షకులందరికీ అంకితమని మోహన్‌లాల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు పలువురు మంత్రులు, ప్రముఖ సినీ, సాంస్కృతిక ప్రముఖులు, వేలాది మంది అభిమానులు పాల్గొన్నారు. ఈ వేడుకలో మోహన్‌లాల్ నటించిన చిత్రాల పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. మోహన్‌లాల్ సెప్టెంబర్ 23, 2025న ఢిల్లీలో జరిగిన 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్నారు.

# బాలీవుడ్‌లో విషాదం..

## దిగ్గజ నటి సంధ్యా శాంతారామ్ కన్నుమూత




హిందీ పరిశ్రమలో విషాదం నెలకొంది. అలనాటి హిందీ, మరాఠీ చిత్రాల ప్రముఖ నటి సంధ్యా శాంతారామ్ కన్నుమూశారు. వయసు సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆమె శనివారం (అక్టోబర్ 4, 2025) ముంబైలో తుదిశ్వాస విడిచారు. ఆమె వయసు 94. సంధ్యా శాంతారామ్.. భారతీయ చలనచిత్ర దిగ్గజ దర్శకుడు, నిర్మాత అయిన దివంగత వి. శాంతారామ్ సతీమణి. ఆమె తన సినీ జీవితంలో ఎక్కువగా ఆయన దర్శకత్వంలోనే నటించారు. 1950, 60లలో హిందీ, మరాఠీ చిత్రాల్లో నటించిన ఆమె.. 'ఝనక్ ఝనక్ పాయల్ బాజే' , 'దో ఆంఖే బారా హాత్', 'నవరంగ్' , మరాఠీ క్లాసిక్ చిత్రం 'పింజ్రా' వంటి చిరస్మరణీయమైన చిత్రాల్లో తన నటన, నృత్య కౌశలంతో ప్రేక్షకుల మనసులో చెరగని ముద్ర వేశారు.



## హిమాలయాల్లో రజినీకాంత్.. మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మిక యాత్ర



సూపర్‌స్టార్ రజనీకాంత్ హిమాలయాల్లో పర్యటిస్తున్నారు. ఒక భారీ చిత్రం షూటింగ్ పూర్తిచేసిన తర్వాత, మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును మొదలుపెట్టడానికి ముందు మానసిక ప్రశాంతత కోసం రజనీకాంత్ ఆధ్యాత్మిక మార్గాన్ని ఎంచుకుంటారు. ఆ ఆనవాయతీని కొనసాగిస్తూ ఆయన హిమాలయ యాత్ర చేపట్టారు.

## ఆ సినిమాకు నా హృదయంలో ప్రత్యేక స్థానం.. తెలుగు మూవీపై కయాదు లోహర్

డ్రాగన్ సినిమాతో తెలుగులో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది కయాదు లోహర్. ఈ అస్సామీ సుందరి నెట్టింట పోస్ట్ పెట్టిందంటే చాలు కామెంట్స్, లైకుల వర్షం కురుస్తుంది. ఈ బ్యూటీ తాజాగా చెన్నైలో జరిగిన ఓ అవార్డ్స్ ఈవెంట్ సెర్మనీలో పాల్గొంది. ఈ సందర్భంగా తనకు బాగా ఇష్టమైన, స్ఫూర్తిని కలిగించే సినిమా ఏంటో చెప్పింది కయాదు లోహర్. ఇంతకీ ఆ సినిమా ఏంటనుకుంటున్నారా..? బాక్సాఫీస్‌ను షేక్ చేసిన కల్ట్ క్లాసిక్ ఏ మాయ చేశావే. తాను ఏ మాయ చేశావే తెలుగు, తమిళ వెర్షన్లకు వీరాభిమానినని.. మనస్సును కదిలించే స్టోరీ టెల్లింగ్ చాలా మందికి ప్రేరణ కలిగించేలా ఈ రొమాంటిక్ డ్రామా సాగుతుందని చెప్పింది కయాదు లోహర్. ఈ చిత్రానికి తన హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుందని చెప్పుకొచ్చింది. ఈ సినిమాలో త్రిష, శింబు (తమిళ వెర్షన్)లో అద్భుతంగా ఉంటుందని.. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ ఆల్బమ్ ఆల్‌టైమ్ ఫేవరేట్ హిట్ లిస్టులో ఉంటుందని చెప్పుకొచ్చింది. కయాదు లోహర్ ప్రస్తుతం తమిళంలో మూడు, మలయాళంలో ఒక సినిమా చేస్తుంది.

## జాక్వెలిన్ ఫెర్నాండేజ్ అందం చూడతరమా..? ఫ్యాషన్ వీక్‌లో మెరుపులు



గ్లామరస్ రోల్స్‌తోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ ఇండియావైడ్‌గా సూపర్ క్రేజ్ సంపాదించుకున్న భామల్లో ఒకరు జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఎప్పటికప్పుడు కొత్త కొత్త లుక్స్‌లో కనిపిస్తూ సోషల్ మీడియాను షేక్ చేస్తుంటుంది.లండన్ ఫ్యాషన్ వీక్ అనామిక ఖన్నా షోలో హొయలు పోతూ కెమెరాకు ఫోజులిచ్చిన జాక్వెలిన్ ఫెర్నాండేజ్ తాజాగా మరో ఈవెంట్‌లో తళుక్కున మెరిసింది. ఈసారి పారిస్ ఫ్యాషన్ వీక్ 2025లో బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో సందడి చేసింది. జాక్వెలిన్ ఫెర్నాండేజ్ వేలాడుతున్న హియర్ రింగ్స్‌తో చేతిలో హ్యాండ్ పర్స్ పట్టుకొని లైటింగ్స్ మధ్య హొయలు పోతూ కెమెరాలకు ఫోజులిచ్చింది. బ్లాక్ డ్రెస్‌లో నక్షత్రంలా మెరిసిపోతూ కుర్రకారు మతులు పోగొడుతోంది. కిక్, రేస్, రైడ్, వెల్‌కమ్, హౌస్‌ఫుల్ సినిమాలతో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న జాక్వెలిన్ త్వరలో తెలుగులో ఓసినిమా చేసేందుకు రెడీ అవుతుందంటూ సోషల్ మీడియాలో ఓ వార్త హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ భామ టాలీవుడ్ డైరెక్టర్‌తో ఫీ మేల్ సెంట్రిక్ సబ్జెక్టుతో ఓ సినిమా చేసేందుకు రెడీ అయిందని తెలుస్తుండగా.. దీనిపైరానున్న రోజుల్లో ఏమైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి.

## గెట్ రెడీ ఫర్ సాంగ్.. హైప్ పెంచుతోన్న రవితేజ, శ్రీలీల మాస్ జాతర పోస్టర్

టాలీవుడ్ యాక్టర్ రవితేజ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం మాస్ జాతర సామజవరగమన ఫేం రైటర్ భాను బొగవరపు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ రవితేజ 75 గా వస్తోంది. ఈ మూవీ అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదలవుతుందని ఇప్పటికే మేకర్స్ ప్రకటించారని తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెట్టారు. మాస్ జాతర నుంచి సాంగ్ అప్‌డేట్ అందిస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పాట ప్రోమోను సోమవారం ఉదయం 11:08 గంటలకు లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. క్లాస్ అండ్ మాస్ లుక్‌లో రవితేజ, లంగావోణిలో శ్రీలీల డ్యాన్సింగ్ మూడ్‌లో ఉండటం చూడొచ్చు. మాస్ జాతర మాస్ బీట్స్.. మెలోడీ ట్రాక్‌ను ఫీలయ్యేందుకు రెడీగా ఉండండి అంటూ మేకర్స్ షేర్ చేసిన పోస్టర్ పాటపై హైప్ పెంచేస్తుంది. ఈ మూవీని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి బలగం ఫేమ్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. పేరు లక్ష్మణ భేరి.. ఆదాయం చెప్పను తియ్.. ఖర్చు లెక్క జెయ్యన్.. రాజ్యపూజ్యం అన్ లిమిటెడ్.. అవమానం జీరో అంటూ మాస్ జాతరపై అంచనాలు పెంచేస్తున్నాడు రవితేజ. ధమాకా లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత రవితేజ, శ్రీలీల కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

## నాగశౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తిక్' టీజర్ వచ్చేది అప్పుడే.!

యువ హీరో నాగశౌర్య ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. గతంలో ఆయన నటించిన పలు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చడంతో ఎలాగైన హిట్ కొట్టాలానే కసితో ఉన్నాడు. ఈ క్రమంలోనే వరుస సినిమాలను ఓకే చేస్తున్నాడు. ఈ క్రమంలోనే కొత్త దర్శకుడు రామ్ దేశిన డైరెక్షన్‌లో నాగశౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తిక్' అనే ఓ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నాడు. శ్రీవైష్ణవి ఫిల్మ్స్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే తాజాగా ఈ మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా టీజర్‌ను రేపు ఉదయం 11.57 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 9014159785, Mail:thecrimenews123@gmail.com